ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 22, పేజీలు : 12 వెల : 6.50

**టర్కీలో మళ్లీ భూకంపం**
ముగ్గురు మృతి, 200 మందికి గాయాలు

**బైడెన్ ఉక్రెయిన్ టూర్‌కు సీక్రెట్ ప్లానింగ్**
9లో

# ఆత్మీయుడైన పెద్దమనిషి గవర్నర్



## బిశ్వభూషణ్ హరిచందన్ వీడ్కోలు సభలో సిఎం జగన్

### తండ్రిలా ప్రభుత్వాన్ని ఆదరించారు

### రాష్ట్రానికి కేంద్రానికి సమన్వయం నెరిపారు

### సభలో ముఖ్యమంత్రి ఉద్వేగం

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ వ్యవస్థకు ఒక నిండుతనం తీసుకుని వచ్చిన ఆత్మీయుడైన పెద్దమనిషిగా ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌ను ఏపీ ప్రజలు ఎన్నటికి మరువలేరన్నారు.రాష్ట్ర ప్రజల్లో ఆయన స్థానం చిరకాలం పదిలమవుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథంలో ప్రభుత్వం ముందడుగులు వేయ డానికి ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. విజయవాడ ఎవన్ కన్వెషన్ హాలులో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌గా పనిచేసి ఛతీస్ గడ్‌కు అదే బదిలీపై వెళ్ళనున్న సందర్భంలో ప్రభు త్వం ఆయనకు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఆయనను అత్యంత ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందిం చింది.ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీఎం జగన్ ఉద్వే గభరితంగా మాట్లాడుతూ ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ రాష్ట్రాన్ని విడిచి వెళ్తున్నందుకు బాధగా ఉన్నా, మరో రాష్ట్రానికి అదే పదవిలో వెళ్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాజ్యాంగం పట్ల అత్యంత గౌరవం,ప్రజాస్వామ్యం పట్ల అపార బాధ్యతను ఆయన కలిగి వున్నారన్నారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో ఆయన కీలక భూమికను వ్యవహరించారన్నారు.రాష్ట్రాన్ని ఒక తండ్రి మాదిరిగా, హుందాతనం కలిగిన ఉన్నత భావాలతో కూడిన నేతగా నిత్య మార్గదర్శనంతో ముందుకు నడిపించారన్నారు.గవర్నర్ అంటే ఎలా ఉండాలని చూపించారన్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు గవర్నర్లతో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న పరిస్థితులున్నాయన్నారు.మన రాష్ట్రంలో అటువంటి పరిస్థితులకు తావులేకుండా ప్రేమాభిమారాలతో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యవహరించిన తీరు ఎన్నటికి మరిచిపోలేమన్నారు. తానే కాదు ఈ రాష్ట్ర ప్రజలు ఆయనను ఎన్నటికి మరువలేరన్నారు.మన రాష్ట్రంలో తండ్రిలా, పెద్దలా ఈ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక్కడి ప్రజాప్రభుత్వానికి సంపూర్ణగా సహకరిస్తూ మన గవర్నర్‌గారు వాత్సల్యం చూపించారు. మన గవర్నర్ విషయాలు క్షుణంగా నెమరువేసుకోవాలన్నారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఉన్నత విద్యావేత్త, న్యాయనిపుణులు వీటన్నింటికి మించి ఆయన స్వాతంత్ర్య సమరయోధులుగా కూడా వ్యవహరించారన్నారు.ఒడిశా ప్రభుత్వంలో నాలుగు సార్లు మంత్రిగా పనిచేసిన హరిచందన్ తాను మంత్రి బాధ్యతలు నిర్వహించిన ప్రతి శాఖలోను తనదైన ముద్ర చూపారు. 5సార్లు ఒడిశా అసెంబ్లీకి ఎన్నికైన ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజకీయ జీవితంలో రికార్డులు తిరుగరాసా రన్నారు. 2000లో జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్ధిపై 95వేల మెజార్టీసాధించి అప్పట్లో రికార్డులు సృష్టించారన్నారు.న్యాయవాదిగా పనిచేసిన ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఒడిశా ≫2

# యుద్ధానికి కారణం పాశ్చాత్య దేశాలే



## చర్చలకు మేం సిద్ధమే: రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలే కారణమని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆరోపించారు. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని, సమస్య పరిష్కారం కావడానికి పాశ్చాత్య దేశాలే సిద్ధంగా లేవని ఆయన విమర్శించారు. ఉక్రెయిన్,రష్యా మధ్య యుద్ధం ప్రారంభమై యేడాది అవుతున్న సందర్భంగా తన దేశ ప్రజలనుద్దేశిస్తూ పుతిన్ ప్రసంగించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో పర్యటించిన మరుసటి రోజే పుతిన్ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. 'మేం సమస్యను పరిష్క రించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దశలవారీగా జాగ్రత్తగా క్రమపద్ధతిలో పరిష్కరిస్తాం. కానీ, మా వెనక పూర్తిగా భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రష్యా సరిహద్దు వద్దకు నాటో విస్తరించాలని భావించింది. మనం మన దేశ ఉనికి గురించే మాట్లాడుతున్నాం. ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలదే బాధ్యత. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ఆ దేశాలు సిద్ధంగా లేవు. వాటి వైఖరితో సమస్య మరింత జటిలం అవుతోంది. యుద్ధం కోసం ఆ దేశాలు 150 బిలియన్ డాలర్లు ఇచ్చాయి. స్థానిక ఘర్షణను అంతర్జాతీయ ఘర్షణగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ఇరాక్, యుగోస్లావియా గతి పట్టిస్తారు. కానీ, మేం ప్రపంచ భద్రత కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నాం' అని పుతిన్ అన్నారు. 2014లో ఉక్రెయిన్‌లో రష్యా అనుకూల ప్రభుత్వం ఉండగా, పాశ్చాత్య దేశాలు ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తిరుగుబాటును ప్రోత్సహించాయని పుతిన్ గుర్తుచేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని పుతిన్ సమర్థించుకున్నారు.దానిని ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్‌గా పుతిన్ అభివర్ణించారు. ఆపరేషన్ చేపట్టాల్సిన తప్పనిసరి పరిస్థితిని పాశ్చాత్య ≫2

# పట్టాభి సహా 11మంది టిడిపి నేతలకు రిమాండ్

### దేశం నాయకులపై అట్రాసిటి కేసు

### వైద్యపరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలింపు

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** గన్నవరం సోమవారం సాయంత్రం జరిగిన ఘటనలపై పోలీసులు టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి సహా 11మంది నాయకులపై గన్నవరం సిఐ కనకారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్రాసిటి, హత్యాయత్నం తదితర కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసారు. 11మందిని మంగళవారం సాయంత్రం గన్నవరం అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వీరికి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీస్‌కస్టడీలో ఉండగా తనను దారుణంగా కొట్టారని పట్టాభి న్యాయ్యమూర్తికి వివరించగా పట్టాభికి వైద్యపరీక్షలు నిర్వహించి రిపోర్టు అందించాలని న్యాయ ≫2



మంగళవారం గన్నవరం కోర్టులోకి వెళుతున్న టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి

# పరిశ్రమల వృద్ధికి చేయూత

### విశాఖలో స్టార్టప్ కోసం నూతన భవనం

### సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల రంగంలో పోటీ పెరిగింది

### పోటీకి అనుగుణంగా ప్రభుత్వ సహకారం

### సమీక్షా సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:**పరిశ్రమలను స్థాపించిన దగ్గర నుంచి మార్కెటింగ్ వరకు ప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను చేయిపట్టుకుని నడిపించే విధంగా పారిశ్రామిక పాలసీ ఉండాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. న్యూ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీలో మార్కెటింగ్ టైఅఫ్ విధానంపై దృష్టి సారించాలన్నారు. అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేయగలిగితే ఎంఎస్ఎంఇ రంగంలో మరింత మెరుగైన అభివృద్ధి సాధించగలగుతామన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు.నూతన పారిశ్రామిక విధానంపై తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన ప్రాథమిక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ,మధ్య. మధ్యతరహా పరిశ్రమల రంగంలో అనుహ్యంగా మంచి పోటీ ఉందన్నారు.తగిన మార్కెటింగ్‌ను చూపించితే ఈ రంగంలో పరిశ్రమలు మరింత రాణిస్తాయన్నారు.ఎంఎస్ఎంఇ రంగంలో అత్యాధునీక ఆలోచన విధానం అమలు కావాల్సి వుందన్నారు. కాన్సెప్ట్ నుంచి కమీషన్ మొదలకుని మార్కెటింగ్ వరకు హెండ్ హోల్డింగ్ ఉండాలన్నారు.అడ్వైజ్.అసిస్ట్ అండ్ సపోర్టివ్‌గా ఎంఎస్ఎంఇ పాలసీ ఉండాలన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో ఉపాధి అవకాశాలు వృద్ధికి అత్యధిక అవకాశాలున్నాయన్నారు.అంతర్జాతీయ ఆలోచన విధానాన్ని గమనించి అందుకు అనుగుణంగా ఎంఎస్ఎంఇ రంగంలో మనం పురోభివృద్ధిని సాధించాలన్నారు. స్టార్టప్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహించేందుకు మనం కీలక నిర్ణయం తీసుకోవాలన్నారు.విశాఖపట్టణంలో సుమారు 3లక్షల చదరపు అడుగులుతో స్టార్టప్ కోసం నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. మంచిలోకేషన్‌లో భవనాన్ని నిర్మించడం చేయాలన్నారు.అదే భవనంలో పరిశ్రమల కార్యాలయాన్ని కుడా ఉంచాలన్నారు. స్టార్టప్‌కు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు.పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం మౌలిక సదుపాయాలు కల్పన దిశగా దృష్టిసారించాలన్నారు.ఈ అంశాల ప్రాతిప ≫2



## సామాన్యులకు సులభ దర్శనమెప్పుడో!

### సాధారణరోజుల్లోనూ తప్పని నిరీక్షణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతున్న సామాన్యభక్తులు భక్తుల రద్దీకి తగ్గట్లు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు,ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు మరో 25వేల వరకు జారీ చేస్తూ కొండకు చేరుకున్న నాలుగైదుగంటల్లోపే ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనమ్ చేసుకునేలా చూస్తున్నా, సాధారణ సర్వదర్శనమ్‌లో వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకునే భక్తులకు కష్టాలు తప్పడంలేదు. ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి ఉదయం ఆరేడు గంటల ప్రాంతంలో చేరుకుంటున్న సామాన్యభక్తులకు సాధారణరోజుల్లోనే సుమారుగా పదిగంటలపైగానే నిరీక్షింపజేయిస్తుండటంతో గోవిందుని దర్శనానికి భక్తుల సహనాన్ని పరీక్షింపజేస్తోంది. రద్దీలేని రోజుల్లో నేరుగా తిరుమలకు చేరుకుని కంపార్టుమెంట్లలోనికి ప్రవేశించే సామాన్యభక్తులకు వీలైనంత ≫2

# ఎన్ని అడ్డంకులొచ్చినా 'తగ్గేదేలే'

### లోకేష్‌కు గ్రామాల్లో జననీరాజనం

### అడుగడుగునా పోలీసుల ఆంక్షలు





300 కి.మీ పాదయాత్ర పూర్తయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నారా లోకేష్ తదితరులు

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మైకులులాక్కున్నా, తాను నిలబడే స్టూల్స్ ను లాక్కున్న, సౌండ్ వాహనం లాక్కున్న, పోలీసులు ఎన్ని అవాంతరాలు కల్పించినా 'తగ్గేదేలే' అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలేకేష్ తన పాదయాత్రను సాగిస్తున్నారు. శనివారం తారకరత్న అకాల మరణంతో ఆగిన నారాలోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం నుంచి ప్రారంభమైంది. ఆయన పాదయాత్రకు గ్రామాల్లో జనం నీరాజనాలు పలికారు. ఏ గ్రామం వద్ద చూసినా మహిళలు ఎర్రనిళ్ళు దిష్టి పోయటం, గుమ్మడికాయలు దిష్టి తీయం కనబడింది. ఆయన పాదయాత్ర సాగిన గ్రామాల్లో జనం ముందుకు వచ్చి ఆయనకు స్వాగతం పలకటమే కాకుండా మాట్లాడాలంటూ నిలదీయటం కనబడింది. అయితే ఆయన పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా ఆటంకం కల్గించారు.అయినా ఆయనలెక్క చేయక ముందు సాగారు.తొండమాన్‌పురంలో లోకేష్ ప్రసంగాన్ని అడ్డుకోవటానికి రూరల్ సిఐ అజయ్ కుమార్ అభ్యంతరం చెప్పారు.దాంతో లోకేష్ జిఒ నెంబర్ 1 ఏం చెబుతుంది.మైక్ వాడవద్దన్నారు. అర్థం తెలుసుకోకుంటే బాగా చదివి నేర్చుకోండి, అనటంతో సిఐ చర్యలను మహిళలు,యువకులు, సభికులు అడ్డుకున్నారు. కొంత సేపు ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. అయితే లోకేష్ తన ప్రసంగాన్ని నిలపకుండా సాగించారు.

**300 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న శిలాఫలకం:** నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధి తొండమాన్‌పురంలో పూర్తి కావటంతో అక్కడ స్థానిక తెలుగుదేశం నాయకులు శిలాఫలకం వేయించారు.ఈ సందర్భంగా ఆయన తొండమనాడు గ్రామంలో మహిళలు, యువకులు పట్టుబట్టారు. మాట్లాడాలని నిలదీశారు.అయితే పోలీసులు ఆంక్షలు విధించటంతో కొంత సేపు తటపటాయించిన నారా లోకేష్ బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ మాట్లాడుతూ తమ ≫2





మంగళవారం ఇటానగర్‌లో అరుణాచల్ హీరోస్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆత్మీయుడైన పెద్దమనిషి గవర్నర్

హైకోర్టులో బార్ అసోసియేషన్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా కూడా న్యాయవాదుల సంక్షేమం కోసం, హక్కుల కోసం నిరంతరం పోరాడారన్నారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఆయన సతీమణి సుప్రవమ్మ ప్రతి చోటా కూడా వెన్నుదన్నుగా నిల్చి ఆయన విజయానికి కారణమయ్యారన్నారు.సుప్రవమ్మకు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.దేవుని దయ,ప్రజలందరి చల్లని దీవెనలతో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వారి కుటుంబం నిండు నూరేళ్ళు జీవించాలని,అందరికి ఇంకా సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆయనతో తమ తీపి జ్ఞాపకాలు మా మనస్సులో ఎల్లప్పుడు ఉంటా యన్నారు. రాష్ట్రానికి,కేంద్రానికి నడుమ సమన్వయం అన్నది ఎలా ఉండాలో ఆదరణలో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గొప్పగాచూపారన్నారు. ఆయనకు తన,ప్రభుత్వ, ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ వీడ్కోలు సభకు మంత్రులు,ప్రజాప్రతినిధి,అధికారులు హాజరయ్యారు. అనంతరం జరిగిన తేనీటి విందులో మంత్రులు జోగి రమేష్,మెరుగు నాగార్జున, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాత్సుగు అసాకవా

# యుద్ధానికి కారణం పాశ్చాత్య దేశాలే

దేశాలు కల్పించాయన్నారు. ఆపరేషన్‌కు ముందు నుంచే పాశ్చాత్య దేశాల నుంచి యుద్ధ విమానాలు, భారీ ఆయుధాలను సేకరించేందుకు ఉక్రెయిన్ మంతనాలు జరిపిందన్నారు. అణ్వాయుధాల్ని సేకరించేందుకు కూడా ఉక్రెయిన్ ప్రయత్నించిందని పుతిన్ ఆరోపించారు.

**స్వలింగ వివాహాలకు అనుమతిస్తూ కుటుంబ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు : పాశ్చాత్య దేశాలపై పుతిన్ ఆగ్రహం :** పుతిన్ పాశ్చాత్య దేశాల సంస్కృతిపైనా విమర్శలు గుప్పించారు. కేథలిక్ కుటుంబ విలువల్ని ఆ దేశాలు దిగజార్చాయన్నారు. ఇంగ్లాండ్‌లోని చర్చి తటస్థ దైవ సిద్ధాంతాన్ని చెబుతోందని, వారు ఏందేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. స్వలింగ వివాహాల్ని అనుమతించడాన్ని పుతిన్ తప్పుపట్టారు. కుటుంబ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలోనే స్త్రీ, పురుష ఐక్యతతో ఏర్పడుతుందన్నారు.

సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో బైడెన్ ఆకస్మిక పర్యటన జరిపిన మరుసటి రోజే పుతిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పాశ్చాత్య దేశాలన్నిటిపైన్నా నైతికంగా దిగజారిపోయాయనడం తో సాంస్కృతిక యుద్ధానికి తెరలేపినట్లయింది. ఉక్రెయిన్‌కు సంఘీభావం తెలిపేందుకు బైడెన్ జరిపిన పర్యటన ఊహించని మలుపు తిరుగుతోంది. తన పర్యటనలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ బైడెన్ భేటీ అయ్యారు. అక్కడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రష్యాపై బైడెన్ విమర్శలు గుప్పించారు. కీలకంగా, అన్యాయంగా ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిందన్నారు. తాజాగా 50మిలియన్ డాలర్ల విలువైన ఆయుధా లను ఉక్రెయిన్‌కు అందించేందుకు బైడెన్ హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఉక్రెయిన్‌కు అమెరికా 50 బిలియన్ డాలర్ల సాయాన్ని అందించింది. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాల ఆయుధ సాయాం దిండడం పుతిన్‌ను రెచ్చగొట్టినట్లయింది.

# పట్టాభి సహా 11మంది టిడిపి నేతలకు రిమాండ్

మూర్తి ఆదేశించారు. సోమవారం సాయంత్రం టిడిపి నాయకులు పట్టాభి మరో 11మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని పలు స్టేషన్‌లకు తిప్పుతూ రాత్రంతా వారిఅధీనంలోనే ఉంచుకున్నారు. వీరిలో పట్టాభిని ఎవరికి తెలియకుండా తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇతర నాయకులను మం గినపూడి స్టేషన్‌లో ఉంచారు. పట్టాభి ఆచూకీ తెలియక ఆయన టిడిపి శ్రేణులు, పట్టాభి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పట్టాభి తమ ఆధీనంలోనే ఉన్నారని మంగళవారం మధ్యాహ్నం పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఒకవేళ ఎవరో అగంతకులు కిడ్నాప్ చేసారన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మంగళవారం సాయంత్రం పట్టాభి, ఇతర నాయకులను గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో హాజరుపరచారు. టిడిపి కార్యాలయంపై దాడులు చేసిన వారిని వదిలేసి బాధితులపైనే కేసులు నమోదు చేసారని పట్టాభి తరుపు న్యాయవాది న్యాయ మూర్తికి వివరించారు. వీరికి బెయిల్ ఇవ్వాలని అభ్యర్ధించారు. తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ముసుగువేసుకున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా కొట్టారని పట్టాభి న్యాయమూర్తికి తెలిపి వంటిపై గాయాలను చూపించారు.

**ముగ్గురు వ్యక్తులు కొట్టారు : పట్టాభి భార్య చందన**

తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ముసుగులు ధరించి వచ్చిన ముగ్గురు వ్యక్తులు తన భర్తను దారుణంగా కొట్టి హింసించారని పట్టాభి భార్య చందన ఆరోపించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్యాయంగా తన భర్తను పోలీసులు అరెస్ట్ చేయటమే కాకుండా తీవ్రంగా హింసించారని ఆరోపించారు. తన భర్తకు స్టోపాయిజన్ ఇచ్చారేమో అన్న అనుమానాలున్నాయని వ్యక్తం చేసారు. మంగళవారం ఉదయం తన భర్త ఆచూకీ చెప్పాలంటూ మంగళగిరి డిజిపి కార్యాలయం ముందు ఆందోళన చేసేందుకు సిద్ధం కాగా పోలీసులు ఆమెను గృహనిర్బంధం చేసారు. దీంతో ఆమె ఇంటివద్దే నిరాహారదీక్ష చేపట్టారు. టిడిపి కార్యాలయంపై దాడి నేపధ్యంలో మంగళవారం వరకో గన్నవరం కార్యకర్తలు టిడిపి పిలుపునిచ్చింది. దీంతో గన్నవరంలో 144వ సెక్షన్ విధించిన పోలీసులు టిడిపి నాయకులను ఎక్కడికక్కడే గృహనిర్బంధం చేసారు. గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రావి వెంకటేశ్వరరావు పోలీసుల వలయాన్ని తప్పించుకుని మంగళవారం సాయంత్రం గన్నవరం కోర్టు వద్దకు వచ్చి పట్టాభిని పరామర్శించారు. కాగా ఈఘటనలకు పాల్పడిన వంశీ అనుచరులపై పోలీసులు సాధారణ కేసులు నమోదు చేశారు.

# ములుగులో మావో లేఖల కలకలం

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో బీరసీసాలో బాంబు పెట్టిన సంఘటన కలకలం రేపింది. ఏదాది కాలంగా ప్రశాంతంగా ఉంటున్న ములుగు జిల్లాలోని మండలాలు మావోయిస్టు నక్సల్స్ రెండు సంఘటనలకు పాల్పడి అలజడి రేపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి భావంతో ప్రజలందరూ శివాలయంలో పూజలు చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టులు సివిల్ దుస్తుల్లో బయటకు రావడంతో ఛత్తీస్‌ఘడ్‌లోని భూపాలపట్నం ఏరియాలో సంచరిస్తున్న మావోయిస్టు నేతను పసిగట్టి పట్టుకుని అరెస్టు చేశారని ప్రతినిధి జగన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ హెచ్చరించారు. తమ నేతను వదిలిపెట్టక పోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రెండు రోజుల క్రితం ఏటూరునాగారం ఏరియాలో విడుదల చేసిన ఈ లేఖలో రాజకీయ వర్గాలలో గుబులు పుట్టించింది. ఇదిలా ఉండగా 24 గంటలు గడవకముందే గోదావరి అవతల పాములూరు రోడ్డుపై స్పెషల్ పార్టీ పోలీసులు కూంబింగ్ కోసం వెళ్తుండగా మావోయిస్టు నక్సల్స్ ఆధునిక టెక్నాలజీతో మందు పాతరను అమర్చి కలకలం రేపారు. రోడ్డుపై బీర్‌సీసా పడవేసి ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసు బలగాలు బాంబ్ స్క్వాడ్ ద్వారా ఆ బీరుసీసాను కదపడంతో నిర్వీర్యం అయిపోయింది. కాలు తగిలితే బీరు సీసా వేలే విధంగా అమర్చారు. గతంలో మునుపెన్నడూ కూడా 40 సంవత్సరాల కాలంగా మావోయిస్టులు పాల్పడిన సంఘటనలో భాగంగా ఇలాంటి బీర్‌సీసా బాంబులు పెట్టిన దాఖలాలు లేవు. ఇదే ప్రధమంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి బీర్‌సీసా బాంబును పెట్టినట్లుగా ఇంటెలిజెన్స్ వర్గాలు అంటున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని పోలీసు అధికారులు హైఎలర్ట్‌ను ప్రకటించారు.

# క్షమాపణలు కోరుతూ గవర్నర్‌కు లేఖ రాస్తా: కౌశిక్‌రెడ్డి

## జాతీయ మహిళా కమిషన్ ఎదుట హాజరైన తెలంగాణ ఎమ్మెల్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి21:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకుగాను బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి క్షమాపణలు తెలియజేశారు. ఈ వ్యాఖ్యలకుగాను నోటీసులు అందుకున్న ఆయన ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్ ఎదుట మంగళవారం హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు ఎమ్మెల్సీని మహిళా కమిషన్ విచారించింది. గవర్నర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల లిఖిత పూర్వకంగా, మౌఖికంగా ఆయన వివరణ ఇచ్చారు. మహిళా కమిషన్‌కు ఇచ్చిన వివరణపై పూర్తి స్థాయి వివరాలను హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి వెల్లడిస్తానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఇన్నాళ్లు తన వ్యాఖ్యలను సమర్ధించుకున్న కౌశిక్‌రెడ్డి ఇప్పుడు తన తప్పును ఒప్పుకున్నారు. గవర్నర్‌ను క్షమాపణలు కోరుతూ లిఖితపూర్వకంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. గత నెల కరీంనగర్‌లో జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన ఓకార్యక్రమంలో గవర్నర్ తమిళిసైని ఉద్దేశించి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అసెంబ్లీ,కౌన్సిల్ అమోదించి పంపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే పెట్టుకున్నారని చెబుతూ అసభ్య పదజాలం ఉపయోగించారు.

# పరిశ్రమల వృద్ధికి చేయూత

దిశగా ఇండస్ట్రియల్ పాలసీలో ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.పరిశ్రమలపై మనం పెడుతున్న దృష్టి పట్ల ఇతర రాష్ట్రాలు ప్రభావితమవుతున్నాయన్నారు. మనం పెట్టుబడులు ఆకర్షించే దిశలో విధానాలను అమలు చేయాలన్నారు. సూక్ష్మ,మధ్య.మధ్యతరహా పరిశ్రమల రంగంలో మంచి ప్రగతిని కన్నరుస్తూ, పెద్ద తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్లోబలైజేషన్ విధానాలను మనం పరిగణనలోకి తీసుకోవాలన్నారు.గ్లోబెల్ సమ్మిట్‌ను మనం వచ్చే నెల నిర్వహిస్తున్న క్రమంలో పలు సంస్కరణలను ఆలోచించాలన్నారు.మనం రూపొందించే నూతన పారిశ్రామిక విధానం అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉండాలన్నారు. సూక్ష్మ,మధ్య, మధ్యతరహా పరిశ్రమల రంగ ఉత్పత్తులు రవాణాతో సహా పవర్‌జనరేటెడ్ సంస్థలకు ఉపయుక్తంగా ఉండాలన్నారు.ప్రభుత్వ రంగ కార్యకలపాల వినియోగంలో సూక్ష్మ,మధ్య.మధ్యతరహా పరిశ్రమల రంగంలోని ఉత్పత్తులకు ప్రోత్సహం అందించాలన్నారు.పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, ఆర్థిక శాఖ కార్యదర్శులు కెవివి సత్యనారాయణ, గుల్జార్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పునం మాలకొండయ్య తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# కృష్ణా జలాల తరలింపును నిలిపివేయండి

## తుంగభద్ర బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా కృష్ణా జలాలను కేసీ కెనాల్‌కు తరలించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోందని... ఆ ప్రక్రియను నిలిపివేయాలని తుంగభద్ర బోర్డును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌పై ఫిర్యాదు చేస్తూ తుంగభద్ర బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మంగళవారం లేఖ రాసింది. కెసి కెనాల్ ఆయకట్టుకు సుంకేశుల ఆనకట్ట ద్వారా తుంగభద్ర జలాలను మాత్రమే వినియోగించాలని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. అయితే, తుంగభద్ర జలాలను తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కు తరలించి శ్రీశైలం ద్వారా కృష్ణా జలాలను కేసీ కెనాల్‌కు తరలించాలని ఏపీ భావిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలా కేసీ కెనాల్‌కు కృష్ణా జలాల తరలింపు ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధమని పేర్కొంది. ఇప్పటికే రెండు టిఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తోందని తాజాగా మరో రెండు టిఎంసీలు తరలించాలని ప్రయత్నిస్తోందని తెలంగాణ ప్రభుత్వం ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రయత్నాలను నిలువరించాలని... కేసీ కెనాల్‌కు కృష్ణా జలాల తరలింపును నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తుంగభద్ర బోర్డు కార్యదర్శికి తెలగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. తక్షణమే దీనిపై స్పందించి తగిన విధంగా కృష్ణా జలాల కేటాయింపులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర బోర్డును లేఖలో కోరింది. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 17న హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ పలు వాదనలు వినిపించారు. ఈ నీటి సంవత్సరంలో కృష్ణా జలాల వినియోగం లెక్కలు తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వం నదీ యాజమాన్య బోర్డును కోరింది. అప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం ఎంత నీటిని వాడుకొన్నది.. ఎవరి వాటా ఎంత మిగిలి ఉందో తేలిపోతుందని పేర్కొంది. ఈ ఏడాది ఏపీ ఇప్పటికే వాటాను మించి కృష్ణా జలాలను వాడుకుంటున్న తెలంగాణ.. నీటి లెక్కల విషయంలో కఠినంగా ఉండాలని కోరింది. తెలంగాణకు ఇంకా 141 టిఎంసీల నీటి వినియోగానికి అవకాశం ఉందని ఈ మేరకు నీటిని వాడుకుంటామని ఈఎన్సీ మురళీధర్ పేర్కొన్నారు. మార్చి నెల మొదటి వారంలో మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 738492
2nd Prize Rs.7000/- 11517
3rd Prize Rs.3500/-
09188 12542 26220 37808 37824
46991 69214 70602 71500 83324
4th Prize Rs.200/-
0927 1068 1553 3103 4745 5997 6262
6832 7267 9303
5th Prize Rs.100/-
1056 1393 1638 2063 4126 4390 4656
5298 7859 9806
6th Prize Rs.50/-
0038 1993 3493 4451 5768 7366 8955
0406 2095 3534 4473 5982 7390 9149
0463 2145 3642 4798 6287 7453 9158
0618 2343 3652 4808 6439 7644 9330
0643 2412 3681 4821 6498 7889 9684
0719 2444 4004 4978 6532 8062 9750
0768 2613 4020 4983 6613 8077 9804
0807 2902 4109 5001 6776 8316 9811
0949 2962 4165 5177 6805 8353 9823
1128 2969 4190 5204 6848 8367 9947
1469 3110 4237 5265 6939 8428
1556 3136 4318 5327 6967 8719
1576 3153 4336 5375 7009 8721
1666 3371 4363 5548 7027 8771
1901 3391 4383 5552 7115 8774

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 698745
2nd Prize Rs.7000/- 01260
3rd Prize Rs.3500/-
02863 04001 40999 41835 48850
64627 71364 75936 86632 99981
4th Prize Rs.200/-
0132 0651 1998 2010 2145 2689 6088
7095 7912 8505
5th Prize Rs.100/-
0451 1893 1924 2048 2533 3024 3919
5530 5667 8920
6th Prize Rs.50/-
0035 1329 3176 4419 6191 8055 9385
0064 1443 3180 4601 6226 8158 9386
0278 1554 3184 4615 6261 8164 9396
0485 1593 3343 4825 6287 8292 9522
0562 1617 3398 5013 6473 8302 9525
0585 1901 3606 5031 6693 8368 9759
0668 2036 3633 5108 6753 8818 9822
0684 2126 3716 5396 6826 8940 9898
0737 2340 3734 5468 7041 8986 9950
0784 2411 3931 5595 7142 9010 9951
0818 2417 4000 5644 7247 9113
0835 2450 4073 5706 7540 9203
1113 2522 4157 6062 7896 9273
1131 2629 4345 6102 7972 9309
1258 3061 4414 6185 8020 9372

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 893269
2nd Prize Rs.7000/- 96476
3rd Prize Rs.3500/-
04024 12567 16284 22174 38711
50581 63311 76867 80520 86198
4th Prize Rs.200/-
1085 2382 2951 2965 4499 5098 6785
7305 8232 8293
5th Prize Rs.100/-
2983 3214 3432 4028 4945 6664 8188
8195 8308 8663
6th Prize Rs.50/-
0205 1859 3345 5004 5863 7886 9243
0264 1885 3381 5048 6044 7952 9297
0308 1980 3722 5064 6234 8035 9409
0477 2383 4053 5090 6261 8126 9485
0517 2468 4093 5169 6304 8207 9616
0519 2509 4112 5291 6332 8219 9663
0727 2762 4326 5328 6800 8460 9700
0743 2767 4338 5361 6817 8495 9788
0811 2802 4383 5391 6876 8507 9813
0902 2860 4409 5523 7388 8511 9909
1286 2894 4591 5581 7426 9027
1393 3077 4652 5664 7427 9033
1573 3156 4694 5677 7532 9063
1772 3202 4814 5765 7702 9207
1790 3268 4980 5810 7779 9235

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 534158
2nd Prize Rs.7000/- 79735
3rd Prize Rs.3500/-
17976 37267 44837 51492 54861
73197 77478 79010 87956 99874
4th Prize Rs.200/-
0324 1065 1958 2544 2725 3858 4482
6795 9503 9701
5th Prize Rs.100/-
0154 0521 0551 0699 2738 3219 3765
4739 5446 6940
6th Prize Rs.50/-
0088 0903 2391 3972 6351 7545 9248
0127 1007 2411 4002 6371 7602 9368
0143 1223 2439 4101 6457 7678 9375
0341 1282 2475 4191 6545 7679 9421
0373 1375 2522 4612 6573 7818 9674
0393 1376 2639 4765 6643 7879 9696
0641 1630 2868 5068 6786 7966 9707
0653 1635 2945 5213 6925 8080 9743
0678 2045 2947 5336 6976 8096 9778
0688 2054 3184 5703 7048 8101 9944
0715 2064 3433 5850 7108 8117
0736 2162 3436 5879 7367 8135
0758 2164 3754 5918 7467 8518
0776 2216 3779 6122 7482 8621
0879 2264 3845 6145 7497 8685

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 379123
2nd Prize Rs.7000/- 97692
3rd Prize Rs.3500/-
00420 08371 32393 41731 46401
51168 69544 69749 73057 73695
4th Prize Rs.200/-
0090 0945 1852 4356 6604 7404 7508
8961 9215 9693
5th Prize Rs.100/-
0044 1898 2629 3269 3839 3942 4422
6087 6445 9870
6th Prize Rs.50/-
0072 1905 3301 5037 6496 7746 9294
0201 1915 3302 5101 6531 7847 9333
0259 2078 3447 5194 6564 7889 9396
0378 2309 3595 5266 6637 7922 9539
0566 2515 3672 5366 6651 8107 9575
0629 2578 3841 5382 6712 8146 9613
0648 2600 3887 5476 6792 8151 9681
0988 2644 4174 5501 6941 8197 9917
1007 2771 4268 5662 6996 8235 9922
1170 2781 4396 5752 7009 8306 9955
1274 2867 4424 6026 7198 8473
1393 2900 4460 6106 7201 8914
1419 3082 4936 6277 7382 8994
1496 3112 4976 6282 7448 9093
1828 3122 5028 6344 7484 9129

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 132684
2nd Prize Rs.7000/- 36780
3rd Prize Rs.3500/-
00171 06317 11409 14534 19756
38919 45396 54651 56275 61914
4th Prize Rs.200/-
0295 1396 2988 2993 4402 4596 5157
6010 7596 9340
5th Prize Rs.100/-
1034 1071 2171 2542 2770 2774 3029
4458 8556 9081
6th Prize Rs.50/-
0088 1460 2971 4351 5499 7332 8809
0165 1544 3063 4382 5508 7370 8812
0198 1663 3183 4414 5670 7380 8887
0275 1712 3204 4442 5704 7459 8944
0309 1714 3269 4582 5850 7493 8996
0498 1849 3374 4689 5953 7592 9011
0602 1962 3427 4701 6050 7640 9201
0673 2105 3668 4784 6151 7758 9239
0676 2130 3732 4821 6320 7907 9798
0706 2175 3986 4884 6425 7932 9874
0707 2184 4076 4988 6774 7941
0719 2453 4163 5245 6976 8165
1107 2512 4167 5259 7106 8509
1301 2517 4221 5438 7107 8525
1308 2558 4267 5450 7130 8585

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 432119
2nd Prize Rs.7000/- 78403
3rd Prize Rs.3500/-
17180 19256 22071 37241 37559
45330 53383 60039 60262 80387
4th Prize Rs.200/-
0515 4388 4774 5014 5768 6707 7150
7161 7426 8543
5th Prize Rs.100/-
2494 2718 4052 5699 5973 6641 6892
7170 8530 9490
6th Prize Rs.50/-
0273 1804 3786 5290 6702 8083 9455
0335 1812 3989 5297 6712 8104 9494
0540 1952 4100 5358 6742 8109 9562
0574 2035 4126 5659 6765 8298 9590
0615 2111 4176 5676 6814 8423 9618
0797 2333 4180 5767 6870 8437 9749
0867 2604 4319 5921 6913 8524 9782
0868 3078 4329 6189 7299 8897 9860
0945 3184 4408 6227 7407 8932 9885
0959 3337 4755 6304 7452 8989 9907
1278 3411 4878 6360 7550 9048
1290 3420 4998 6395 7660 9219
1396 3541 5069 6423 7802 9261
1573 3666 5162 6486 7912 9425
1685 3739 5228 6503 8007 9428

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 354646
2nd Prize Rs.7000/- 15677
3rd Prize Rs.3500/-
11009 23976 29238 43195 51813
53438 53656 65220 72917 95322
4th Prize Rs.200/-
1466 2504 3106 3172 3386 5774 7059
7244 8637 8775
5th Prize Rs.100/-
0267 1532 1552 1908 2788 4045 4735
5140 9823 9894
6th Prize Rs.50/-
0099 1375 1971 3618 5255 6877 9004
0122 1379 2055 3627 5309 6966 9094
0232 1405 2127 3697 5332 6987 9125
0303 1500 2163 3773 5504 7097 9148
0526 1502 2197 3887 5588 7625 9187
0534 1587 2523 3904 5610 7694 9333
0619 1676 2542 4055 5979 7715 9742
0625 1734 2558 4096 5985 7974 9749
0680 1747 2567 4269 6239 8133 9843
0731 1750 2735 4349 6403 8498 9948
0758 1768 2901 4438 6448 8595
0970 1788 3002 4542 6531 8650
0973 1790 3278 4806 6644 8772
1006 1891 3528 4941 6680 8905
1195 1916 3572 5219 6837 8956

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 842507
2nd Prize Rs.7000/- 25341
3rd Prize Rs.3500/-
05458 11319 12445 24058 26044
27106 31264 35778 44032 70881
4th Prize Rs.200/-
1772 2491 2634 3886 5580 6152 6553
8447 8462 8807
5th Prize Rs.100/-
1200 3977 4055 5880 6187 7474 7726
7736 8181 9882
6th Prize Rs.50/-
0057 1661 2618 3980 5848 7365 9035
0087 1669 2642 4036 6289 7405 9077
0373 1677 2694 4057 6391 7593 9142
0390 1775 2805 4207 6510 7825 9310
0582 1777 2849 4405 6639 7930 9344
0782 1878 2978 4512 6703 7935 9515
0842 1987 3061 4551 6716 8145 9615
0978 2011 3294 4567 6755 8388 9777
1185 2110 3467 4721 6802 8444 9879
1191 2149 3484 4951 6950 8483 9966
1258 2218 3560 5032 6994 8590
1347 2508 3651 5189 6997 8606
1403 2516 3708 5298 7042 8868
1467 2537 3861 5692 7271 8891
1492 2561 3961 5706 7344 8958

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 963907
2nd Prize Rs.7000/- 72928
3rd Prize Rs.3500/-
08676 19596 20326 43428 46868
52800 57257 60027 66152 76987
4th Prize Rs.200/-
0327 0793 0988 1064 1881 2012 2233
3977 5059 7238
5th Prize Rs.100/-
0512 1967 4605 5518 7104 7362 7598
8753 8973 9317
6th Prize Rs.50/-
0012 1517 3081 4485 5735 7354 8656
0076 1863 3124 4551 5878 7383 8721
0104 1869 3414 4583 5906 7525 8846
0140 1919 3505 4788 6016 7562 8898
0163 2004 3604 4806 6231 7569 9336
0197 2019 3727 4845 6271 7644 9402
0225 2104 3758 5071 6501 7770 9555
0280 2163 3786 5119 6502 7792 9701
0450 2333 3949 5305 6614 7893 9791
0712 2384 3997 5435 6637 8010 9963
0909 2663 4043 5586 6639 8211
0948 2690 4155 5618 6707 8415
1334 2818 4206 5660 6859 8495
1342 3027 4321 5688 6953 8607
1365 3065 4452 5698 7153 8655

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 241348
2nd Prize Rs.7000/- 63930
3rd Prize Rs.3500/-
17610 28548 39346 41732 52244
52403 63110 74936 96505 96825
4th Prize Rs.200/-
0729 1320 3000 3004 3551 4002 6799
8766 8772 9409
5th Prize Rs.100/-
0591 0774 2002 2242 2433 3255 3757
6304 7325 9699
6th Prize Rs.50/-
0065 1513 2481 3923 5530 6721 8173
0071 1529 2708 4161 5538 6777 8356
0333 1587 2853 4278 5543 6782 8406
0534 1716 2854 4387 5634 6905 8532
0615 1769 3083 4537 5848 6984 9164
0820 1785 3230 4563 5892 6985 9416
1158 1904 3268 4753 5912 7037 9550
1201 1929 3269 4816 5973 7187 9714
1202 2125 3414 4818 6017 7357 9717
1252 2141 3480 4941 6083 7717 9791
1304 2219 3517 4946 6190 7719
1316 2270 3637 4955 6265 7879
1406 2287 3654 4958 6442 8011
1437 2324 3791 5071 6457 8053
1439 2423 3797 5501 6705 8168

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 527924
2nd Prize Rs.7000/- 51249
3rd Prize Rs.3500/-
16342 27634 38514 49797 51995
62732 73333 73981 84937 95582
4th Prize Rs.200/-
1793 3009 3089 3196 4328 4686 5266
5527 7917 8937
5th Prize Rs.100/-
0306 0320 1096 3112 4707 6595 6838
7021 9603 9783
6th Prize Rs.50/-
0092 1319 2605 4168 5801 6984 9274
0142 1371 2659 4182 5841 7058 9316
0157 1518 2863 4439 5945 7198 9424
0187 1729 2921 4456 5985 7236 9455
0267 1774 3022 4541 6014 7571 9522
0272 1789 3079 4627 6056 7736 9589
0296 1985 3141 4642 6092 8175 9643
0493 2163 3342 4893 6198 8201 9674
0548 2208 3375 4923 6215 8306 9796
0630 2211 3485 5175 6256 8683 9853
0853 2255 3599 5252 6263 8825
1000 2261 3705 5563 6324 8908
1015 2398 3838 5694 6466 9075
1069 2438 3903 5747 6642 9130
1213 2451 3937 5762 6821 9170

# సామాన్యులకు సులభదర్శనమెప్పుడో!

త్వరగా నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలవాడి దర్శనం చేయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని టిటిడి అధికారులు ,పాలకమండలి పదేపదే ప్రకటిస్తున్నా సంస్కరణలు అమలు కార్యరూపందాల్చడంలేదనే వాదన సామాన్యభక్తుల్లో గుప్పుమంటోంది. సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు కూడా కొండపైకి చేరుకుని సమయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుంటే ఐదారుగంటలు పాటు కూర్చోబెడుతుండటం దేనికి సంకేతమనే ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికీ వేకువజామున తిరుమలేశునికి జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన ఆర్జితసేవలతోబాటు ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఉన్న భక్తులకు మాత్రమే సులభదర్శనమ్ లభిస్తోంది. మిగిలిన ఆర్జితసేవల భక్తులకు, సామాన్యభక్తులకు వడ్డీకాసులవాని దర్శనమ్ (మహాలఘు అమలుచేస్తున్నా)మరింత గగనంగా మారుతోంది.తాజాగా మంగళవారం ఉదయం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 2లో 1కంపార్టుమెంట్‌లో మాత్రమే సుమారుగా 400మంది వరకు భక్తులు ఉంటారు. వీరికి దర్శనసమయం దాదాపుగా 14గంటలు కేటాయించడం చూస్తుంటే సామాన్యభక్తుల దర్శన కష్టాలు ఏపాటిదో అర్థమవుతుంది. మంగళవారం ఉదయం వేళ తిరుమలేశునికి అష్టదళపాదపద్మారాధన సేవ జరుగుతుంది. అర్ధగంట సమయం సామాన్యభక్తులను నిలుపుదలచేసినా విఐపి బ్రేక్ సమయం ముగిసిన తరువాత మధ్యాహ్నం 12గంటలకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోని భక్తులను దర్శనానికి ఆలయంలోనికి వదలిపెట్టాలి. అయితే ఇక్కడ భక్తులను కంపార్టుమెంట్లలో గంటల తరబడి కూర్చోబెట్టేస్తుండటంతో వారి సహనాన్ని పరీక్షిస్తున్నారు. సాధారణరోజుల్లో పరిస్థితి ఇలా ఉంటే వారాంతం రద్దీరోజుల్లో, ప్రత్యేక పర్వదినాల్లో, వేసవి సెలవుల్లో సామాన్యభక్తులకు దర్శనం గగనంగా మారిపోతుంది.

**సంస్కరణలు సరే...నిర్వహణ లోపం!:** దేశం నలువైపుల నుంచి గాక విదేశాల నుంచి రోజువారీగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో సగానికిపైగా సామాన్యభక్తులే ఉండటం విశేషం. రోజువారీగా 25వేలవరకు 300 రూపాయలు ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు , తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేలు, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఇక మిగిలిన సేవలు, విఐపి బ్రేక్ మొత్తం దాదాపు 5వేలమంది వరకు భక్తులు ఉంటారు. మిగతా భక్తులందరూ సాధారణ సర్వదర్శనం వారే. వీరు తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పలురకాలుగా నేరుగా తిరుమలకు చేరుకునేవారేనని టిటిడి వర్గాల సమాచారం. తిరుమలలో గంటకు 4వేలమందినుంచి 4,500వేల మంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నారు. ఈ లెక్కన తెల్లవారుజామున 3.30గంటలనుంచి ఉదయం 8గంటల వరకు నిరాటంకంగా 20వేలమంది పైగా సామాన్యభక్తులు వెంకన్నను దర్శించుకుంటూన్నారు. సామాన్యభక్తులు కొండకు వచ్చినా వీలైనంత త్వరగా దర్శనమ్ చేయించాలనేది టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన,తపన. ఆ దిశగా ఆలయ వర్గాలకు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 అధికారులకు సూచనలు చేస్తుంటారు. సామాన్యుడికి త్వరితగతిన, సులభదర్శనమ్ చేయించినరోజు దేవదేవుడి దర్శనానికి లక్షమందికిపైగానే భక్తుల సంఖ్య పెరిగినా ఆశ్చర్యపోవలసిన విషయం కాదు. గత పదిరోజులు వడ్డీకాసులవాడిని దర్శనమ్‌చేసుకున్న సంఖ్యను గమనిస్తే ఫిబ్రవరి 20వతేదీ 61,374మంది భక్తులు, 19న 79,555మంది, 18న 71,350మంది, 17న 65,633 మంది, 16న 54,469మంది,15న 66,033మందిభక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శించుకోగలిగారు.

# ఎన్ని అడ్డంకులొచ్చినా 'తగ్గేదేలే'

గ్రామానికి టిటిడికి సంబంధించి ప్రసన్న వెంకటేశ్వ రస్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు సంబంధించి స్వామి అమ్మవార్లను తమ గ్రామానికి రానివ్వక తొండమాన్ పురం అనే పేరును పెట్టుకొని వేధిస్తున్నారన్నారు. ఈ సందర్బంగా లోకేష్ మాట్లాడుతూ తాను మాట్లాడకూడదంటా? ఏం చేయాలి తనపైన చూడంటి పోలీసుల 'డ్రోన్స్'.తన మైకు లాక్కు న్నారు. తన సౌండ్ వాహనాన్ని అడ్డుకుంటున్నారు. అయితే తనది నటరత్న వంశం నందమూరి తారక రామారావు అందించినో వాయిస్' జగన్‌లాంటి నాయకుల కట్టడికి లెక్క చేసేది లేదు. భయపడేది లేదు.'తగ్గేదేలే' అంటూ జనం హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

**నాడు చంద్రబాబునాయుడు అనుకొనిఉంటే :** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసారు. అడ్డుకున్నారా? ఆంధ్ర ప్రదేశ్‌లో నేటి ముఖ్యంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుని హోదాలో పాదయాత్ర చేసారు. అడ్డుకున్నామా? ముఖ్యమంత్రి సోదరి షర్మిల బస్సు యాత్ర చేసారు. అడ్డుకున్నామా? అంటూ లోకేష్ ప్రశ్నల వర్షం కురిపిస్తూ జనం నుంచి లేదు లేదు అంటూ కేకలతో ముందుకు సాగారు.

**తొండమాన్‌పురంలో శిలాఫలకం:** లోకేష్ పాదయాత్ర ప్రారంభించి 300 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్బంగా తొండమాన్‌చక్రవర్తి ఏర్పాటు చేసిన తొండమాన్‌పురం గ్రామంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సంబదర్భంగా మాట్లాడుతూ జనం గందరగోళంలో ఉన్నారు. రైతులు గిట్టుబాటు ధరల్లేకుండా తల్లడిల్లుతున్నారు.అభివృద్ధి అటకెక్కింది. ఉచితాలతో ఆర్థిక ప్రగతి అస్తవ్యస్తంగా మారింది. యువత ఉద్యోగాల్లేక ఊసురోమంటున్నారు. మహిళకు రక్షణ కరువైంది.వారి ఈతిబాధలను తెలుసుకోవటానికి పాదయాత్ర చేస్తుంటే జగన్ మోహాన్‌రెడ్డికి' ఎందుకు భయం, ఎందుకు తన పాదయాత్రను అడుగుడుగునా అడ్డుకోవాలని ఖాకీలను పురమాయిస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు.

**8 గ్రామాల్లో పర్యటన:** మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి పొలిమేరల్లోంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. బూరగమానుకండ్రిగ, మిట్ట కండ్రిగ, తొండమనాడు, ఎగువ వీధి,తొండమాన్‌పురం, బొక్కసం పాళెం,సుబ్బానాయుడు కండ్రిగ, వెంకటాపురం, బండారుపల్లి గ్రామాల్లో పర్యటించి కందాడు చేరుకొని రాత్రి బస చేసారు. ఆయనలో పాటు బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పరసారత్నం జిల్లా అధ్యక్షుడు నరసింహా యాదవ్, స్థానిక నాయకులు ముని రాజానాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు, రవీంద్రరెడ్డి, రెడ్డివారి గురువారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, ఎంఎల్‌సి దీపక్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, శ్రీధర్ వర్మలు ఉన్నారు.

## వారం - వర్జ్యం

**22-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

విదియ ఉ.09-16; పూర్వాభాద్ర ఉ.09-57

వర్జ్యం రా.07-08 ల 08-39

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** మనోవేదనకు లోనవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలుంటాయి.

**వృషభం:** శుభకార్యాలకు అనుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూలత లుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులతో మనస్పర్థలు వచ్చే అవకాశాలున్నాయి.

**సింహం:** ప్రయాణాలు లాభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** ప్రయత్నాలు ఫలించే అవకాశం. వృత్తి వ్యాపారస్తులకు లాభదాకయంగా ఉంటుంది.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. ధన లాభం.

**కుంభం:** బుద్ధి చాంచల్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు లభిస్తాయి.

**మీనం:** ధన నష్టసూచనలున్నాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఏపి నాకు రెండో ఇల్లు

### సిఎం జగన్ కుటుంబ సభ్యుని మాదిరిగా ఆదరించారు, వీడ్కోలు సభలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** వినూత్న ఆలోచనా విధానాలతో సంస్కరణలతో ప్రగతి దిశలో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తన కీలక భాగస్వామిగా ఉండటం సంతోషాన్నిచ్చిందని.. సంతృప్తిని కలిగించిందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. మూడున్నరేళ్లపాటు గవర్నర్‌గా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంతో కలిసి పనిచేయడం మరువలేనిదన్నారు. తన జీవితంలో ఇదో అతి ప్రాముఖ్యమైన ఘట్టమన్నారు. మంగళవారం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం జరిగాయి. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బదిలీపై ఛత్తీస్‌ఘడ్ వెళ్తున్నారు. ఈ సభలో ముఖ్యమంత్రి జగన్ ఆయనను ప్రభుత్వం తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ తన పట్ల అపార గౌరవంతో అనేకాంశాల్లో సహకరించిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ తనపట్ల చూపిన ప్రేమాభిమానాలు మరువలేమన్నారు. ఆయా అంశాల్లో ఆయన మార్గదర్శనం చేసినప్పుడు విన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ తనకు రెండో ఇల్లు అన్నారు. తనను జగన్ కుటుంబ సభ్యుని మాదిరిగా అభిమానించారన్నారు. రాష్ట్రాన్ని వదిలి వెళ్తున్నందుకు తనకెంతో బాధగా ఉందన్నారు. తన జ్ఞాపకాల్లో రాష్ట్రంతో ఉన్న అనుబంధం, అనుభూతులు శాశ్వతం నిలిచి పుంటాయన్నారు. తనకు మరో టాస్క్‌గా ఛత్తీస్‌గఢ్ గవర్నర్ పదవిని అందించారన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థ, రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడంలో సంతృప్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రజలు తన పట్ల చూపించిన ఆదరణ, తమ సొంత మనిషిగా గుర్తించిన విధానం తన మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సీఎం జగన్‌కు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సభాపూర్వకంగా ఘనంగా వీడ్కోలు పలికారు.



గవర్నర్‌ను వీడ్కోలు సభలో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన సీఎం జగన్



## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విజయం సాధిస్తాం!

### క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మార్చి 1నుండి జరిగే టెస్టుకు సిద్ధమవుతున్నాని, ఈటెస్టులో విజయం సాధిస్తానని టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్‌యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు టెస్టుల్లో ఆడి పోటుదక్కించుకున్నామన్నారు. మార్చి 1నుండి జరిగే మూడో టెస్టుకు ముందు తిరుమలకు వచ్చి ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆశీస్సులందుకున్నానని తెలిపారు. టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ మంగళవారం ఉదయం విఐపి ప్రారంభదర్శనాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న యాదవ్‌కు రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు, చూసేందుకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.





## త్వరలో ఎస్వీగోశాలలో యంత్రాల సాయంతో పాలు పితికే విధానం!

### టిటిడి డెయిరీ ఏర్పాటుకు పరిశీలన

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశీయ గోవుల నుంచి పాలు,పెరుగు, నెయ్యి సొంతంగా తయారుచేసుకునే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా గోశాలలోని దేశీయ ఆవుల నుంచి యంత్రాల సాయంతో సులువుగా పాలు పితికే విధానాన్ని అమలుచేయడానికి తాజాగా పూణే సమీపంలోని మందార్‌లో ఉన్న పరాగ్ డెయిరీకి చెందిన భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్‌ను మంగళవారం టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, ఎస్వీపశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడు బృందం పరిశీలించింది. టిటిడి సొంతంగా డెయిరీని ఏర్పాటుచేసే దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా దేశంలోని అత్యుత్తమ దేశీయ గోశాలలు, డెయిరీల పనితీరును పరిశీలిస్తున్నారు. పూణేలోని భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్ గోశాలలో గోవుల నుంచి అత్యధిక పాల ఉత్పత్తికి అనుసరిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో గమనించారు. తక్కువ సిబ్బందితో మంచి ఫలితాలు సాధిస్తుండటం, డెయిరీ నిర్వహణ, సాంకేతిక వ్యవస్థ, ఖర్చు తదితరవివరాలన్నీ నివేదికగా తీసుకున్నారు. త్వరలోనే ఎస్వీ గోశాలలో ఈ విధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

## ఆర్జితసేవల టిక్కెట్లు కోటా మళ్లీ పాతవిధానమే!

### 3నెలల టిక్కెట్లు నేడు ఆన్‌లైన్‌లో విడుదల



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి రోజువారీ,వారాంతపు ఆర్జితసేవలను సామాన్యభక్తులు సులభంగా అందుకునేందుకు వీలుగా ఒకేసారి మూడునెలల(మార్చి, ఏప్రిల్,మేనెల) కోటా బుధవారం(నేడు)సాయంత్రం 4గంటలకు ఆన్‌లైన్‌లో విడుదలచేస్తున్నారు. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన లైన్‌లైన్‌లో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్య భక్తులుకూడా గోవిందుని సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా నేటి సాయంత్రం 4గంటలకు ఆన్‌లైన్‌లో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ఉన్నాయి. మిగిలిన సుప్రభాతం,తోమాల,అర్చన, డోలోత్సవం, అష్టదళపాద పద్మారాధన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదుకు నేటి ఉదయం 10గంటలకు మొదలవుతుంది. 22వతేదీ ఉదయం 10గంటల నుంచి 24వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. భక్తులు 'తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి,ఇన్' వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.

## మూడు బఫర్ గోడౌన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### జిల్లా సివిల్ సప్లయిస్ డిఎం గణేష్‌కుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లకు సకాలంలో నిత్యావసర వస్తువులు చేరడానికి ముందు నిల్వ చేయడానికి మూడు బపర్ గోడౌన్లు అవసరమని ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను డియం గణేష్‌కుమార్, జిల్లా పౌరసరాల అధికారి ఆర్.శివప్రసాద్ తనిఖీలను నిర్వహించారు. అన్ని డిపోలు, స్కూల్స్, అంగన్వడీ కేంద్రాలకు పంపడానికి అవసరమైన నిత్యావసర వస్తువులు నిల్వ, నాణ్యతలు చూసి రికార్డులను పరిశీలించారు. 28 తేదీలోపు మండలంలో గల అన్ని డిపోలకు నిత్యావసర సరుకులు చేరాలని గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావును డిసియస్‌ఓ ఆదేశించారు. జెడ్డంగి సచివాలయాన్ని డిసియస్‌ఓ శివప్రసాద్ తనిఖీ చేసి రేషన్‌కార్డుల కోసం వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని, సమస్యలను జిల్లాస్థాయికి రాకుండా సచివాలయ పరిధిలో ఫరిష్కరించేలా చూడాలని జెడ్డంగి విఆర్వో సీతారపు నానాజీను ఆదేశించారు. అనంతరం ప్రభాత వార్తతో డియం గణేష్‌కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, పాడేరు, అరకు ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో 3వేల టన్నుల సివిల్ సప్లయిస్ నిత్యావసర వస్తువులను నిల్వచేసే విధంగా బపర్ గోడౌన్ల నిర్మించడానికి ప్రతిపాదనలను పంపామన్నారు. అల్లూరి జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గల 22 మండలాల్లో 2లక్షల 93 వేల రేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో 671 డిపోలు, స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాలకు కలిపి6వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 160టన్నుల పంచదార, 280 టన్నుల కందిపప్పును అందిస్తున్నామన్నారు. జిల్లాలో 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యంకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యం.యల్. యస్.పాయింట్లకు చేరిందన్నారు. మార్చి ఒకటో తేదీ నుండి ప్రతీ కార్డుదారుని కిలో గోధుమ పిండి రూ.16లు వంతున ఇస్తామన్నారు. ప్రతీ విద్యార్థికి వారానికి మూడు రోజులు వంతున రాగి జావను ఇచ్చే కొత్త కార్యక్రమం మార్చి 2 తేదీ నుండి ప్రారంబమవుతుందని అన్నారు. ఒక్కో విద్యార్థికి 10 గ్రా.రాగి పిండి, 10 గ్రా.బెల్లం, 130 యం.యల్ నీటితో కలిపి తయారు చేసిన రాగి జావను అందించడం జరుగుతుందన్నారు. వారానికి మూడు రోజులు వేరుశనగఅచ్చులు, మరో మూడు రోజులు రాగి జావ అందిస్తారన్నారు. ఇప్పటికే 21 వేల టన్నుల రాగి పిండి పెందుర్తి గోడౌన్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో 22 పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు. పెట్రోల్ బంకులు వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, పెట్రోల్ బంకు పనితీరుని ప్రతీ మండల తహాశీల్ధారు, పెట్రోల్ బంక్ సేల్స్ మేనేజర్ సంయుక్తంగా తనిఖీ చేసి ప్రత్యేక యాప్‌లో గుర్తించిన అంశాలను తహాశీల్ధారు అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లాలో 221 యం.డి.యు వాహనాల ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, డియస్‌సిఓ ఆర్. శివప్రసాద్, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.



జెడ్డంగిలో సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

## గృహసారథులు బాధ్యతగా పని చేయండి: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే వైఎస్సార్‌సీపీ అని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పని చేస్తుందని, సుశితులైన సైన్యం ఇందుకు సమర్థవంతంగా పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులను, నాయకులను, పార్టీని గృహసర్థులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పని చేసి గత మూడేళ్లలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెల 18వతేదీ నుంచి ఇంటింటికి వెళ్ళే కార్యక్రమం ప్రారంభంఅవుతుందని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథ కాలను ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని గమనించాల న్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి షేక్.ఎలవర్తిపాటి జైబూన్‌బి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగే శ్వరమ్మ, జేసిఎస్ మండల ఇన్‌చార్జి చిలకా జైపాల్, కర్లకుంట్ల వెంకటేశ్వర్లు, నందిగం ఎలమంద, మందడపు పృధ్వీరాజ్, గాబ్రియేల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి నారాయణపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రస్తుత రాజధాని ప్రాంతంలో అసైన్డ్‌భూముల కొనుగోలు ఆరోపణల నేపథ్యంలో 2020లో సీఐడీ నమోదు చేసిన కేసులో మాజీమంత్రి నారాయణపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఏపీ హైకోర్టు ఆదేశించింది. 41Oనిబంధనలు అనుసరించాలని సీఐడీ పోలీసులకు స్పష్టం చేసింది. ఆ మేరకు న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. రాజధాని ప్రాంతంలో అసైన్డ్ భూములను కొనుగోలు చేసారని ఆరోపణలతో వైకాపా పార్టీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ 2020లో కేసు నమోదు చేసింది. సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ మాజీ మంత్రి నారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

## అమరరాజాకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించవచ్చు: సుప్రీంకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరరాజా బ్యాటరీస్‌సంస్థకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించవచ్చు నని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) స్పష్టం చేసింది. ఇదే సందర్భంలో ఆ సంస్థ వాదనలు విన్నాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి(ఏపీపీసీబీ)కి సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వాదనలు విని నిర్ణయం తీసుకున్న తరువాత అమలు చేయడానికి నాలుగు వారాలు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ ఎంపి గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా బ్యాటరీస్‌కు పీసీబీ గత ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన రెండు షోకాజ్ నోటీసులపై చట్టప్రకారం ముందుకు వెళ్ళవచ్చునని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆ కంపెనీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేదితో కూడిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. అమరరాజా కంపెనీ తరుపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహతీ వాదిస్తూ 1985 నుంచి ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఎటువంటి సమస్య తలెత్తలేదని వివరించారు. ప్రతి పక్ష ఎంపీకి చెందిన ఈ పరిశ్రమలో ఏడాదిన్నర కాలంలో 34సార్లు తనిఖీలు నిర్వహించారన్నారు. పరిశ్రమలో ఎటువంటి లోపాలు లేవని ఐఐటీ మద్రాస్ కూడా నివేదిక ఇచ్చిందన్నారు. అయినప్పటికి పరిశ్రమ మూసివేతకు షోకాజ్ నోటీసులు జారీ చేసారని వివరించారు. పరిశ్రమ మూసివేతకు గతంలో నోటీసులు జారీ చేస్తే కోర్టు వాటిని సస్పెండ్ చేసిందని అత్యున్నత న్యాయస్దానంలో ప్రస్తావించారు. పరిశ్రమ ప్రతి పక్ష పార్టీ నేతలకు చెందినంత మాత్రం చేత ఇలా ఎలాచేస్తారని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశ్నించారు. రాజకీయ నేపథ్యం ఏదైనా చట్ట ప్రకారం ముందుకు వెళ్ళాలి కదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. పీసీబీ, రాష్ట్ర ప్రభుత్వం చట్టప్రకారం వ్యవహరిం చడంలేదని న్యాయవాది రోహత్గీ బదులిచ్చారు. నోటీసులు మీద నోటీసులు ఇస్తుంటే ఎన్ని సార్లు ఇబ్బందులు ఎదుర్కోవాలని వివరించారు. షోకాజ్ నోటీసులపై ఎందుకు సవాలు చేసారని ధర్మాసనం ప్రశ్నించింది. గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసుల్లో ఉన్న అంశాలనే తదుపరి నోటీసుల్లో పేర్కొన్నారని తెలిపారు. షోకాజ్ నోటీసుపై తదుపరి ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు స్టే విధించింది. మూడునెలల పాటు కొనసాగించి ఆలోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించాలని విజ్ఞప్తి చేసారు. ఏపీపీసీబీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ నాదకర్ణి వాదిస్తూ తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. కోర్టు ఆదేశాలను అనుసరించి నివేదికను అందించామన్నారు. తాము ఏం చేస్తున్నామనేది హైకోర్టు ముందు పెడుతున్నట్లు స్పష్టం చేసారు. వాద,ప్రతి వాదనలు విన్న మీదట అమరరాజా బ్యాటర్సీ సంస్ధకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది.



రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న హోంమంత్రి తానేటి వనిత

## శివయ్య సేవలో హోంమంత్రి వనిత

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను మంగళవారం రాహుకాల సమయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత జరిపించుకున్నారు. ఆమె రాక సందర్భంగా డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూ యాదవ్‌లు పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేసారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు ఆమెకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు పూజలు జరిపించారు. హోం మంత్రికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాట్లు చేసారు. ఆయనే స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజల అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనాలు, గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబులు స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, నాగభూషణం తదితరులు పర్యవేక్షించారు.



## రుద్రాక్షల పల్లకిలో స్వామి అమ్మవార్ల దర్శనం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామిఅమ్మవార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు. సోమవారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. మంగళవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతనవధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు. బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్నఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షలపల్లకిల్లో పయనిస్తుండగా రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.

## ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగా చూస్తున్న పార్టీలు

### అఖిల భారత ముదిరాజ్ మహాసభ మండిపాటు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ముది రాజ్ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి తప్ప తమ సామాజిక వర్గానికి చేసిన మేలంటూ ఏమీ లేదని అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు గూడల వెంకటాచలం ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జనాభాలో అత్యధికంగా ఉంటూ బిసిల జనాభాలో నాల్గవ స్థానంలో ఉన్న ముదిరాజ్‌లకు ఏ రాజకీయపార్టీ నుండి ఆదరణ లభించడంలేదని వాపోయారు. ముదిరాజ్‌లు విద్యపరంగా,ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా వెనుకబడిఉన్నారన్నారు. జిల్లాలోని సత్యవేడు నియోజక వర్గం లో 45వేల జనాభా ఉన్నా,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అది ఎస్సీ రిజర్వ్‌గానే ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం అతి తక్కువ జనాభా కలిగిన కొన్ని బిసివర్గాలకు ఎమ్మెల్సీలు,నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 29లక్షలు ఉన్న ముదిరాజ్‌లకు ఏ పదవి ఇచ్చి మా జాతి గౌరవాన్ని కాపాడారో ఇప్పుడున్న ప్రధాన రాజకీ పార్టీలు చెప్పాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తమను ఏ పార్టీ గౌరవిస్తుందో వారికేపూర్తి సహకారమన్నారు.


# కమనీయం గౌరీ శంకరుల కల్యాణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇఒ వి కె సాగర్‌బాబుకు గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా మంగళవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్య ధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమీషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది. అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా రెవెన్యూ,పోలీసు, దేవదాయశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. మంగళవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా కనబడలేదనే చెప్పాలి. వివాహాలు చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు.

**కల్యాణం ఇలా సాగింది:** కైలాసనాధుని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల పీట ముడి స్వామి అమ్మవార్ల కళ్యాణానికి వచ్చే జనం తగ్గారు. అయినా స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబరపడుతుంటారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకారమండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాధుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లుగొల్పునట్లు,ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు. పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఆదివారం అర్థరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహాణాధికారి వి కె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు. ముందుస్వామి వారిని పట్టణంలోని నెహ్రూవీధి వద్దకుచేర్చి తరువాత అమ్మవారి పురప్రదర్శన ప్రారంభమైంది. ముందు మేళ తాళాలు, మంగళవాయిద్యాలు కోలాటాలు గెరిగెనృత్యాలు, పంచవాయిద్యాలు, బుట్టబొమ్మల నాట్యాలు, మయూరాల ఆటలు, కీలుగుర్రాల,లంబాడ నృత్యాలు ఒక్కటేమిటే ప్రతి ఒక్కటీ ప్రత్యేకంగా కళ్యాణ మండపం వద్దకు సాగించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, అంబారి వాహనంపై అశీనుడైప వరుడు శ్రీకాళహస్తీశ్వరుడు, సింహవాహనంపై ఆశీనురాలైప వదువు జ్ఞాన ప్రసూనాంబ దేవిల ముస్తాబు చూడటానికి వేయి కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదేమో. నాటి రాజులు అందించిన ఏడు వారాల నగలతో అలంకార గురుకుల్ రాజేష్ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా పరిచారకులు వింజామరలు వీస్తుండగా రాజసంగా గరళకంఠుడు కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు.

**చండికేశ్వరుని రాయభారం ఆకర్షణీయం:** స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగే పెండ్లిమండపం వద్ద కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసారు. సంప్రదాయబద్ధంగా మామిడి తోరణాల, అరటి చెట్లు కట్టారు. వేదిక వద్ద హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామి వారి అంబారి వాహనాన్నివివాహ వేదికలో నిలిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. చండికేశ్వరుడుగా ఆలయ పూజారి చంటి వ్యవహారించారు. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహ మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

**మూడున్నర గంటలకు మాంగల్యధారణ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణంలో మాంగల్యధారణ ఘడియలు వేకువజాము ఖరారు చేసారు. ఈ మేరకు శాస్త్రోక్తంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధానార్చకులు వరదా గురుకుల్ అమ్మవారి పల్లకిపై డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ స్వామి పల్లకిపై ఉంటూ స్వామి వారు అందించిన మాంగల్యాన్ని అమ్మవారి మెడలో ధరింపజేసే కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కైకాల వారి సంఘం, తమిళనాడులోని తిరవళ్ళూరు జిల్లాలోని కొళవెళత్తూరుకు చెందిన సెంగుందర్ సంఘానికి చెందిన వారు,ఆలయ కార్యనిర్వహాణాధికారి వి కె సాగర్‌బాబు దంపతులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా మంత్రి ఆర్‌కె రోజా బిజెపికి చెందిననాయకులు ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ,రాజేశ్వరి ఇన్సెపెక్టర్ రఘునాధరెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంగరంగవైభంగా సాగింది. ఈసందర్భంగా డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ తిమ్మయ్య వారి సిబ్బంది బందోబస్తుతో పాటు బాల్యవివాహాల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.



వార్త


మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

-కార్లైల్

# ఐరాస ప్రక్షాళనే విశ్వశాంతికి మార్గం!

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం అకస్మాత్తుగా ఉక్రెయిన్‌లో ప్రత్యక్షమయ్యారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి ఆరంభించి దాదాపు యేడాది కావస్తున్న ఈతరుణంలో సంఘీభావం సంకేతాలు ఇచ్చేందుకే జోబైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నట్టు చెప్తున్నారు. కీలకమైన యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌లో పర్యటించడం వెనుక ఆ దేశానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఐక్యంగా ఉంచడం కోసం ఈ పర్యటన ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో రెండువైపుల నుంచి యుద్ధం తీవ్రం అవుతున్న అంచనాలు వెలువడుతున్నాయి. గత యేడాదిగా సాగుతున్న ఈ పోరును అత్యంత కిరాతకం, అన్యాయమైన యుద్ధంగా అభివర్ణించారు. అమెరికా ఉక్రెయిన్‌తో కలిసి ఉందని ప్రకటిస్తూ హోవిట్జర్ షెల్స్ యాంటీ ట్యాంకు మిసైల్స్ ఎయిర్ సర్వైలెన్స్ రాడార్లు తదితర యుద్ధసామాగ్రితోసహా 50 మిలియన్ డాలర్ల అదనపు సహాయాన్ని కూడా ప్రకటించారు. తమకు చేసిన వాగ్దానాల మేరకు ఆయుధాలను అందించాలని జెలెన్‌స్కీ మిత్రపక్షాలను కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా యుద్ధ విమానాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉక్రెయిన్‌కు త్వరగా ఫిరంగిగుళ్లను అందించేందుకు యూరోపియన్ యూనియన్ మార్గాలను అన్వేషించాలని ఈయూ దౌత్యాధికారులు కోరారు. ఇందులో ఏమాత్రం లోపం జరిగినా ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిపాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తం మీద ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన యుద్ధమేఘాలను మరింత కమ్ముకునేలా చేస్తాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇంత జరుగుతున్నా విశ్వశాంతికోసమే ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితి యుద్ధనివారణ విషయంలో పటిష్టమైన చర్యలు,చొరవ చూపలేకపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడేకాదు ఎన్నో విషయాల్లో ఐక్యరాజ్యసమితి తన నిస్సహాయతను వ్యక్తం చేస్తూ మౌనంగా ఉండిపోవడం పట్ల అసలు ఐరాస లక్ష్యానికి దూరమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. భారత సరిహద్దులను పలుప్రాంతాలను చైనా ఆక్రమించినప్పుడు ఐక్యరాజ్యసమితి మౌనం వహించిందనే చెప్పొచ్చు. అఫ్ఘాన్ పరిణామాలు, కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ దుశ్చర్యల గురించి స్పష్టంగా తెలిసినా మౌనంగానే ఉండాల్సివస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వీటో అధికారం కలిగిన దేశాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం వివిధ సందర్భాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న దేశాలకు తమ మద్దతును అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రోహింగుల సమస్యకు మద్దతు ఉన్నా పరిష్కరించడంలో ఐరాస వైఫల్యాన్ని చైనా, రష్యా, మయన్మార్ మద్దతు ఇవ్వడమే కారణమనేది జగమెరిగిన సత్యం. ప్రపంచ శాంతే లక్ష్యంగా ఆవిర్భవించిన ఐరాస క్రమేణా అందుకు దూరమవుతున్నదేమోననిపిస్తున్నది. రెండోప్రపంచ యుద్ధ సమయంలో ఐరోపాపై జర్మనీ దాడిని నిరసిస్తూ అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటన్ ప్రధాని చర్చిల్ సంయుక్తంగా 1941లో అట్లాంటిక్ చార్టర్‌ను ప్రకటించారు. ఐరాస పునాదికి ఇది మొదటి అడుగుగా చెప్పొచ్చు. 1945జూన్26న యాభై దేశాల ప్రతినిధులు అగ్రరాజ్యంలోని శాన్‌ఫ్రాన్సిస్కో ఐరాస్ చార్టర్‌పై సంతకాలు చేశారు. ఎట్టకేలకు 1945 అక్టోబరు 24న న్యూయార్క్‌లో ఐరాస ఆరంభమైంది. అంతర్జాతీయ శాంతి, యుద్ధనివారణ వంటి సిద్ధాంతాలతో ఈసంస్థ ఆవిర్భవించింది. ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఏమేరకు లక్ష్యాన్ని సాధించిందంటే ఆలోచించాల్సిందే. ఐరాసలో మొత్తం 193 సభ్యదేశాలున్నాయి. భద్రతామండలిలో ఐదుశాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్యదేశాలకు చోటుకల్పించారు. రెండో ప్రపంచ యుద్ధం విజేతలు అయిన అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, రష్యా, ఫ్రాన్స్‌లతోపాటు చైనాకు సైతం భద్రతా మండలిలో వీటో అధికారం కల్పించారు. ఈ అధికారాలను ఉపయోగించుకొని ఆ ఐదుదేశాలు ఐరాస రూపొందించిన బిల్లునుకానీ, తీర్మానాన్ని కానీ చెల్లకుండా చేయగలుగుతున్నాయి. సైనిక బలగాలను పంపడానికి, వివిధ దేశాలపై ఆంక్షలు విధించడానికి ఈవీటో అధికారం ఉపయోగపడుతుందనేది ఎన్నోసార్లు రుజువు అయింది. శాంతిభద్రతలు పరిరక్షించడమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఐరాసకు ఈ వీటో అధికారం ఆటంకంగా తయారైంది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఎన్నో సంక్షోభాలను శాంతి యుత మార్గాల ద్వారా పరిష్కరించడానికి ఐరాస ఎన్నోసార్లు ప్రయత్నం చేసింది. కానీ వాటి అమలుకోసం భద్రతామండలి సకాలంలో చర్యలు తీసుకోవడానికి నిరాకరించడంతో ఫలితం లేకుండాపోయింది. వీటో అధికారం కలిగిన దేశాలు తమతమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయి. రష్యా అత్యధికంగా వీటో అధికారాన్ని ఇప్పటివరకు ఉపయోగించుకున్నది. ఆ తర్వాత స్థానంలో అమెరికా నిలుస్తుండగా ఇటీవల కాలంలో చైనా కూడా ఎక్కువగానే ఉపయోగించుకుంటున్నది. ప్రస్తుతం ప్రపంచాన్నే దిగ్భ్రాంతికి గురి చేస్తూ ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న బాంబుల వర్షాన్ని నిలువరించలేకపోతున్నది. అలాగే అమెరికా పూర్తి మద్దతు ఉండడం వల్ల పాలస్తీనా భూభాగంపై సాగుతున్న ఇజ్రాయిల్ దాడులను భద్రతామండలి నివారించలేకపోతున్నది. ఆనాడు పరిస్థితులకు అవసరాలను దృష్టిలోఉంచుకొని ఏర్పాటు చేసిన ఐరాసాను ప్రక్షాళన చేయాల్సిన తరుణమిది. అప్పుడే విశ్వశాంతి పరిరక్షణకు ఐరాస అడుగులు వేస్తుంది. లక్ష్యానికి చేరువవుతుంది.

“ రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.




ఆస్కార్ అమెరింగర్

“ మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.



జిడ్డు కృష్ణమూర్తి

## ప్రజావాక్కు



### ఆగని రుణయాప్‌ల వేధింపులు

మనిషి జీవితంలో డబ్బుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అది అవసరాన్ని బట్టి ఎంతటివారినైనా మార్చేస్తుంది. పేద,మధ్య తరగతి ప్రజలు ఆర్థికత్వం, స్వల్పకాలిక అవసరాలకు అప్పులను రుణయాప్‌ల ద్వారా తీసుకుంటున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించినా వాళ్ళని ఆ సంస్థలు వేధింపులు తగ్గడంలేదు. వాటివలయాలలో చిక్కుకొని మరింత పెరుగుతున్నాయి. యాప్‌ల ఉచ్చులో చిక్కుకొని సామాన్యులు, యువత ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తీసుకున్న డబ్బుకు వడ్డీతో సహా చెల్లించినా మరింత మొత్తం చెల్లించాలని బెదిరిస్తుండటంతో మానసికఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆరువేల రుణానికి 60వేలు చెల్లించినా ఆగని వేధింపులు తాళలేక ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన భూక్య అశోక్ అనే ఇరవై ఏళ్ల యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం విచారకరం. ప్రభుత్వం స్పందించి తాజా ఘటనలో ఆన్‌లైన్ యాప్‌ల వేధింపులు నిరోధించాలి.

-తలారి గణేష్, వెలంకి, యాదాద్రిజిల్లా

### మళ్లీ రాజధాని రచ్చ మొదలైంది

మళ్లీ రాష్ట్రంలో రాజధాని రగడమొదలైంది. ఈ సమస్య కోర్టులో ఉండగానే మంత్రులు తలా ఒకరకంగా రాజధానిపై ప్రకటనలు చేస్తున్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ మేత కోసంఅన్నట్టు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. గత ప్రభుత్వహయాంలో రాజధాని ఏర్పాటు విషయంలో ఆక్రమాలు జరిగాయి. కనుక రాజధానిని ఎక్కడో రాష్ట్రానికి మారుమూలన ఉన్న విశాఖపట్నంలో పెడతామంటే కుదరదు. ఆక్రమాలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలి. కానీ రాజధానిని మార్చడం సరైనది కాదు. ప్రజలను అయోమయానికి గురిచేయడం తగదు. రాజధాని విషయంలో ప్రభుత్వ నిర్ణయం దుర్మార్గంగా ఉంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### సముచిత నిర్ణయం!

రాష్ట్రంలో పాలకపక్ష తీరోగమన, నిరంకుశ విధానాలకు అద్దు కట్ట వేయాలన్న లక్ష్యంతో ఏ పార్టీతో ఆవిర్భవించిన ఉన్న పెండ్యాలు నాయకత్వంలో పనిచేయడానికి సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ నిర్ణయంతీసుకోవడం తప్పనిసరి. అభ్యసించదగిన పరిణామం. ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడప్రశ్నార్థకం అయిన ప్రస్తుత పరిస్థితుల్లోరాష్ట్రంలోని ప్రజాస్వామ్య,మౌలికశక్తుల్ని తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి రాష్ట్ర శ్రేయస్సు కోసం ఐక్యం కావాలి. ఐదుకుసానుకూలంగా ప్రతికక్షకూ ముందుకు రావాలి. సర్వజనుల ధోరణితో లక్ష్య సాధనకు కృషి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెదిరింపులు సరికాదు!

రాష్ట్రంలో అధికారపార్టీఎమ్మెల్యేలు, మంత్రులు ఇటీవల కాలంలో వలంటీర్లను బెదిరిస్తూ మాట్లాడుతున్నారు. ప్రజలు కట్టే పన్నుల తో వారికి వేతనాలు ఇస్తున్నారు. వారు అందుకు తగిన సేవలు అందిస్తున్నారు. అధికార పార్టీకి పనిచేయమని, అధికార పార్టీకి మద్దతుగా లేని వారిని గుర్తించి నయానో భయానో వారిని దారికి తీసుకురావాలని హుకుం జారీ చేయడం సిగ్గుచేటు. ప్రజలకు మేలు చేసే వారే ఓట్లు వేస్తారు. ఇందుకు వలంటీర్ల ద్వారా బెదిరింపులు దిగడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఎన్నికల నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి పార్టీ టికెట్ ఇస్తుందో, ఎవరు జైలుకు పోతారో తెలియదు. వలంటీర్లు కట్టుబానిసలు కాదు. వారికి ఆత్మాభిమానం ఉంది. తగిన సమయంలో బుద్ధి చెప్తారు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### ప్రభుత్వ స్థలాల కబ్జా!

పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటారు. అయితే కొందరు ఆక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించేస్తుంటే చూసీ చూడనట్టు వ్యవహరించడం అధికారులకు అనవాయితీగా మారింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. అధికారుల అండ, పాలకుల దండ ఉంటే చాలు ఆక్రమణకు కాదేదీ అనర్హం అన్నట్టుగా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేకుండాపోయింది. శివారు ప్రాంతాలు ఇప్పుడు ఆక్రమాలకు నెలవుగా మారుతున్నాయి. వీటిని కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించి అందులో ప్రభుత్వరంగసంస్థలైన స్కూలు, పార్కు లు, ప్రార్థనా మందిరాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ధాన్యం రైతులను ఆదుకోవాలి!

రాష్ట్రవ్యాప్తంగా ఇంకా రైతుల వద్ద 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరో నెలరోజులో దాళ్వాధాన్యం సిద్ధం మొదలవుతాయి. మిల్లర్లఆక్రమాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడంతో చాలా ప్రాంతాల్లో రైతులు ధాన్యాన్ని సాగు చేపట్టకుండానే పొలాలను బీడు పెట్టారు. ఇందువలన వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోవడం, ప్రభుత్వం పరోక్షంగానిరుద్యోగాన్ని కోల్పోతున్నారు. పాలకుల అనుభవరాహిత్యం రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బతీసింది.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# శ్రీభాగ్ ఒప్పందంలో రాజధాని ప్రస్తావన లేదు!

**నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధానిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవుతుంది. అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ విశాఖపట్నం ఏకైక రాజధానిగా ఉంటుందనడమే కాకుండా శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం ఆంధ్రరాజధానిగా నిర్ణయించారని వ్యాఖ్యానం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ప్రస్తావన వస్తే ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీభాగ్ ఒప్పందమే. అయితే నిజానికి శ్రీభాగ్ ఒప్పందంలో ప్రధానంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన అంశంపైనే చర్చ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరడంలో ఆంధ్రప్రాంత నాయకుల విభేధాలు తలెత్తకూడదనే లక్ష్యం 1937 నవంబరు 16వ తేదీన ఇరు ప్రాంతాల నాయకులు ఆంధ్రపత్రిక స్థాపకులు కాశీనాథుని నాగేశ్వరరావు ఇంట్లో సమావేశమయ్యారు. కాశీనాథుని నాగేశ్వరరావు భవనం పేరు శ్రీభాగ్. మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకు సంబంధించి రాయలసీమ తీరప్రాంత జిల్లాలతో సహకరించాలంటే నెరవేర్చాల్సిన షరతులపై వీరు చర్చించారు. ఈ సమావేశంలో ఆనాటి ప్రముఖ నాయకులు కోటిరెడ్డి (కడప), కల్లూరు సుబ్బారావు (అనంతపురం), ఎల్. సుబ్బిరామిరెడ్డి (నెల్లూరు), కొండా వెంకటప్పయ్య (గుంటూరు), పట్టాభి సీతారామయ్య (మచిలీపట్నం), సీతారామిరెడ్డి (కర్నూలు), వెంకటప్పనాయుడు (నెల్లూరు) తదితరులు చర్చలో పాల్గొని ఒక ఒప్పందానికి వచ్చారు. దీనిని శ్రీభాగ్ ఒప్పందం అంటారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం, ఆ తర్వాత ఆంధ్ర ప్రాంతంలో చెలరేగిన అలజడి నేపథ్యంలో నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్పందించి 1952 డిసెంబరు 19వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. కొత్త రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు విషయమై సాంకేతిక అంశాలను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం నాడు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కె.ఎన్.వాంఛూను నియమించింది. ప్రధాన మంత్రి ప్రకటన అనంతరం మాత్రమే రాజధాని నగరం గురించిన వార్తలు వెలువడ్డాయి. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మొదట రాజధానిగా విజయవాడనే నిర్ణయించారు. కాని, రాజధాని విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఒక సామాజికవర్గం ప్రాబల్యం పెరగడమేకాకుండా వారు ఆర్థికంగా స్థిరపడతారనే కారణంగా రాయలసీమలో ప్రబలంగా ఉన్న మరో సామాజికవర్గానికి చెందిన కొంతమంది ఆనాటి నాయకులు రాయలసీమలో రాజధాని ఏర్పాటు చేయాలని పట్టుపట్టారు. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముందుగా నిర్ణయించినట్లుగా విజయవాడ కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయడంలో వివిధ రాజకీయ కారణాలతోపాటు సామాజిక వర్గాల రాజకీయపోరు కూడా ఉందని నాడు ఆంధ్రపత్రికతోపాటు పలు పత్రికల్లో వార్తాకథనాలు వచ్చాయి. కారణాలు ఏమైనా ఆది నుంచి రాయలసీమ నేతలకు విజయవాడ పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మద్రాసు నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా రాజధాని ఎంపిక నిమిత్తం చేసిన సర్కారియా కమిషన్ కూడా విజయవాడ పేరును రాజధానిగా సూచన చేసింది. కాని రాయలసీమ నేతలు విజయవాడ రాజధానిగా చేయడానికి ఏమాత్రం అంగీకరించకపోగా రాజధానిగా కర్నూలు పట్టణం పేరునుముందుకు తెచ్చారు. చివరకు రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై నాటి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో ఓటింగ్ వరకు వచ్చింది. 1953 జులై 24న అసెంబ్లీలో విభజన చట్టానికి వివిధ పార్టీలు సవరణలు ప్రతిపాదించాయి. ఈ సవరణల్లో ప్రధానమైన అంశం రాజధాని మార్పునకు సంబంధించినదే. మద్రాసు అసెంబ్లీలోని తెలుగు శాసన





సభ్యుల వరకే ఓటింగులో పాల్గొనాలని సంజీవరెడ్డి చెప్పారు. అన్ని పార్టీలూ అదేమాటకు కట్టుబడి ఉండాలని ఉద్ఘాటించాయి. ఆనాటి మద్రాసు రాష్ట్రంలో తెలుగు శాసనసభ్యులు మొత్తం 138 మంది. గౌతులచ్చన్న తిరుపతి రాజధానిగా ప్రతిపాదించగా ఆయన సవరణకు అనుకూలంగా కేవలం 13మంది సభ్యులు మాత్రమే ఓటేయడంతో అది వీగిపోయింది. ఉత్తరాంధ్ర, సాలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కూనిశెట్టి వెంకటనారాయణ దొర కర్నూలు బదులు విశాఖ పట్టణాన్ని రాజధాని చేయాలని ప్రతిపాదించగా ఆ సవరణకు అనుకూలంగా 16ఓట్లు మాత్రమే వచ్చాయి. అదీ వీగిపోయినట్టు ప్రకటించారు. ఇక తరిమెల నాగిరెడ్డి విజయవాడ పేరును ప్రతిపాదించారు. వావిలాల గోపాలకృష్ణయ్య విజయవాడ, గుంటూరుల మధ్య రాజధాని ఉండాలని ప్రతిపాదించారు. చర్చ తర్వాత తరిమెల నాగిరెడ్డి తన ప్రతిపాదనను విరమించుకుని, వావిలాల ప్రతిపాదనకు మద్దతు ప్రకటించారు. వావిలాల ప్రతిపాదనపై ఓటింగ్ జరిగింది. వావిలాల సవరణకు అనుకూలంగా 62 మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా 63మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా చేసినవారిలో ఐదుగురు ఆంధ్రేతర ఎమ్మెల్యేలు ఉన్నారు. చెన్నపురికి చెందిన ఆంథోనీ పిళ్లై, హూసూరుకు చెందిన మునిరెడ్డి, విలాత్తిక్కులంకు చెందిన శల్లాదొరై, కేరళ ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు అనాలోచితంగానో, ఉద్దేశపూర్వకంగానో ఓటింగులో పాల్గొన్నారు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ వారు. ఒకరు సోషలిస్టు. ఒకరు ముస్లింలీగ్కు చెందినవారు. వారి ఓట్లను పరిగణనలోకి తీసుకోరాదని అన్ని పక్షాల నాయకులూ కోరారు. నిబంధనల ప్రకారం కేవలం ఆంధ్రప్రాంత సభ్యులు మాత్రమే ఓటింగులో పాల్గొనాల్సి ఉంది. అందువల్ల ఈ అయిదుగురు ఓట్లు మినహాయిస్తే వావిలాల ప్రతిపాదన విజయం సాధించిందని ప్రకటించాలి. కానీ స్పీకర్ వీరి వాదనలు పట్టించుకోకుండా వావిలాల సవరణ వీగిపోయినట్టుగా ప్రకటించారు. నాటి కమ్యూనిస్టు ఎమ్మెల్యే తరిమెల నాగిరెడ్డి, ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. వావిలాల సవరణకు ఓటేసిన వారిలో ఆంధ్ర నాయకులున్నారు. రాయలసీమ నాయకులున్నారు. ఉత్తరాంధ్ర వారూ ఉన్నారు. అర్హత లేని సభ్యుల ఓట్లను పరిగణనలోకి తీసుకుని నాటి మద్రాసు రాష్ట్రఅసెంబ్లీలో ఒక ఓటు తేడాతో రాజధాని విజయవాడ నుంచి కర్నూలుకు తరలివెళ్లింది అంటూ నాటి పత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి. తరిమెల నాగిరెడ్డి తదితర సభ్యులు రాజధాని విషయంలో ఉద్యమించాలని నిర్ణయించిన స్థితిలో నాటి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కోస్తానేతలను ఢిల్లీ పిలిపించి 'రాజధాని కోసం అంతగా పట్టుపట్టవద్దని' త్వరలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరుగుతుంది. అప్పుడు హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్రరాష్ట్రాన్ని విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది అని వివరించి, సమస్య జటిలం కాకుండా చూశారు. ఆయన చెప్పినట్లుగా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశాబ్దంపాటు సవ్యంగానే కొనసాగినప్పటికీ ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ వాదన ముందుకు వచ్చింది. ప్రత్యేక తెలంగాణ కోరుతూ 1969లో ఒక ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర కావాలంటూ 1972లో మరో ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమాలు సర్దుమణిగినా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోవడంతో మరల నూతన ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రాజధాని ఎంపిక విషయంలో రకరకాల ప్రచారాలు జరిగినప్పటికీ నూతన రాష్ట్రానికి విజయవాడ- గుంటూరు నగరాలమధ్యలో అమరావతి పేరిట రాజధాని ఏర్పాటుచేస్తున్నట్టు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధానిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవుతుంది. అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది. ●

# కొవిడ్ తర్వాత విద్యావ్యవస్థలో కొత్త సవాళ్లు

పి.శ్రీలక్ష్మి

కరోనా మహమ్మారి ప్రభావం ముగిసింది. కానీ అందుకు సంబంధించిన ప్రభావం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రపంచ దేశాల్లోని పాఠశాల విద్యపై దాని ప్రభావం మరింతగా కనిపిస్తోంది. ఇది పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల్లో సున్నితత్వం, క్రమశిక్షణ లేకపోవడమే కాకుండా హింసాత్మక ప్రవర్తన కూడా పెరిగింది. తల్లిదండ్రులు ఈ మార్పు గురించి తెలుసుకుని ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యలో నెలకొన్న ఈ స్తబ్దత ప్రభుత్వం, రాజకీయ నాయకులు మేల్కొవడానికి కారణం కావాలి. కానీ ఇది జరగడం లేదు. మీరా లెవిన్సన్, గత సంవత్సరం అట్లాంటిక్‌లో ప్రచురించిన వారి వ్యాసంలో ఇలా రాశారు.'కరోనా వైరస్ ఇప్పటి వరకు అమెరికన్ విద్యాచరిత్రలో అతిపెద్ద అంతరాయం కలిగించింది' అమెరికా ప్రజలపై కొవిడ్ పట్టు సడలించినా కానీ పాఠశాల విద్యసాధారణ స్థితికి రాలేదు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రవర్తనలో మరిన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. పాఠశాలల్లో హాజరు నమోదు తగ్గుదల ఇందుకు నిదర్శనం. కొవిడ్‌కిముందు మొత్తం విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లలో 11 లక్షల మేరతగ్గాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరని ఈ పిల్లల్లో 26 శాతం మంది ఇంటి విద్యను ఇష్టపడుతుండగా, 14 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చేరారని ఒక పరిశోధనలో తేలింది. మిగిలిన 34 శాతం మంది పిల్లలను గుర్తించడం కష్టంగా మారింది. వారిలో చాలామంది బడి మానేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో జననాల రేటు తగ్గడంవల్ల పాఠశాలల్లో నమోదు కూడా తగ్గిపోతుందని, ఆ నిష్పత్తిలో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా తగ్గిపోతాయని అమెరికా విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది విద్యారంగంలో పతనానికి దారితీస్తుంది. 1970 సంవత్సరంలో నేషనల్ అసెస్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రెస్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఆ స్కోర్ పెరిగింది. అయితే గణితంలో బాగా స్కోర్ చేసిన తొమ్మిదేళ్ల పిల్లలకు, మహమ్మారి వారి అవకాశాలను దెబ్బతీసిందని, విద్యానైపుణ్యాల క్షీణత దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉంటుందని, గణిత నైపుణ్యాలను కోల్పోవడం వల్లనే పిల్లల భవిష్యత్తు, ఆదాయం తొమ్మిది ట్రిలియన్ డాలర్లు తగ్గిపోతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ కారణంగా పాఠశాల విద్యార్థుల్లో గైర్హాజరు ధోరణి పెరిగింది. కొవిడ్ సమయంలో పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదు. ఒక అంచనా ప్రకారం 2021-22 అకడమిక్ సెషన్‌లో 16 కోట్ల మంది విద్యార్థులు చాలాకాలం పాటు పాఠశాలలకు గైర్హాజరయ్యారు. ఆ సమయంలో న్యూయార్క్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 41 శాతం మంది విద్యార్థులు దీర్ఘకాలికంగా గైర్హాజరైనట్లు గుర్తించారు. ఇది క్రమశిక్షణలో సమస్యలను కూడా పెంచింది. 80శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలు మహమ్మారి కారణంగా విద్యార్థుల ప్రవర్తన అధ్వాన్నంగా మారిందని, వారిలో సున్నితత్వం తగ్గిందని గుర్తించారు. కొవిడ్ అసమానతలను కూడా పెంచింది. రాబిన్ లేక్, ట్రావిస్ పిల్లో బ్రూకింగ్ ఇన్స్టిట్యూట్ కథనంలో రాసినట్లుగా 'అమెరికన్ల విద్యార్థుల సంఖ్య పెంచారు. దీనిలో ఎక్కువ, తక్కువ స్కోరింగ్ చేసే విద్యార్థుల మధ్య అంతరం చాలా పెరిగింది. పాఠశాల విద్యార్థుల్లో వచ్చిన ఈ మార్పులను తల్లిదండ్రులు తెలుసుకుని, తదనుగుణంగా తమ ఆలోచనలను సర్దుబాటు చేసుకున్నారు. అమెరికా చరిత్రలో విద్య విషయానికి వస్తే అమెరికన్ ఓటర్లు డెమొక్రాట్‌లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. కానీ నేట్ మల్కాస్ నేషనల్ అఫైర్స్‌లో 2022 సంవత్సరం నుండి అమెరికన్ ఓటర్లు విద్యా విషయాలలో డెమొక్రాట్‌ల వలె రిపబ్లికన్‌లను విశ్వసించడం ప్రారంభించారనిరాశారు. అంటే ప్రస్తుత విద్యాపరిస్థితి తల్లిదండ్రులను పునరాలోచనలో పడేలా చేసింది. కానీ రాజకీయ నాయకత్వం మాత్రం దాని గురించి ఆలోచించకపోవడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అటువంటి పరిస్థితిలో పాఠశాల విద్య అమెరికాలో అత్యంత సమస్యగా మారింది. దానిని తిరిగి చక్కదిద్దడానికి అధ్యక్షుడు బిడెన్ ఒక ప్రణాళికను ప్రకటించాల్సి ఉంది. కానీ ఇలాంటిదేమీ జరగలేదు. బిడెన్ తన స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగంలో అలాంటిదేమీ చెప్పలేదు. పాఠశాల విద్యాసంస్కరణల విషయంలోనూ రిపబ్లికన్ పార్టీ జాతి ఆధిపత్యం గురించి మాట్లాడుతుంది. పాఠశాల విద్యలో ఈ స్తబ్దత అమెరికా రాజకీయాలకు ఆందోళన కలిగించే సమయం. అందరికీ ఛార్టర్లు, వోచర్లు, బాత్‌రూమ్‌లు వంటి కొట్టుమిట్టాడుతున్న సమస్యల గురించి చర్చించే బదులు దేశంలో విద్యారంగాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో ఆలోచిద్దాం అని నాయకులు నిలబడి చెప్పడం అవసరం. ఒక సర్వేలో 40శాతం కంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు కనీసం వారానికి ఒక రోజు ఇంటిలో నేర్చుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఆలోచన వస్తేపాఠశాల పాఠ్యాంశాలను మార్చాల్సి ఉంటుంది. పాఠశాలలో విద్యార్థులకు ఒక గంటపాటు ఒక సబ్జెక్టు మాత్రమే బోధించే బదులు వారికి నచ్చిన సబ్జెక్టును చదవమని కొందరు ఈ దిశగా ఆలోచిస్తున్నారు. కొన్ని పాఠశాలలు చిన్న చిన్న గ్రూపులుగా విభజించి మొత్తం తరగతికి బదులు చిన్న తరగతిలో ఒక పిల్లవాడికి బోధించే ప్రయోగాలు చేస్తున్నాయి. ●

# రిజర్వేషన్ల అమలులో వ్యత్యాసమెందుకు?

కె.శ్రవణకుమార్

భారతదేశంలో కులాల ప్రస్తావన ఈనాటిది కాదు. కులం వేర్లు బలంగా నాటుకుపోయిన సమాజం మనది. నేడు దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కులం పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. దేశ జనాభాలో సగానికి పైగా జనాభా కులం ఆధారంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయబడ్డారు. తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నారు. అట్టి ప్రజానీకానికి స్వాంతన చేకూర్చే ఉద్దేశంతో రిజర్వేషన్స్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చారు నాటి నాయకులు. అందులో భాగంగానే మొదట షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు రిజర్వేషన్స్ కల్పించారు. తర్వాత కాలంలో వెనుకబడిన తరగతులకు, తాజాగా అగ్రకుల పేదలకు రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. అంతా బాగానే ఉన్నప్పటికీ తాజాగా చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టం 2019 ద్వారా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం చర్చనీయాంశం అయింది. దేశ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తున్నప్పుడు దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు మాత్రం 27శాతం రిజర్వేషన్స్ అమలు చేయడం అత్యంత శోచనీయం. ఇది తీవ్రంగా విభేదించాల్సిన అంశం. జనాభా దామాషా ప్రకారం బిసిలకు 56 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ ప్రభుత్వాలు బిసిలను నిర్లక్ష్యం చేస్తూ ఆర్థికంగా, రాజకీయంగా వివక్షకు గురి చేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం జరగాల్సిన జనాభా లెక్కల ప్రక్రియ కులాల ఆధారంగా జరగాలని వెనుకబడిన వర్గాలలో బుద్ధిజీవులడిమాండ్. ముఖ్యంగా బిసిలు అనే పేరుతో వ్యవహరిస్తున్న బ్యాక్వర్డ్ క్లాసెస్‌లో ఎన్ని రకాల కులాలున్నాయి? ఒక్కో కులంలో ఎంత జనాభా ఉంది? అసలు వారి స్థితిగతులు ఎలాఉన్నాయి? వారికి అందాల్సిన అవకాశాలు అందుతున్నాయా? లేదా? ప్రభుత్వాల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి ఏవిధంగా లబ్ధి చేకూరుస్తున్నాయి. వారి జీవన స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయి! విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు అందుతున్నాయా లేదా అనే అంశాలు కేవలం బిసి జనగణన ద్వారా మాత్రమే సంక్షిప్తంగా తెలుసుకునే వీలుంటుంది. కావున ప్రభుత్వాలు బిసిల గణన





డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని ఈసారి జరగబోయే జనాభా లెక్కలను కుల ఆధారితంగా జరపాలి. బీహార్ లాంటి రాష్ట్రాలు అన్ని వర్గాలలోని పేద ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు శాస్త్రీయ పద్ధతిలో అర్హత కలిగిన వారికి అందాలనే ఉద్దేశంతో కులాల వారీగా జనగణన ప్రారంభించింది. దీని ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజల జీవన స్థితిగతులు తెలుసుకొని వారిని మరింత వృద్ధిలోకి తీసుకురావాలనేది నితీష్ ప్రభుత్వం ఆలోచన. దేశంలో చివరిగా 1931లో కులాల వారీగా జనగణన జరిగింది. ఆ లెక్కలనే స్వాతంత్ర్యానంతరం ప్రజల సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు ఉపయోగించాయి. 1979లో జనతా ప్రభుత్వం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారి జీవన స్థితిగతులను తెలుసుకునేందుకు బిందేశ్వరి ప్రసాద్ మండల్ నేతృత్వంలో ఒక కమిషన్ నియమించింది. 1980లో ఈ కమిషన్ నివేదిక సమర్పించింది. దానిలో దేశంలో వెనుకబడిన వర్గాలప్రజలు 52 శాతంగా పేర్కొంది. వారి జీవనస్థితిగతులు మారేందుకు ఆ వర్గాల ప్రజలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగ అవకాశాలలో 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా పేర్కొంది. కానీఆనాటి రాజకీయ అస్థిరత కారణంగా ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక కార్యరూపం దాల్చలేదు. 1992లో బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ పరంగా 27 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. జనాభా దామాషా ప్రకారం బిసిలకు దక్కాల్సిన అవకాశాలు ప్రభుత్వాలు కల్పించాలి. బిసి కులగణన జరిపి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలి. ఇప్పటికీ బిసిలు వెనుకబడిన వర్గాలుగానే మిగిలిపోవడానికి కారణం ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం. బిసిల జీవనస్థితిగతులకు సంబంధించిన సమాచారం అసంపూర్ణంగా ఉంది. కాబట్టి బిసిల లెక్కలు తేలాలి. అవకాశాలలో వారివాటా వారికివ్వాలి. ఇప్పటికే కేంద్రంలోని ప్రభుత్వాల జాప్యం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు బిసిలు. బిసి కులగణన ఆలస్యం అయ్యే కొద్దీ వెనుక బడిన వర్గాల నుండి తీవ్రఆగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు దేశ ఆర్థికరంగానికి వారి కులవృత్తుల ద్వారావెన్నుదన్నుగా ఉన్నారు. అలాంటి ప్రజలను నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవసానంగా వచ్చే పరిస్థితులు తీవ్రంగాఉంటాయి. దేశ జనాభా లో 56 శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్స్ అంటే 10శాతం ఉన్న అగ్రకుల పేదలకు మాత్రం 10శాతంరిజర్వేషన్స్ ఏ విధంగా సమర్థనీయమో అందరూఆలోచించాలి. ముఖ్యంగా బిసిలు ఈ విషయంలో పోరాటం తీవ్రతరంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త

# గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** : ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే వైఎస్సార్‌సీపీ అని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పని చేస్తుందని, సుశితులైన సైన్యం ఇందుకు సమర్థవంతంగా పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి

**- కన్వీనర్లు పార్టీని సమన్వయం చేసుకోవాలి**
**- గృహసారథులు బాధ్యతగా పని చేయండి: అంబటి**



అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులను, నాయకులను, పార్టీని గృహసర్దులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పని చేసి గత మూడేళ్ళలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెల 18వతేదీ నుంచి ఇంటింటికి వెళ్ళే కార్యక్రమం ప్రారంభం అవుతుందని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని గమనించాలన్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి షేక్.ఎలవర్తిపాటి జైబూన్‌బి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, జేసిఎస్ మండల ఇన్‌చార్జి చిలకా జైపాల్, కర్లకుంట్ల వెంకటేశ్వర్లు, నందిగం ఎలమంద, మందడపు పృథ్వీరాజ్, గాబ్రియేల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి లెంట్ ప్రార్థనలు

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : క్రైస్తవులకు అతిపవిత్రమైన లెంట్స్ కాలం నేటినుండి ప్రారంభం కానుంది.లెంట్ అనగా చిగుర్చుట అని అర్థం.పాప కూపంలో మునిగియున్న మనుష్యులు తమ రక్షకుని గుర్తించి అధ్యాత్మికంగా చిగురించడమే లెంట్ పరమార్థం.ఏసుక్రీస్తు మరణానికి ముందు 40రోజులు గెతె స్మనే తోటలో ఏకాంతంగా ఉపవాస ప్రార్ధనలు చేసినట్లుగా బైబిల్ చెబుతోంది.అనంతరం ఆయనను శిలువ వేయడం మూడవరోజు తిరిగి లేవడం అనే విషయం అందరికీ తెలిసిందే.క్రీస్తు తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ గా అంటారు.ఈస్టర్‌కు ముందు 40రోజులు క్రైస్తవ విశ్వాసులు ఉపవాసాలను పాటిస్తారు.చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరుగుతుంటాయి.నగరంలోని అన్ని చర్చిల్లోను లెంట్ సందర్భంగా 40రోజులపాటు ప్రార్ధనలు జరగడం ఆనవాయితీ.

# వైద్యరంగంలో మరో మైలురాయి: రజనీ

**గుంటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య, ఆరోగ్య రంగాల్లో ఎపి మరోమైలురాయి చేరుకున్నట్టు వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన సమావేశంలోమంత్రి మాట్లాడుతూ, విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభించేందుకు జాతీయ వైద్య మండలి (నేషనల్ మెడికల్ కౌన్సిల్) అనుమతి లభించినట్టు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఎన్ఎంసి బృందం, విజయనగరం ప్రభుత్వం మెడికల్ కళాశాలకు

**-విజయనగరం ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభానికి జాతీయ వైద్యమండలి అనుమతి మంజూరు**
**సిఎం జగన్ చేపట్టిన సంస్కరణలతోనే ఇది సాధ్యం**

సంబంధించి తనిఖీలు నిర్వహించిందని, అదే సమయంలో అక్కడి నిర్మాణాలు బోధనా,బోధనేత సిబ్బంది, వసతులు,ల్యాబ్‌లు, లైబ్రరీ, హాస్టల్స్, ఆసుపత్రి, బోధనా సిబ్బంది అంశాలను పరిశీలించిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సమకూర్చిన వసతులు, సిబ్బంది నియామకాలతో సహా అన్ని అంశాలపై సంతృప్తి చెందని, ఈ ఏడాది నుంచే తరగతులు నిర్వహించుకోవటానికి అనుమతి మంజూరు చేసిందని పేర్కొనాఁరు. ఈమేకు మంగళవారం ఎన్ఎంసి నుంచి ఉత్తర్వులు ప్రభుత్వానికి అందినట్టు మంత్రి రజనీ వివరించారు. విజయనగరం మెడికల్ కళాశాలకు మొత్తం 150 సీట్లు మంజూరు



చేస్తూ అనుమతులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యకళాశాలల నిర్మాణాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మంత్రి రజనీ చెప్పారు. రాష్ట్రంలోమొత్తం రూ.8,500 కోట్లతో మొత్తం 17 మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని సిఎం జగన్ చేపట్టారని, ఉత్తరాంధ్రకు చెందిన విజయనగరం కళాశాలకు తొలి అనుమతి రావటం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.

**త్వరలో మరో నాలుగు కళాశాలలకు.**

ఈ ఏడాది విద్యాసంవత్సరం నుంచే రాష్ట్రంలో మరో నాలుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూడ ప్రారంభించాలనే నిశ్చయంతో ఎపి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోందన్నారు. మచిలీపట్నం, ఏలూరు, విజయనగరం, నంద్యాల, రాజమండ్రిలో వైద్యకళాశాలలు ప్రారంభించేలా ఇప్పటికే అన్నివసతులు సమకూర్చుతున్నామని అన్నారు. ఈమేరకు అధికార యంత్రాంగం పనిచేస్తోందని అన్నారు. ఆయా కళాశాలలకు అనుమతులు మంజూరయ్యేలా సిబ్బంది నియామకాలను ఇప్పటికే పూర్తిచేసినట్టు వెల్లడించారు.. నూతన కళాశాలలకు సంబంధించి లైబ్రరీల నిర్మాణం, అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, వైద్యపరికరాల కొనుగోలు వంటి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి రజనీ వివరించారు. 2019లో రాష్ట్రంలో మొత్తం 911 పీజీ సీట్లు ఉండేవని, ఇపుడు ఈసీట్ల సంఖ్య ఏకంగా 1,249కి పెంచుకోగలిగామని అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి సంస్కరణల కారణంగానే ఇలాంటి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. అంతేకాకుండా ఈ ఏడాదికూడ మరో 637సీట్లు పెంపుదలకు ప్రయత్నాలు సాగుతున్నాయని ఈ ప్రయత్నంలో ఇప్పటికే 90 సీట్లను అదనంగా సాధించగలిగామని మంత్రి రజనీ వివరించారు.

# గుంటూరులో అభివృద్ధి గ్రాఫిక్స్ కాదు: డొక్కా

**2025 నాటికి గుంటూరు సన్నం మిర్చి ఎగుమతులను**
**రూ.4,661 కోట్లకు పెంచటానికి ప్రభుత్వ కార్యాచరణ**

**గుంటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వానికి సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్లు అని , ఒక పక్క సంక్షేమాన్ని అందిస్తూ, మరోవైపు అభివృద్ధి బాటలో నిలిపేలా పటిష్ట ప్రణాళికను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని వైకాపా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గుంటూరు ప్రాంతీయ సమన్వయ కర్త కార్యాలయంలో తాజాగా ఆయన మీడియాతో ఆమట్లాడారు.. సిఎం జగన్ పాలనలో రాష్ట్రం పారిశ్రామికతంగా ఆర్థికంగా దేశంలోనే అత్యధిక పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు దూసుకెళ్తోందన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఏపీ 2021-22లో రాష్ట్రం 11.43శాతం జిఎస్‌డిపితో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఉందని దేశ జిడిపి 8.7 నమోదవ్వగా, ఏపి రాష్ట్రం జిఎస్‌డిపి కేంద్రం జీడిపి కంటే 2.73శాతం ఎక్కువని తెలిపారు.. కోవిడ్-19 సమయంలో భారత దేశవృద్ధి రేటు -6.60శాతం నమోదైన సంద్భంలో కూడ ఎపి 0.08 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. రాష్ట్రం తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కన్నా 38.5శాతం ఎక్కువని, దేశంలోనే మన రాష్ట్రం తలసరి ఆదాయంలో 6వస్థానంలోఉందని అన్నారు.



వివరాలు మెయిన్‌లో

# రాష్ట్రంలో హిట్లర్ నియంత పాలనను ప్రజలు చూస్తూ ఊరుకోరు: 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** ఈ రాష్ట్రంలో పరిపాలన హిట్లర్‌చేసిన విధంగా నియంత పాలన చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరుఅని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేకపాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసిపికి వణుకు పుడుతుందన్నారు. వైసిపివారు ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్య కర్తలపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.



వివరాలు లోపలిపేజీల్లో

# సిఎం చేస్తున్న మంచిని ఇంటింటికీ తీసుకెళ్లాలి: రజనీ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు జగనన్న చేస్తున్న మంచిని ఇంటింటికి తీసుకువెళ్లాలిసిన భాద్యత అందరిపై ఉన్నదని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలో ఆర్యవైశ్యకళ్యాణమండపంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు ప్రతి50 ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నారని, పార్టీ విజయానికి



పార్టీ ప్రణాళికలు అమలుచేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను నియమించడం జరిగిందని తెలిపారు. జగనన్న విజయానికి అందరూ సైన్యంలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాతంశెట్టి సీతారామాంజనేయులు(రాము), మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వ్యవసాయమార్కెట్‌యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, సొసైటి చైర్మన్,తోటబ్రహ్మాస్వాములు వైసిపి నాయకులు విడదల గోపి తదితర పార్టీ నాయకులు, గృహసారథులు పాల్గొన్నారు.

# కళారూపాలను కాపాడుకోవాలి

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** : కనుమరుగవుతున్న కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర సంగీత నాటక అకాడమీపై ఉందని కేంద్రీయ విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ విశ్రాంతాచార్యులు డాక్టర్ డి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు.లక్ష్మీపురం శ్రీత్యాగరాజ కళావేదికపై అజో విభో కంధాళం ఫౌండేషన్,సంస్కృతి సంయుక్తాధ్వర్యంలో నాటక రచయితలు డాక్టర్ క oదిమళ్ళ



సాంబశివరావు,వాడ్రేవు సుందరరావు రచించిన తెలుగు నాటక రంగ మూలస్థంభాలు పుస్తకావిష్కరణ సభ మంగళవారం జరిగింది.పుస్తకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ డి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ నాటకరంగం కళారూపాలకు సంబంధించిన గ్రంథాలను భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సభకు అజో విభో కంధాళం ఫౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ,ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి సమితి విశ్రాంత ముఖ్యకార్యనిర్వహణాధికారి నాటక రచయిత డాక్టర్ డి.విజయభాస్కర్ సంస్కృత వ్యవస్థాపకుడు సరాజు బాలచందర్,రంగస్థల సినీ నటుడు వై.ఎస్.కృష్ణేశ్వరరావు తదితరులు పాల్గొని పుస్తక రచయితలు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు,వాడ్రేవు సుందరరావు లను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు,రచయితలు,రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యం వికటించి చిన్నారి మృతి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మండలంలోని లక్కరాజు గార్లపాడులో ఆర్ఎంపి వైద్యం వికటించి చిన్నారి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. చిన్నారి వివేకానంద (11)ను గుంటూరుకు తరలించే క్రమంలో మృతిచెందారు. బాధితులు కర్నూలు జిల్లా అస్పరి మండలం కైర్వాల గ్రామం నుంచి మిర్చి పనులకు కూలీలుగా వచ్చారు. బాధితులు సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు.

# వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : వర్సిటీలోని నానో టెక్నాలజి విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది.ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెక్టార్ పి.వర ప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ హాజరై ఇలాంటి సదస్సులు నిర్వహించడం విద్యార్థులను పరిశోధనా రంగంవైపు ఆసక్తి రేకిస్తున్నాయని తెలిపారు.అనంతరం సద స్సు డైరెక్టర ప్రాచీ హరిబాబు మాట్లాడుతూ మొత్తం 2అంతర్జాతీయ, 9జాతీయ చర చ్చలను ఆహ్వానించామని,సదస్సుకు మొత్తం 175 రిజిస్ట్రేషన్ స చేసుకున్నారని,40మంది మౌఖిక ప్రదర్శన,15మంది పోస్టర్ ప్రదర్శన చేశారని తెలిపారు.





# ఎడ్‌సెట్-2022 ప్రవేశానికి గడువుతేదీ

గుంటూరు విద్య, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : ఎడ్‌సెట్ 2022కౌన్సిలింగ్ వెబ్ ఆప్షన్స్ ఫిబ్రవరి 17నుంచి 23వ తేది వరకు కాలేజీలను ఎంపిక చేసుకొనుటకు అవకాశం కలదు.ఈ కౌన్సిలింగ్‌లో ఎ.ఎల్.కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ గుంటూరు కాలేజికి సంబంధించిన కాలేజి కోడ్ ఎఎల్‌సిజి గా ఉంటుంది.ఎడ్‌సెట్‌లో అర్హతపొంది ఎఎల్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్‌లో చేరదల్చుకున్నవారు ఎఎల్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ఎఎల్‌సిజి ని ఎంచుకోవాల్సిందిగా కాలేజి ప్రిన్సిపాల్ మరియు డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎఎన్‌యు డాక్టర్ మాదాసు ఎస్తేరు సునీల తెలియజేశారు.గతంలో వేరే కళాశాలలను ఎంపిక చేసుకున్నవారు ఫిబ్రవరి 24న మరలా ఎంపిక చేసుకునేందుకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.




# 'తెలుగు భాష మాధుర్యం మరువలేనిది'



**గుంటూరు విద్య, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** : తెలుగు భాష మాధుర్యం మరువలేనిదని తల్లిలాంటి మాతృభాషను విద్యార్థులు నిర్లక్ష్యం చేయకూడదని ఆంధ్రక్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్ అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఏసి కళాశాల జేడి శీలం సెమినార్ హాల్లో తెలుగు విభాగాధిపతి డాక్టర్ కనపాల జోసఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ సందర భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ తెలుగు విభాగాధిపతి కనపాల జోసఫ్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవన విధానానికి మూలాధారం మాతృభాష అని పేరొ న్నారు.కన్నతల్లిని మాతృభాషను ఎన్నడూ మరవరాదని అన్నారు.తెలుగున పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు.ఎసి కళాశాల కరస్పాండెంట్‌గా ఎఈఎల్‌సి మోడరేట్ బిషప్ రైట్ రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశీబాబు కళాశాల అభివృద్ధికి చేస్తున్న విద్యాసేవలు ఎనలేనివన్నారు.ఈ సందర్భంగా పలువురు పేద విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు.మాతృభాష ప్రాధాన్యతను వక్తలు విద్యార్థులకు వివరించి చైతన్య పర్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొని మాతృభాష ప్రాధాన్యతపై ఆతిథ్య ప్రసంగం గావించారు.ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ పి.వి.సుబ్బారావు,పద్యకవి,గాయకుడు ఈఊరి వెంకటరెడ్డిలను ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన "మాతృభాష-ప్రాధాన్యత" వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.కుమారి వడ్ల మన్నాటి నాగజ్యోతి ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.డాక్టర్ మైలవరపు లలితకుమారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని,నానా తదితరులు పాల్గొన్నారు.





# నైపర్, వర్సిటీ అవగాహన ఒప్పందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ హైదరాబాదుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.వర్సిటీ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఇండియా ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ ఎన్ అనాలసిస్ అనే అంశంపై జాతీయ సదస్సు మంగళవారం జరిగింది.సదస్సులో ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు. వర్సిఈ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ పాల్గొన్నారు.రోగనిర్ధారణ నివారణకు ప్రాచీన కాలంలో ట్రైబల్ జాతులు వాడే సాంప్రదాయ మందులు నేటి ఆధునిక మందుల వరకు రోగకారకాలు వాటి పనితీరుపై అవగాహన అవసరం అన్నారు. ఇండియా పార్మాస్యూటికల్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రావు వడ్లమూడి "ఇండియా ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ అండ్ ఆన్ ఎనాలసిస్" అనే అంశంపై ప్రసంగిస్తూ ప్రపంచంలో ఎక్కువ మోతాదులో వ్యాక్సిన్‌ను తయారుచేయడంలోనూ జనరిక్ మందులను తయారు చేసి ఎగుమతి చేయడంలో భారతదేశం మొదటి స్థానంలో ఉందన్నారు. డైరెక్టర్ నైపర్ హైదరాబాదు డాక్టర్ శశిబాల సింగ్ ప్రసంగంచారు. అనంతరం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) హైదరాబాదుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.విద్యార్థులకు పరిశోధన ప్రాజెక్టులు,ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నైపర్‌లో ఉన్న సదుపాయాలను పరిశోధనలను వినియోగించుకోవడానికి ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ కోలాబరేటివ్ రీసెర్చ్‌లపై కుదిరిన అవగాహన ఒప్పందంపై నైపర్ హైదరాబాద్ డైరెక్టర్ శశిబాల సింగ్ మరియు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య కరుణ సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. నైపర్ ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ గణనాథన్,ఫార్మసీ కళాశాల అధ్యాపకులు రవిశంకర్‌రెడ్డి,డాక్టర్ కే.సుజనా,డాక్టర్ ఎం.గాయత్రి రమ్య,డాక్టర్ పి.రవి,డాక్టర్ కె.ఈ ప్రవల్లిక,డాక్టర్ సిహెచ్ సృజని,వివిధ అప్లేటెడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీ సహస్ర లింగేశ్వర స్వామివారి దేవస్థానము**
పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా. ఫోన్: 08643-247099

స్థలము : పొన్నూరు | సీల్డు టెండరు ప్రకటన | తేది : 22.02.2023

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణములో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవస్థాన వినియోగార్థం 2023-24 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన ఐటమ్‌ల సప్లైకి గాను ప్రభుత్వ రంగ సంస్థలు, హోల్‌సేల్ వర్తకులు, సూపర్ బజారుల వారల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. దాఖలు చేయు వారు ది.22.02.2023 నుండి టెండర్లు దాఖలు చేయవచ్చును. సీల్డు టెండర్లు దాఖలు చేయు వారు దేవాలయ కార్యాలయము నందు టెండరు షెడ్యూలు ది.07.03.2023 సాయంత్రం గం.5.00ల లోపు కొనుగోలు చేసి పూర్తి చేసిన టెండర్లు ది.08.03.2023 సాయంత్రం గం.05.00ల లోపు దేవస్థాన కార్యాలయము నందు గల టెండరు బాక్సు నందు దాఖలు చేయవలెను. ది.09.03.2023 ఉదయం గం.11.00లకు టెండర్లు తెరువబడును. షెడ్యూలు దాఖల సరుకులు సప్లై చేయుటకు టెండరు షెడ్యూలు రేటు రూ.1000/-లు. డిపాజిటు రూ.1,00,000/-లు. 2. పూలదండలు సప్లై చేయుటకు. 3. ఎలక్ట్రికల్ సామానులు సప్లై చేయుటకు. 4.నూతన వస్త్రములు సప్లై చేయుటకు. 5.పుస్తకములు వగైరాలు ప్రింట్ చేయుట టెండర్లకు టెండరు షెడ్యూలు రేటు రూ.200/-లు డిపాజిట్టు రూ.1,000/-లు చొప్పున చెల్లించవలెను. కాలపరిమితి 01.04.2023 నుండి 31.03.2024 ఒక సంవత్సరము కాలమునకు. టెండరు షరతులు ఇతర వివరముల కొరకు పై దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

నాగసూరి ప్రతాప్‌కుమార్
ధర్మకర్తల మండలి. ఛైర్మన్

శ్రీ స్వామి వారి సేవలో..

తుళ్లిమిల్లి శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి.

# రాష్ట్రంలో డీజీపి ఉన్నాడా..!!!

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిడుబ్రోలులో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకొని అరాచకపాలన సాగించడంతోపాటు దొరికిన కాడికి దండుకొంటున్నారన్నారు.



రాష్ట్రంలో నిరంకుశపాలన సాగుతుందన్నారు. ఇటువంటి పాలనను గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం గన్నవరంలో జరిగిన సంఘటనలేనన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులకు దిగడం, కేసులు బనాయించడం వంటి వాటికి పాల్పడుతున్నారన్నారు. ప్రజలు ఇకనైనా మేల్కొనకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టే ప్రజలకు కూడా ఇలాంటి దాడులు తప్పవన్నారు. గన్నవరంలో టిడిపి గుర్తుపై గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడి చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాకముందు తానుపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించనని, ఒకవేళ తన పార్టీలోకి ప్రతిపక్ష పార్టీల వారు రావాలనుకొంటే రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్ళి రావాల్సిందేనని చెప్పిన జగన్ మాట ఏమైందన్నారు. రా ష్ట్రంలో వల్లభనేని వంశీ, కొడాలి నాని తదితర వైకాపా ఎమ్మెల్యేలు అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. భారీ అక్రమ దందాలకు తెరలేపారన్నారు. రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షపాత్ర వహించడం, అధికారపార్టీకి వత్తాసు పలకడం అధికార దుర్వినియోగమేనన్నారు. రాష్ట్రంలో డిజిపి అనే వ్యక్తి ఉన్నాడా..? అనే అనుమానం కలుగుతుందన్నారు. గన్నవరంలో జరిగిన ఘటనలో టిడిపి నాయకుడైన చిన్న తనపై దాడి జరగబోతుందని పోలీసులకు ఫిర్యాదు చేసినా పలితం లేకుండా పోయిందన్నారు. పోలీసుల ఎదుటే దాడులు జరుగుతున్నా పట్టించుకోకపోవడం, ఎదురు ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేశారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్నవారిపై తీవ్రమైన దాడులు, కేసులు నమోదు చేస్తున్నారని, దీన్ని సమించేదిలేదన్నారు. దీనిపై ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో అహ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజ్జి, లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్‌ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, షేక్ బక్షి, జానీ బాషాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.60వేలు ఆర్థిక సహాయం అందజేత

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాత వార్త:** పాల ఉత్పత్తుదారుల సంక్షేమానికి, పాడిపరిశ్రమాభివృద్ధికి సంగం డెయిరీ శక్తివంచన లేకుండా పనిచేస్తోందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుడు దాసరి శివరామకృష్ణ ఇటీవల అకాల మరణం చెందారు. సంగం డెయిరీకి పాలు పోస్తున్న నేపథ్యంలో మృతుడు కుటుంబ సభ్యులకు డీవీసి ప్రొడ్యూసర్ వెల్ఫేర్ స్కీం ద్వారా రూ.60వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం మృతుడు భార్య విమలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కె.నరేష్‌బాబు తదితరులున్నారు.



## విద్యార్థులు కంటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** విద్యార్థులు కంటి చూపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర వ్వహించారు. వాసవిక్లబ్, ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో శోభాచంద్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కంటి చూపు విషయంలో విద్యార్థులు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు మందులు, కళ్ళజోళ్ళు వాడడం వంటివి చేయాలన్నారు. వాసవిక్లబ్ ఆధ్వర యంలో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, వాసవిక్లబ్ అధ్యక్షుడు ఎవిఎం రూపేష్, సభ్యులు కొణిజేటి సుధీర్, వివి గుప్తా, బివిఎస్ కిషోర్, దోర్డ్ల వెంకటేష్, టి.భావనారాయణ, ఆలపాటి సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఇంటి నివేశన స్థలాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మాణం చేసుకొనే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని రాష్ట్ర గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ బి.మహ్మద్ దివాన్ మైదీన్ ఆదేశించారు. నిడుబ్రోలులోని జగనన్న కాలనీలోని ఇంటి నిర్మాణాలను పరిశీంచారు. ఉగాది పండుగకు సంబంధించి ఇచ్చిన టార్గెట్స్‌ను పూర్తి చేసుకొంటూ ఇంకా ప్రారంభించని గృహ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. గృహనిర్మాణాల విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణాలు చేపట్టినపప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, నీరు, ఇసుక తదితరాలను సరఫరా చేసే విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహనిర్మాణశాఖ సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళితే లక్ష్యం సులభంగా నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఇ రాజశేఖరరెడ్డి, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ తదితరులు పాల్గొన్నారు.



## మత్తుపదార్థాల వాడకంతో జీవితాన్ని కోల్పోతారు

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల జోలికి వెళితే విద్యార్థులు ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతారని ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ ఎన్.అన్నపూర్ణ హెచ్చరించారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో అన్నపూర్ణ మాట్లాడుతూ తాము మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలను వాడకుండా వాడే వారికి వాటివల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు. డబ్బుకు ఆశపడి వాటిని అమ్మవద్దని, అమ్మేవారికి వాటి వల్ల జరిగే నష్టాలను వివరించి అమ్మకుండా నిరోధించాలని తెలిపారు. విద్యార్థి దశలో తెలిసి, తెలియక చేసిన తప్పులు జీవితాన్ని బలితీసుకొంటాయన్నారు. డ్రగ్స్ వల్ల క్షణికానందం పొందినా ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సర్వం కోల్పోతామనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. మంచి అలవాట్లతో చదువు ముగించుకొని తాము ఎంచుకున్న లక్ష్యాన్ని ఛేదించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె చెప్పారు. డ్రగ్స్ వాడే వీరి జీవితాలు ఏ విధంగా తయారయ్యాయో పిపిటి ద్వారా వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్‌చౌదరి, డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రతిపాడు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సిహెచ్ గీత, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నువ్వే మా నమ్మకం జగనన్న పై గృహసారధులకు శిక్షణ

**కర్లపాలెం,,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకువేల్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రారంబించిన నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం




పై గృహసారదులకు ,వాలంటీర్లకు మంగళవారం మంగళవారం కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కళ్యాణ మండపంలో శిక్షణా తరగతులునిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ సంక్షేమంఅందిన ప్రతి ఇంటికి స్టిక్కరు ్ల అంటించాలన్నారు. అ భాద్యత గృహసారదిలదే నన్నారు. ఇచ్చిన హామీలన్నిటింని అమలు చేసిన ఘనత ముఖ్యమం త్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఇంత గోప్ప పరిపాలన గంతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. నూతనంగా నియమితులైన గృహసారదులు వాలంటీర్లుతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. గృహసారదులు వాలంటీర్లు ,ప్రజా ప్రతినిదులు సమన్వయంతో ముందుకు వెల్తూ ప్రభుత్వ కార్యక్రమాలను మరింతంగాప్రజల్లోకి తీసుకువేళ్ళాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న గోప్ప పరిపాలన గురించి వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ కందుల రవీంద్రరెడ్డి,బ్రహ్మారెడ్డి,సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ సీతారామిరెడ్డి,ఎంపిటీసిలు,సర్పంచ్‌లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కట్టడికి నిఘా వ్యవస్థ పటిష్టం చేయాలి

### గంజాయి విక్రయాలకు పాల్పడితే పిడియాక్టు



**బాపట్లరూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** గంజాయి కల్గి ఉన్నా,రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలో మంగళవారం గంజాయి,అక్రమ మద ్యం,నాటుసారాలపై జిల్లా పోలీసు అధికారులతో వర్చువల్ విధానంతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి కట్టడి చేయడాని పోలీసు అధికారులు నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. గంజాయి కేసులల్లో నిందితుల ప్రవర్తనలో మార్పు రాని ఏడల వారిపై పిడి యాక్టు అమలు పరుస్తామన్నారు. గతంలో గంజాయి విక్రయిస్తూ పట్టపడిన ముద్దాయిలు ప్రస్తుతం ఏంచేస్తున్నారనేది నిఘా ఉంచాలన్నారు. వారి కదలికలపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలన్నారు. ఏవరైనా గంజాయి రవాణా చేస్తూ పట్టుపడినట్లయితే అ గంజాయి ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు.ఎవరికి విక్రయిస్తున్నారు అనే విషయాలను క్షుణంగా తెలుసుకోవాలన్నారు. గంజాయిని జిల్లాలో పూర్తిగా కట్టడి చేయాలంటే ముందు వినియోగ దారులకు కూడా గంజాయి ఇతర మత్తు పదార్ధాలు సేవించడం వలన కల్గే అనర్ధాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా విద్యార్ధులు,యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయిని విక్రయిస్తుంటారన్నారు. అందువలన కళాశాలల్లో విద్యార్ధులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. నాగుసారాకు సంబందించి గతంలో తీసుకున్నచర్యల వలన జిల్లాలో చాలా వరకు నాటు సారా నిర్మూలించ కలిగామన్నారు. అయినప్పటికి కొన్ని ప్రదేశాల్లో గుట్టు చప్పుడుగా నాటుసారా తయారు చేస్తున్నారన్నారు. వాటిని కట్టడి చేయడానికి కార్డన్ సర్చ్‌లను నిర్వహిస్తూ అదుపు చేయాలన్నారు. ఎవరైనా నాటుసారా తయారు చేసినా,విక్రయించినా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజూ వేరు వేరు సమయాల్లో వేరు వేరు చోట్ల వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. గంజాయి నాటుసారా,అరికట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై కఠినచర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎఎస్పీ పి.మహేష్,డిసిఆర్‌బి డిఎస్పీ జి.లక్ష్మయ్య,చీరాల డిఎస్పీ శ్రీకాంత్,బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు,రేపల్లె డిఎస్పీ పి.మురళీకృష్ణ,సిఐలు,ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌మీడియట్ పరీక్షలను పకడ్భందిగా నిర్వహించాలి

**బాపట్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** జిల్లాలో మార్చి 15 నుంచి జరుగనున్న ఇంటర్ పరిక్షలను పకడ్బందిగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సూచించారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశాని ్న నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 15నుంచి ఏప్రియల్ 3వ తేది వరకు ఇంటర్ పరిక్షలు జరుగుతాయన్నారు. ఈ పరిక్షలు ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరిక్షలకు 8759మంది,రెండవ సంవత్సరం పరిక్షలకు 10474 మంది విద్యార్ధులు మొత్తం 19223 మంది విద్యార్ధులు పరిక్షలకు హాజరు కానున్నారన్నారు. పరిక్షల నిర్వహాణకు 34 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరిక్షా కేంద్రాల్లో అతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అ శాఖ అధికారులను అదేశించారు.పరిక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య అరోగ్యశాఖ అధికారులకు తెలియజేసారు.పరిక్షజరిగే కేంద్రాల వద్ద ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ అధికారి అంజనేయులు,జిల్లా పంచాయితి అదికారి శంకర్‌నాయక్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అధికారి విజయమ్మ,పాల్గొన్నారు.



## ఓటర్లను ప్రభావితంచేసే నగదు,మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

**బాపట్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఓటర్లను ప్రభావితంచేసే నగదు,మద్యం పంపిణి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విక్షణా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం,అ క్రమ తరలింపు అరికట్టడానికి మండలాల సరిహాద్దుల్లో ట్యాటిస్టుకల్ సర్వేలెన్స్ బృందాల నిఘా పెంచాలన్నారు.ఇతర ప్రాంతాల నుంచి నగదు మద్యం,అయా మండలాల్లోకి ప్రవేశించకుండా అడ్డు కట్ట వేయాలన్నారు. అక్రమ తరలింపులు,అరికట్టడానికిపోలీసులు చూసించిన రహాదారుల వద్ద 24 గంటల పాటు నిఘా ఉండేలా బృందాలు పనిచేయాలన్నారు.అ బృందాల గురించిన అంశాలను ఎప్పటికప్పుడు ఎన్నికల కంట్రోల్ రూమ్‌కు చేరవేయాలన్నారు. శాసన మండలి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండు రోజుల్లో ముగిస్తున్నందున అభ్యర్ధుల ప్రచారం మొదలయ్యేఅవకాశం ఉందన్నారు.అభ్యర్ధుల ప్రచారానికి వినియోగించే కరపత్రాలు ఇతర సామగ్రిని పరిశీలించాలన్నారు. ఒకే ప్రాంతంలో రెండు రాజకీయ పార్టీల అభ్యర్ధులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ దృష్టికి వస్తే తక్షణమే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకోసం పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్‌ను వినియోగించరాదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా కమిటిలోని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా సెక్టోరల్ అదికారులు,ఫ్లయింగ్‌స్వాడ్ బృందాలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహాణపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. చీరాల సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్‌డివో సరోజిని నుంచి బ్యాలేట్ బాకు ్సలను సంబందిత అధికారులు రెండు రోజుల్లో తెచ్చుకోవాలన్నారు. వాటిని ఎన్నికల కోసం సిద్దం చేయాలన్నారు. బ్యాలెట్‌పత్రాల ప్రింటింగ్ ప్రెస్‌లను గుర్తించాలన్నారు. ఎన్నికల కమీషన్ అధీనంలో పనిచేస్తున్న విషయాలను అధికారులు గుర్తించి అక్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,నోడల్ అధికారులు,వివిధ కమిటీలలోని అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మహహమ్మద్ తాజ్‌కు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను అందజేసిందని వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ సిములేషన్ అండ్ ఫ్యాబ్రికేషన్ ఆఫ్ హై సెన్సిటివిటీ మల్టీడైరెక్షనల్ ఇనెర్షియల్ సెన్సార్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈసీఈ విభాగాధిపతి, ప్రొఫెసర్ టి.పిచ్చయ్య గైడ్‌గా వ్యవహరించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ తాజ్‌ను ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## మానవత్వం చాటుకున్న కార్తీక్ ఫౌండేషన్

**కొల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని తోకలవానిపాలెం పంచాయితీ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం నెల్లూరు జిల్లా నుంచి వచ్చి ఇటుకరాయి వలస కూలీల 15 పూరిగుడిసెలు కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదంలో కాలిపోయినవారిలో ఇద్దరికి మంటలు అంటుకుని చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కృష్ణమోహన్ కార్తీక్ ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ నండూరి కార్తీ ్క్ తోకలవానిపాలెం ఇటుకరాయి బట్టీలలో నివాసం ఉంటున్న 15 వలస కుటుంబాలను పరామర్శించి దాతల సహాయంతో కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి బియ్యం, నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జై భీమ్ రక్షణ సేన ఎపి ఉపాధ్యక్షుడు పంతగాని నాగేశ్వరరావు, దళిత రాజ్యం వేమూరు కన్వీనర్ మోజేస్‌బాబు, భట్టిప్రోలు మండల వైస్ ప్రెసిడెంట్ గుండాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయం దిశగా నాయీ బ్రాహ్మణులకు ప్రోత్సాహం

**తెనాలి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దేవాదాయశాఖ ఆలయాల ట్రస్టు బోర్డు నియామకాల్లో




నాయీబ్రాహ్మణ సామాజిక వర్గం నుండి ఒకరికి అవకాశం కల్పించడం సముచిత నిర్ణయం అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. దేవాదాయశాఖ పరిధిలోని 610ఆలయ ట్రస్టు బోర్డుల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయీబ్రాహ్మణుల పట్ల జారీ చేసిన ఆర్డినెన్స్ సముచితమైనదని అన్నారు. గత దశాబ్ద కాలం నుండి నాయీబ్రాహ్మణులు అనేక సమస్యలపై పోరాడుతున్నారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నాయీబ్రాహ్మణుల సమస్యను పరిష్కరించేందుకు చేస్తున్న కృషిని గుర్తించాలన్నారు. తెనాలి నియోజకవర్గ పరిధిలోని నాయీబ్రాహ్మణ సోదరులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్‌ను సత్కరించారు.

## తెదేపా జోన్ త్రీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**తెనాలి, ఫిబవరి 21, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదిన మంగళగిరి హైవే ప్రక్కన గల సికె కన్వెన్షన్‌లో నిర్వహించనున్న టిడిపి జోన్ త్రీ సమావేశాన్ని జయప్రదం చేయాలని వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేమూరు



నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, నర్సరావుపేట, బాపట్ల పార్లమెంట్ స్థానాల పరిధిలోని 35 నియోజకవర్గాల నాయకులతో నిర్వహించే సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, నియోజకవర్గ భవిష్యత్ కార్యచరణపై దిశా నిర్ధేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 3వేల మంది పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు హాజరు కానున్నట్లు తెలిపారు. వేమూరు నియోజకవర్గం నుండి కూడా సంబంధిత ఇన్‌చార్జిలు తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గంలోని వివిధ విభాగాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గౌడ సంఘీయులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించకపోవడం బాధాకరం

**తెనాలి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** సామాజిక న్యాయం చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న పాలకులు గౌడ సంఘీయులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించకపోవడం అత్యంత బాధాకరమని అఖిలభారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షులు కందుల వేణువర్ధన్ పాలకుల తీరును నిరశించారు. మంగళవారం మారీసుపేటలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గౌడలు ఎమ్మెల్సీలకు పనికిరారా, 18మంది ఎమ్మెల్సీ అభ్యర్ధుల్లో వారికి అవకాశం లభించకపోవడం బాధాకరమన్నారు. బిసిల్లో అత్యధిక జనాభా కలిగిన గౌడ సామాజిక వర్గానికి కనీసం ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోవడం వారిని అవమానించడమేనని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు సరైన స్థానాన్ని కల్పించాలని కందుల వేణువర్ధన్ డిమాండ్ చేశారు.



## గౌడలు ఎమ్మెల్సీలుగా పనికిరారా?

### : గౌడ సంఘం నేత కిషోర్ గౌడ్ ధ్వజం

**తెనాలి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** బిసిల్లో అత్యదిక జనాభా కలిగిన గౌడలు రాజకీయంగా, ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడానికి పనికిరార అంటూ జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్ పాలకుల తీరును ప్రశ్నించారు. మంగళవారం తెనాలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషోర్‌గౌడ్ మాట్లాడుతూ 18మంది ఎమ్మెల్సీలుగా వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బిసిలకు అవకాశం కల్పించామని ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అంటున్నారని మరి బిసిల్లో అత్యధిక జనాభా కల్గిన గౌడలకు ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోవడం రాజకీయంగా వారిని అణగదొక్కడేనన్నారు. గత ప్రభుత్వాల కన్నా గౌడలకు ఈ ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తారనే రాష్ట్రంలోని గౌడకులస్తులంతా గత ఎన్నికల్లో మద్దతు ఇవ్వకపోతే 151సీట్లు వచ్చేవా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి గౌడ కులస్తులకు సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జై గౌడ ఉద్యమ విభాగం గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు అద్దంకి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కాటం రవికుమార్ గౌడ్, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ రవికుమార్ గౌడ్, సింహాద్రి గోపిగౌడ్, జంపని వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా వైకాపా కృషి

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వ పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఎస్సీ సామాజిక వర్గం ఆధ్వర్యాన పట్టణంలోని దాచేపల్లి రహదారిలో రూ. 70 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలు, కల్యాణ మండపానికి ఆయన భూమిపూజ చేశారు. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అన్ని వర్గాల వారికి సమన్యాయం కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు పని చేస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాలు, కల్యాణ మండపానికి రూ. 20 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పీఆర్కేను పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షపి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు, కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, కొత్తా బ్రహ్మేశ్వరరావు, రామిదేని ఆంజనేయులు, మిద్దెపోగు కుమార్, పున్నయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనుల్లో అవినీతి

## చనిపోయిన వారికి, పనులకు రాని వారికి మస్టర్లు - విచారణకు ఆదేశించిన డ్వామా పీడీ

**కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పనిలేని వారికి పని కల్పించి తగిన వేతనం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అవినీతి జరిగిందని వేపకంపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి నారాయణ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజావేదికలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. 2021 నుంచి 2022 సంవత్సరానికి రూ. 7.30 కోట్లతో ఉపాధిహామీ పనులు జరిగాయి. పంట కాలువలు, పండ్ల తోటలు, రెవెన్యూ ప్లాంటేషన్, చెరువులు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యాన భవనాల నిర్మాణం, రోడ్లు తదితర పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో పనులు పరిశీలించి గ్రామసభలు నిర్వహించారు. గత పది రోజుల నుంచి సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద జరిగిన పనులను పూర్తిస్థాయిలో పరిశీలించారు. నివేదికను ప్రజా వేదికలో తెలిపారు. గ్రామాల వారీగా జరిగిన పనులపై సమీక్ష నిర్వహించారు. వేపకంపల్లిలో కరోనా సమయంలో మృతిచెందిన వారికి పనులకు రాని వారికి మస్టర్లు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ప్రజావేదికలో గ్రామస్తుడు నారాయణ డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో విచారించి నివేదిక అందించాలని ఏపీడీవో సురేంద్రకుమార్‌ను ఆదేశించారు.




**జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పనులు**

జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పించి తగిన వేతనం వారి ఖాతాల్లో జమయ్యేలా చూస్తామని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. పొలం పనులు ముగిసిన వెంటనే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పనులను గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి, ఏపీవో ఏడుకొండలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అసలే వేసవి.. ఆపై నీరు వృథా

**కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** తాగునీరు అందక కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతుంటే నీరు పుష్కలంగా ఉన్న కారంపూడిలో మాత్రం వృథాగా పోతోంది. మండల కేంద్రమైన కారంపూడిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమీపంలోని గ్రామ పంచాయతీ వాటర్ పైపులైన్ ద్వారా నీరు వృథాగా పోతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేసవి కాలం రావడంతో నీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికీ మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని చెప్పవచ్చు. సుమారు 30 వేల జనాభా ఉన్న కారంపూడిలో ఇందిరానగర్ కాలనీ సమీపంలోని సచివాలయం 2 వద్ద బోర్లను ఏర్పాటు చేశారు. బోర్ల నుంచి ప్రధాన రహదారుల ద్వారా ఇళ్లకు నీటిని సరఫరా చేస్తున్నారు. పైపులైన్లు లీకై నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి నీటిని వృథా చేయకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# వైకాపా పాలనలోనే అరాచకాలు ఎక్కువయ్యాయి


## టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువయ్యాయని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. గన్నవరం, మాచర్ల సంఘటనలు వైసీపీ అరాచకాలకు నిదర్శనమన్నారు. వైసీపీ నేతలు పోలీసులతో కుమ్మక్కయ్యారన్నారు. గృహాలు, పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేసి పులివెందుల సంస్కృతిని తీసుకొచ్చారన్నారు. రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలన్నారు. టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిని సోమవారం అన్ని పోలీస్‌స్టేషన్లు తిప్పి చిత్రహింసలకు గురి చేశారన్నారు. జగన్ ప్రభుత్వం ఓటమి భయంతోనే ఇదంతా చేసిందన్నారు. పోలీసు స్టేషన్లు వైసీపీ కార్యాలయాలుగా మారకూడదని హితవు చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, షేక్ జానీబాషా, తండా మస్తాన్‌జాని, తోట నరసింహారావు, కాల్వ పేరయ్య, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జమ్మలమడకలో నిర్వహించిన గడపగడపకు



మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు వైసీపీ శ్రేణులు పూలమాలలతో ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# త్రికోటేశ్వరస్వామికి రూ.4.50 లక్షలకు పైగా విలువ చేసే వెండి ఆభరణాలు బహూకరణ

**నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామికి భక్తులు రూ.4.50 లక్షలకు పైగా ఖరీదు చేసే వెండి ఆభరణాలను మంగళవారం బహూకరించారు. వివరాలను ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు. నెల్లూరుకు చెందిన చిరంజీవి కర్ణ ఆద్విక, తండ్రి గంగాధరరెడ్డి, వారి కుటుంబసభ్యులు మంగళవారం 6 కిలోల 272 గ్రాముల తూకం ఉన్న వెండి వస్తువులను ఈఓకు అందజేశారు. వెండి పాత్రలు, ప్లేట్లు, శటారీ, చెంబులు, ఉద్ధరిణేలు స్వామివారికి సమర్పించారు. వీటి విలువ రూ.4 లక్షల 54 వేల 741లు ఉంటుందని ఈఓ వేమూరి గోపి తెలియజేశారు. ఈ సందర్భంగా వెండి వస్తువులతో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. అదే విధంగా దాతలు గంగాధరరెడ్డి కుటుంబసభ్యులు నిత్య అన్నదాన పథకానికి రూ.20 వేలను అందించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ శివనాగిరెడ్డి, సిబ్బంది హర్ష, కొండయ్య, కోటేశ్వరరావు, మల్లికార్జున్, సీతాఅన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు

**నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంపై మైనార్టీలు అసంతృప్తితో ఉన్నారని ఎంఐఎం నాయకులు అన్నారు. మంగళవారం నాయకులు మౌలాలి, కరిముల్లా, మస్తాన్‌వలి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిన్న విడుదల చేసిన 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో మైనార్టీలకు స్థానం కల్పించలేదన్నారు. కేవలం పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకుంటున్నాయని విమర్శించారు. పదవులలో సమాన హక్కు కల్పించడంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ విఫలమయ్యారని ఆరోపించారు. అమలు చేయడానికి వీలుకాని హామీలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. మైనార్టీలకు దీని వలన అన్యాయం జరిగిందన్నారు. మైనార్టీలకు సంబంధించి ఇస్లామిక్ బ్యాంక్ ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధి కుంటు పడిందన్నారు. చిన్న వ్యాపారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు మౌలాలి, కరిముల్లా, మస్తాన్‌వలి తదితరులు తెలిపారు.



# రజక జాతికి అన్యాయం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రజక జాతిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోసం చేశారని అమరావతి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఉదయగిరి వెంకటస్వామి అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షలకు పైగా రజకులు ఉన్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీని రజకులు నమ్మి ఓటు వేశారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఛైర్మన్ పదవులను సైతం ఇవ్వలేదన్నారు. బిసిలకు పెద్దపీట వేశామని చెప్పుకుంటూ బిసి కులంలో ఉన్న రజక జాతికి మర్చిపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధికి తమ జాతి నోచుకోలేదన్నారు. రజకులను ఎస్.సి.జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రజకుల అభివృద్ధికి పాటుపడిన వారికే రాబోయే ఎన్నికల్లో ఓటు వేస్తామని ఈ సందర్భంగా ఉదయగిరి వెంకటస్వామి స్పష్టం చేశారు.


# కెనాల్‌లో పడి ఇద్దరు యువకులు గల్లంతు

**నకరికల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కెనాల్‌లో పడి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కండ్లకుంట గ్రామం వద్ద గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో ప్రమాదవశాత్తు గోపి (21), ముస్తఫా (25) ప్రమాదవశాత్తు బ్రాంచ్ కెనాల్‌లో పడిపోయారు. గల్లంతైన ఇరువురు గుంటూరులోని స్వర్ణభారత్ నగర్‌కు చెందినవారిగా గుర్తించారు. యువకులు ఇరువురు తన ద్విచక్ర వాహనాలను రోడ్డుపై నిలిపి బ్రాంచ్ కెనాల్‌లోకి దిగారు. అయితే కాలుజారి లోతు ఎక్కువగా ఉన్న కాలువలో మునిగిపోయారు. కాగా యువకులు ఇద్దరి కోసం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ముమ్మరంగా గాలిస్తున్నారు.

# రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదు

## : జి.వి.ఆంజనేయులు

**నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గన్నవరంలో వైకాపా నాయకులు టిడిపి కార్యాలయంపై దాడులు చేయడం దారుణమన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పాలన విధ్వాంసంగా నడుస్తుందన్నారు. అడ్డుకోవాల్సిన పోలీసులు అధికారపార్టీకి సహకరిస్తున్నారని తెలిపారు. టిడిపి కార్యాలయంలో వాహనాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారని తెలిపారు. పోలీస్ అధికారులు ఇటువంటి సంఘటనలపై స్పందించకపోవడాన్ని ఆయన ఖండించారు. చివరకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుటుంబంలోని మహిళలపై సైతం చేస్తున్న వ్యాఖ్యలు దారుణమన్నారు. కార్యాలయంపై దాడి చేయడంతో పాటు వాహనాలను దగ్ధం చేశారని, కార్యాలయంలో ఒక వైపు దాడులు జరుగుతుంటే పోలీసులు మాత్రం వారిని వదిలేసి టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టారన్నారు. ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో గన్నవరం ఘటనతో మరోసారి స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీ టెర్రరిజాన్ని మించిపోతుందన్నారు. ప్రజలలో టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి దిగజారుడుతనానికి వైకాపా పాల్పడుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా టిడిపి మహిళా నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వివరాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీసం స్పందన లేదన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని జి.వి.ఆంజనేయులు హెచ్చరించారు.



# చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో నైస్ పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు

**నాదెండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు నైస్ పాఠశాలలో మంగళవారం చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భోజనం ఏర్పాటుచేశారు. రోటరి డైరక్టర్ తొట్టెంపూడి వెంకటేశ్వరరావు మనవరాలు ఆర్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల మధ్య కేక్ కట్‌చేసి ఆర్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు విద్యార్థులచేత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, క్లబ్ డైరక్టర్లు గల్లా సాంబశివరావు, దండా లక్ష్మీనారాయణ, మండవ లక్ష్మీనారాయణ, తోటకూర వేంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కైలాస గురూజీ భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదానం

**వినుకొండ, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండల దీక్షను ఆచరించి ఇరుమడితో తమ ప్రదేశాల నుంచి శ్రీ శైలం దేవస్థానానికి నడిచి వస్తున్న స్వాములకు, మహా క్షేత్రాన్ని దరి ్శంచి తిరుగు ప్రయాణించే స్వాములకు భక్తులకు శ్రీశ్రీ భవనేశ్వరి పీఠాధిపతులు శ్రీ శ్రీ కైలాస గురూజీ భక్త బృందం ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, భక్త బృందం పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన

**వినుకొండ, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాదులు, విష జ్వరాలపై ఆయుష్ వైద్యాధికారి ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయంలో అవగాహన వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు న్నారు. పోషక విలువలతో కూడిన తాజా పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి రోగనిరోదక శక్తి పెంచేందుకు ఆయుష్ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అజిముల్ల, ఎస్‌టిఓ నాగేశ్వరరావు, రాజశేఖర్, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హిమాలయ గురూజీ చేతుల మీదుగా ప్రసాదం పంపిణీ

**వినుకొండ, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మహాశివరాత్రి వేడుకలు శాంతి ఆశ్రమ ట్రస్ట్, హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి గ్రామం సాయి బృందావనం వద్ద ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, పాల్గొన్న భక్తులు, ప్రజలకు గురూజీ ధన్యవాదాలు తెలిపారు. గురూజీ స్వహస్తాలతో తయారు చేసిన పులిహోర ప్రసాదం 7 వేల ప్యాకెట్స్‌ను నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులకు అందజేశారు. శాంతి ఆశ్రమ ట్రస్ట్ నిర్వహణ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సిపిఐ నిరసన

**రొంపిచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రొంపిచర్లలో అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రొంపిచర్లలో సిపిఐ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వైదన వెంకట్ పాల్గొని మాట్లాడారు. తరచుగా రొంపిచర్ల హైవేపై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పలువురు ఈ ప్రమాదాల కారణంగా క్షతగాత్రులు అవుతున్నారని, చనిపోతున్నారని తెలిపారు. గ్రామస్తులు, ప్రయాణికులు, వాహనదారులు ఎన్నో సంవత్సరాలుగా భయాందోళనకు గురవుతున్నారన్నారు. హైవే రోడ్డుపై అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కార్యక్రమంలో వైదన వెంకట్‌తో పాటు అంజిరెడ్డి, సుబ్బరాజు, వెంకటేశ్వరరావు, పిడెం హుస్సేన్, జమ్మలమూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# అమ్మ భాషను మరువవద్దు

**నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** అమ్మ భాషను మరువవద్దని శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు అధ్యక్షతన తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, దువ్వూరి రామిరెడ్డి, త్యాగరాజు, పద్యాల వెంకటరెడ్డి, వేమన మహేష్, నరేంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు. మాతృభాష గొప్పతనాన్ని తెలియజేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. తెలుగుభాషకు మరే ఇతర భాష సాటి రాదన్నారు. తెలుగుభాషపై పట్టు సాధించాలని సూచించారు. అదే విధంగా ఇతర భాషలను నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చంద్రమౌళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మట్కా కేసులో ఇరువురు అరెస్ట్

**నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మట్కా కేసులో పట్టణానికి చెందిన ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెబ్ పోలీసులు మట్కా ఆడుతున్నారనే సమాచారంతో మాలిక్ అనే వ్యక్తితో పాటు మరొకరిని అరెస్ట్ చేసి టూటౌన్ పోలీసులకు అప్పగించారు. అయితే మాలిక్ అనే వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా మాలిక్ మాట్లాడుతూ పోలీసులు తనను కొడతారనే భయంతో ఎలుకల మందు తిన్నట్లు తెలిపారు. టూటౌన్ పోలీసులు తనను కొట్టినట్లు ఆయన తెలిపారు. వారి కుటుంబసభ్యులు మాట్లాడుతూ మాలిక్‌ను అన్యాయంగా ఇరికించినట్లు ఆరోపించారు. దీనిపై టూటౌన్ పోలీసులు మాట్లాడుతూ తాము ఎవరిని కొట్టలేదని, మట్కా కేసులో సెబ్ పోలీసులు ఇరువురు వ్యక్తులను తమకు స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

# వైకాపాలో అన్ని వర్గాలకు సముచితస్థానం

**మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ జాబితాలో బడుగు, బలహీన వర్గాలకు



ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షిస్తూ మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే పట్టణంలోని కోదండ రామాలయం వద్ద వడ్డెర సంఘీయులు కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వడ్డెర సామాజిక వర్గీయుడు చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్సీ జాబితాలో చోటు దక్కడంపై మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురకా కిషోర్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘీయులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాదినేని చౌదరయ్య పాఠశాలనందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పాఠశాలల విద్యార్థుల క్రీడాపోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిన ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. తొలుత పాఠశాలలో ఉన్న సాదినేని చౌదరయ్య వి గ్రహనికి జాన్‌సైదా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ, క్లబ్ అధ్యక్షుడు రాఘవయ్య, స్కూల్ డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, క్లబ్ డైరక్టర్లు భాస్కర్‌రెడ్డి, చే బ్రోలు మస్తాన్‌రావు, ఆలా దాసునాయన, కెఎస్‌ఆర్‌ఎటి రాజు, వైసిపి నాయకులు గొంటు శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆంజనేయ, పోలేరమ్మ దేవతల వార్షిక బ్రహ్మోత్సవాలు

అచ్చంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : అచ్చంపేట మండలం చామర్రు గ్రామంలో కొలువైయున్న శ్రీ వరసిద్ద వినాయక నాభిశిల (బొడ్రాయి) శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర, అభయ ఆంజనేయ,



పోలేరమ్మ దేవతల నవమ వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి వేడుకల్లో పాల్గొని స్వామివార్లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారికి, అమ్మవారికి పూజలు నిర్వహించారు. సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకుని కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌ను వైసిపి పార్టీ ప్రకటించిన సంగతి విదితమే. కాగా మంగళవారం ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కుమారుడు పిడుగురాళ్ల జడ్‌పిటిసి జంగా కోటయ్య రాజశేఖర్‌ను ఆయన నివాసంలో కలిసి సత్కరించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి పార్టీ నాయకులు పాల్గొని రాజశేఖర్‌ను అభినందించారు.



మాజీ శాసనసభ్యుడు, శాసనసభ్యుల కోటాలో ఎంఎల్‌సి అభ్యర్థిగా పార్టీ నిర్ణయించిన మర్రి రాజశేఖర్‌ను పల్నాడుజిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ మిట్టపల్లి రమేష్ మంగళవారం రాజశేఖర్ స్వగృహంలో కలసి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వైసిపికి వెన్నెముకగా నిలిచిన మర్రి రాజశేఖర్‌కు ఎంఎల్‌సిగా సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో బెర్త్ లభించవచ్చునని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మిట్టపల్లి రమేష్‌తో పాటు నరసరావుపేట పట్టణ వైసిపి నాయకుడు వక్కలగడ్డ సురేష్, ఎస్‌కె ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



# నియంత పాలన చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు

### మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** ఈ రాష్ట్రంలో పరిపాలన హిట్లర్‌చేసిన విధంగా నియంత పాలన చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరుఅని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేకపాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసిపికి వణుకు పుడుతుందన్నారు. వైసిపివారు ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులుచేసి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. టిడిపి కార్యాలయంపై దాడిచేసి, వాహనాలను ధ్వంసంచేసి, టిడిపి నాయకులపై వైసిపి అరాచకశక్తులు చేసిన దాడిని చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనేది స్పష్టం అవుతున్నదని ప్రత్తిపాటి తెలిపారు. రక్షణ కల్పించాలిసిన పోలీసులు వైసిపి సానుభూతిపరులవలే వ్యవహరించడం అప్రజాస్వామికమని ప్రత్తిపాటి అన్నారు. వారు చేసే ఇలాంటి నియంతపాలనపై గవర్నర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు.



# గణపవరంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమిఖర్మ 43వరోజు కార్యక్రమం

**నాదెండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరంలో టిడిపి ఆధ్వర్యంలో జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, మాజీ మంత్రి ప్రత్తిపాటి పిలుపుమేరకు నిర్వహించిన ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి 43వ రోజు కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఇదేమిఖర్మ కరపత్రాలను పంచుతూ, రాష్ట్రంలో ప్రజలు ఎ విధంగా మోసపోతున్నారో అనే అంశాన్ని ప్రజలకు వివరించారు. ప్రజలు నుంచి సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అని వేడుకుంటే జగన్‌కు అవకాశం ఇచ్చారనే విషయం బహుశా జగన్ మర్చిపోయి ఉంటారని, నిత్యావసర వస్తువలు ధరలు 100కు 100శాతం పెరిగాయని, అదేవిధంగా మద్యంధరలు, మాదకద్రవ్య సమస్యలు, నాసిరకం మద్యం, ఇసుకమాఫియా, తాగునీటి సమస్య, అవినీతి, మహిళల భద్రత, కరెంటు ధరలు, రోడ్లు, నిధుల దుర్వినియోగం, రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, మద్య నిషేధ హామీని అమలుచేయకపావడం, రాజధానిపై పూటకోమాట, కులమతాల పేరుతో ప్రజలమద్య విద్వేషాలు రెచ్చగొట్టటం తదితరఅంశాలతో రాష్ట్రంలో అసమర్ద పరిపాలన జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నాడని ఆయన ప్రజలలో విశ్వాసం కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నారా లోకేష్‌కు సంఘీభావం తెలిపిన టిడిపి కౌన్సిలర్ శివకుమారి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో 37వ వార్డు టిడిపి కౌన్సిలర్ పాములపాటి శివకుమారి మంగళవారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా లోకేష్‌ను సత్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మికులు అండగా ఉన్నారని తెలిపారు. లోకేష్‌కు రాష్ట్ర ప్రజలనుంచి విశేషమద్దతు లభిస్తుందని, వైసిపి నేతలు సైతం లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి గెలుపు ఖాయమన్నారు.



# రీసర్వే పనుల రికార్డుల పరిశీలన

**నాదెండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ మండలంలో జరుగుచున్న భూమి రీసర్వే పనుల రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా గొరిజవోలు గ్రామ పరిధిలో జరుగుచున్న రీ సర్వే పనుల రికార్డులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సర్వేయర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎవి రమణ, మండల సర్వేయర్లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అచ్చంపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

**అచ్చంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన విధానాలు, చేసిన సంస్కరణలు పేదల పాలిట వరాలుగా మారాయని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట సచివాలయం-1 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈ ప్రభుత్వంలో గత మూడేళ్ళలో అందించిన సంక్షేమ పథకాలు, కుటుంబాల వారీగా పొందిన లబ్దిని వివరించారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాల ద్వారా ఎంత సంక్షేమం లబ్ది చేకూరిందో తెలియజేశారు. వీటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలున్నాయా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వ పాలనలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలలో పేదల జీవితాల్లో వెలుగులు విరబూస్తున్నాయన్నారు. పేదల కోసం కష్టపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ కృష్ణ రజినినాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప సర్పంచ్ జానీ, బాబు, సాయిరెడ్డి, అంబటి నారాయణ పాల్గొన్నారు.



# సిసిఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా వల్లెం చెన్నకేశవ

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** వినియోగదారుల సమన్వయ సమితి (సిసిఐ) రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావుని నియమించారు. సోమవారం విశాఖపట్నం వైష్ణవ్ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ నందు సిసిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జాతీయ వినియోగదారుల సమన్వయ సమితి జాతీయ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ హరిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సిసిఐ జాతీయ స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినియోగదారుల హక్కుల కోసం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని వారు కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు కల్తీ ఆహార పదార్థాల గురించి, రసాయనాల వినియోగం గురించి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినియోగదారుల హక్కుల చట్టం కోసం పని చేస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి కార్యాలయంపై దాడికి ఖండన

**క్రోసూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** టిడిపి కార్యాలయంపై దాడిని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నలజాల సదాశివరావు, తెలుగురైతు అధ్యక్షులు తోక వెంకట్రావులు ఖండించారు. మంగళవారం వారు ప్రకటనను విడుదల చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంలో దాడి జరిపి కార్యాలయం ఎదుట వాహనాలను తగులపెట్టారని తెలిపారు. పోలీసుల ఎదుట ఇదంతా జరుగుతున్నా వారు ప్రేక్షకపాత్ర వహించారని తెలిపారు. గన్నవరంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తల ఇళ్ళపై దాడులకు దిగుతున్నారని తెలిపారు. పోలీసులు టిడిపి వారికి రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. దాడులను ఎందుకు అరికట్టడం లేదని వారు ప్రశ్నించారు. దాడులు చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# గృహ సారథులే ఎన్నికల రథ సారథులు కావాలి

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో గృహసారథులే వైఎస్సార్‌సీపీని గెలిపించే రథసారథులు కావాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట సాయిబాబా కళ్యాణ మండపంలో మండల పరిధిలోని వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో అందరి నమ్మకం జగన్ పై ఉంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం గృహసారథులపై పెట్టుకున్నారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రతి ఇంటి నుంచి విపక్షాలకు వినిపించేలా వాలంటీర్లు, గృహసారథులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ సాయం అందాలన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వం అవినీతిని..మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించే బాధ్యత అందరిపై ఉందన్నారు. జగనన్నే మా భవిష్యత్తు అన్న కార్యక్రమం మార్చి 18 నుంచి ప్రారంభిస్తున్నామని చెప్పారు. వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలన్నారు. వారిని జగన్‌కు మద్దతు ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి వాలంటీర్లకు ఇద్దరు గృహసారథులు, ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను పార్టీ తరపున నియమించామన్నారు. వీరంతా గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు. ఇచ్చిన హామీలను చంద్రబాబు తుంగలో తొక్కిన విధానంతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన సిఎం జన్‌మోహన్‌రెడ్డి గురించి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో గడపగడపకు మన ప్రభుత్వం మరింగ వేగంగా పూర్తి చేస్తామని ఆ తర్వాత మరోసారి గ్రామాల్లో పర్యటిస్తానని చెప్పారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 30 ఏళ్ళలో జరగని అభివృద్ధిని ఈ మూడున్నరేళ్ళలో సుమారు రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. గతంలో ఏ పాలకులైనా ఇందులో కనీసం పది శాతమైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న కృష్ణానదిపై బ్రిడ్జి కూడా మంజూరైందన్నారు. అమరావతి - బెల్లంకొండ డబుల్ లైన్ రోడ్డు కూడా మంజూరైందన్నారు. వీటికి త్వరలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన జరుగుతుందని చెప్పారు.



# బీసీ రిజర్వేషన్ సాధనకై కోటి సంతకాల సేకరణ

### : ఆలా రామకృష్ణారావు

**పెదకూరపాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బీసీలకు జనాభా ప్రాతిపదికన 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, 1952 తరువాత ఇంతవరకు బీసీ కులజనగణ జరగలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా మైనార్టీ ప్రజలైన బీసీలకు అన్యాయం జరుగుతుందని పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఇన్‌ఛార్జి ఆర్కే అన్నారు. జనాభాలో బీసీలు 50 శాతం పైగా ఉన్నా ఇంకా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కుల జనగణ చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రేపటి నుండి బీసీ కుల జనగణ చేపట్టాలని పెదకూరపాడు నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.



# మర్రి రాజశేఖర్‌కు ఘనసత్కారం

**క్రోసూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీగా పోటీలో నిలిచిన మర్రి రాజశేఖర్‌ను పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు షేక్.మస్తాన్, మర్రి ప్రసాద్‌రెడ్డి, మంగిశెట్టి కోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుండి మర్రి రాజశేఖర్ ఎనలేని సేవలందించారని తెలిపారు. అదే విధంగా గుంటూరు జిల్లాలో పార్టీ పటిష్టతకు ఆయన కృషి చేయడం జరిగిందన్నారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గౌరవ స్థానాన్ని కల్పించారని తెలిపారు. త్వరలో ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ముందస్తు శుభాకాంక్షలను నాయకులు షేక్.మస్తాన్, మర్రి ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరావులు తెలియజేశారు.



# జగనన్నకాలనీల్లో మౌళిక వసతులు

### సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ

**కొల్లిపర, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ప్రభుత్వం జగనన్నకాలనీల్లో మౌళిక వసతులు కల్పిస్తుందని, కావున లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరు జగనన్నకాలనీలో గృహ నిర్మాణాలను ఆమె పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గీతాంజలిశర్మ మాట్లాడుతూ అధికారులు జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండల స్థాయి అధికారులు ప్రతి ఒక్క లబ్ధిదారునికి గృహ నిర్మాణాలపై అవగాహన కలిగించారు. అనంతరం తూములూరులో నూతన పెట్రోల్‌బంకు నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో తూములూరు సర్పంచ్ అరుణాబాయ్, ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు, తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ కట్టా వరప్రసాద్, సెక్రటరీ రవిశంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వర అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవం

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** పట్టణంలో శాఖా గ్రంధాలయలో జ్ఞానేశ్వర అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిపి దాసరి చిట్టిబాబు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ప్రముఖ సాహితివేత్తలు డాక్టర్ పివి సుబ్బారావులు పాల్గొని మాతృభాష దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం దార్ల బుజ్జిబాబు రచించిన అడవితల్లి తీర్పు పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గేర యాకోబు, పొనుగుబాటి బుల్లిబాబు, బెజ్జం రవిబాబు, బుల్లిబాబు, పి ఉదయ్, కె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుమాక, ఉండవల్లిలో కాంగ్రెస్ పాదయాత్రలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాక, ఉండవల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రలు కొనసాగుతున్నాయి. మంగళవారం పెనుమాక, ఉండవల్లిలో పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పాదయాత్రలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పఠాన్ సుభాని, కాంగ్రెస్ నాయకులు కృష్ణచౌదరి, గోలి సాంబశివరావు, కొప్పాల శ్రీరామ్మూర్తి, మాణిక్యా కృష్ణయ్య, గుడిపాటి అర్జునరావు, ఆదియ్య, పోతురాజు, శ్రీను నాయక్, సంజీవరెడ్డి, రంగారావు, దర్శి శ్యామ్యూల్, ఇష్టంశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# తేళ్ళ నారాయణ విజ్ఞానకేంద్రానికి శంకుస్థాపన

**పెదనందిపాడు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తేళ్ళ నారాయణ విజ్ఞానకేంద్రం శంకుస్థాపన కార్యక్రమం పెదనందిపాడులోని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డప్పులపూడి రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పెదనందిపాడు ప్రాంతం జాతీయోద్యమాల్లో పన్నుల నిరాకరణ ఉద్యమం పెద్దఎత్తున జరిగిందని, నల్లమడ రైతు పోరాటాలు అనేకం జరిగాయన్నారు. ప్రస్తుతం గుంటూరు చానల్ పర్చురు వరకు పొడిగించాలని గిట్టుబాటు ధరల కోసం రైతుల పోరాటలు, కౌలు రైతుల సమస్యల మీద అనేక పోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఈ విజ్ఞానకేంద్రం నిర్మాణానికి గ్రామ పెద్దలు ప్రజల సహకరించాలని తెలిపారు. సీపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కృషిచేసిన పాలపర్రుకు చెందిన తేళ్ళ నారాయణ పేరుతో విజ్ఞానకేంద్రం ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ విజ్ఞాన కేంద్రంలో ప్రధానంగా విద్యార్థులపోటీ పరీక్షల శిక్షణ, మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం, ట్యూషన్ పాయింట్ వంటి బహుముఖ కార్యక్రమాలు నిర్వహణతోపాటు, వివిధ ప్రజాసంఘాలు నడిపే ఉద్యమాలకు కేంద్రంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పారి శ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు, మదన రాఘవయ్య ప్రసంగించారు. నర్రా బాలకృష్ణ, కృష్ణమూర్తి, ఆచారి హరిబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సుబ్బారావు, శివనాగేశ్వరరావు, రామారావు, రమణ, యానాదులు, వెంకటేశ్వరరావు, శేషగిరిరావు, భువనేశ్వరీ, సుధీర్, సురేంద్ర, రమేష్ బాజీ రామారావు మేస్త్రీ, రవి, సాయిప్రసాద్ పాల్గొన్నారు.




# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పట్టణంలోని బీసీ సంఘ కార్యాలయంలో బీసీలకు 18కి 11 ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బీసీ సంఘాల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి తీసుకోని సహాసోపేత నిర్ణయం బీసీల విషయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారని కొనియాడారు. 52 శాతం ఉన్న బీసీ జనాభాకి 62 శాతం బీసీలకు శాసనమండలికి కేటాయించడం బీసీల జీవితాల్లో ఒక సువర్ణ అధ్యాయనం అని అన్నారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పల్లపు ధర్మారావు, పులహరి బానోజి, దుగ్గి భద్రయ్య, కుమ్మరి దస్తగిరి, గుంటూరు గోవిందు, విప్పర్ల కొండలు, వై.శ్రీనాథ్, పిక్కిలి శివ, గొట్టం వెంకటేష్, తేలనీళ్ళ అప్పయ్య, కాటమాల కుమార్, ఎన్.నాగరాజు, గుర్రం కృష్ణ, కలిదిండి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# యేసురత్నంను కలిసిన వడ్డెర సంఘం నాయకులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి యేసురత్నంను ఎమ్మెల్సీగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ వడ్డెర సంఘం నాయకులు యేసురత్నంను కలిసి దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు యేసురత్నంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వడ్డెర కులానికి మొట్టమొదటి సారిగా ఎమ్మెల్సీ కేటాయించి శాసనమండలిలోకి అడుగిడడం వడ్డెర సామాజిక వర్గం మొత్తానికి లభించిన గౌరవంగా భావిస్తుందన్నారు. యేసురత్నంను కలిసిన వారిలో చల్లా శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా వడ్డెర వెల్ఫేర్ బోర్డు సభ్యులు కొమెర వీరాంజనేయులు, సత్తెనపల్లి నియోజకవర్గ సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులు తన్నీరు శ్రీను, గోగులపాడు సర్పంచ్ గుంజి విజయకుమార్, వేముల కోటేశ్వరరావు ఉన్నారు.



# భావితరాలకు శ్రీశ్రీ సాహసం ఎంతో అవసరం

**పెదకూరపాడు (అమరావతి), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** భావితరాలకు శ్రీశ్రీ సాహిత్యం ఎంతో అవసరమని సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. మంగళవారం తలం బ్రహ్మయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుస్తక పఠనం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. నాడు ఎందరో మేధావులు సాహిత్యం ద్వారా ప్రజలను మేల్కొల్పి సమ సమాజ మార్పు కోసం తోడ్పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి కోటేశ్వరరావు, ఎస్.కె.రఫీ, వెంకటేశ్వరరాజు, పి.సుబ్బారావు, షేక్.మొహుద్దీన్ వలి, పి.సత్యనారాయణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యేడాదిగా ఎటుచూసినా విధ్వంసమే

## 7వేల మంది మృత్యుఒడిలోకి



**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి యేడాది కావస్తోంది. ఫిబ్రవరి 24, 2022 తెల్లవారుజామున సైనికచర్య ప్రారంభమైంది. ఈ చర్యతో ప్రపంచదేశాలు ఉలిక్కిపడ్డాయి. కొద్ది రోజుల్లో ముగుస్తుందిలే అనుకున్న ఆ దాడికి యేడాది పూర్తవుతున్నా, ముగింపు మాత్రం దొరడం లేదు. ఈ క్రమంలో ఎన్నో బాంబులు మోగాయి. క్షిపణులు పేలాయి. ఇళ్లు, జీవితాలు కూలాయి. అప్పటికే ఆఫ్గానిస్థాన్ మానవ సంక్షోభంతో తల్లడిల్లిన అంతర్జాతీయ సమాజం ముందు ఉక్రెయిన్ సంక్షోభం వచ్చిపడింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటి వరకూ ఉక్రెయిన్‌లో వేల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలు వదిలారు. సుమారు 80 లక్షల మంది సొంత ప్రాంతాలను వీడారు. అన్నింటిని వదిలి కొందరు దేశం దాటగా, మరికొందరు స్వదేశంలోనే కాస్త సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో గమ్యం చేరుకోకముందే బాంబుల మోతలో కొందరు మరణించారు. పరాయి దేశం వెళ్లిన యువతుల అక్రమ రవాణా గురించి వార్తలు వినిపించాయి. ఇంకా దారుణం ఏంటంటే, మగవారు యుద్ధం కోసం ఉక్రెయిన్‌లో ఉండిపోతే వారిని వదల్లేక, వారిని మళ్లీ చూస్తామో లేదోనని కుటుంబసభ్యులు దుఃఖించిన దృశ్యాలు ఇంకా ఎవరూ మరవనేలేదు. ఈ క్రమంలో యుద్ధం రెండో యేడాది కొనసాగేలా కనిపిస్తోంది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ గణాంకాల ప్రకా రం, ఫిబ్రవరి 13 వరకు ఉక్రెయిన్‌లో 7,199 మంది సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 11,800 మంది గాయపడ్డారు. ఈ యుద్ధంతో సరఫరా గొలుసు దెబ్బతిన్నది. దాంతో అంతర్జాతీయంగా ఆహార, ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు ప్రపంచంలో నెలకొన్న మాంద్యం భయాలకు ఈ యుద్ధమే కీలక కారణం. ఇక రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం ఇన్ని నెలలు కొనసాగడానికి ప్రధాన కారణం అమెరికా దాని మిత్రదేశాల నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న భారీ సాయము. ఇప్పటి వరకు ఒక్క అమెరికానే 50 బిలియన్ డాలర్ల ఆర్థిక మద్దతు ఇచ్చింది ఇంకా ఇస్తామంటూ తాజా కీవ్ పర్యటనలో అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు. యుకే, జర్మనీ, కెనడా తదితర దేశాలు తమ వంతు సహకారం అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా, రానున్న రోజుల్లో దాడుల పరంగా రష్యా మరింత దూకుడు పెంచొచ్చని అంచనాలు వెలువడు తున్నాయి. మరోవైపు ఎలాంటి దాడులనైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధమని, రష్యా ఆధీనంలోని ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఉక్రెయిన్ చెబుతోంది.

# 26/11 ఉగ్రవాదులు

## లాహోర్‌లోనే తిరుగుతున్నారు జావెద్ అక్తర్




**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** ప్రముఖ కవి, సినీ గేయ రచయిత జావెద్ అక్తర్ పాకిస్థాన్‌ను ఆ దేశంలోనే విమర్శించారు. 26/11 ముంబై ఉగ్రపేలుళ్ల ఘటనను గుర్తుచేసుకున్న ఆయన, ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా లాహోర్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ దుయ్యబట్టారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రముఖ ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ స్మారకార్థం ఇటీవల లాహోర్‌లో ఫైజ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జావెద్ అక్తర్‌కు ఆహ్వానం లభించడంతో ఆయన పాక్‌లో పర్యటించారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఆయన, అక్కడ విలేకరులతో మాట్లాడుతూ భారత్-పాక్ సంబంధాలు, ముంబై ఉగ్రవాదుల ఘటనను ప్రస్తావించారు. ‘ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. పైగా ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. వాటిని తగ్గించాల్సిన అవసరముంది. మేం ముంబైకి చెందిన వాళ్లం. మా నగరంలో ఉగ్రవాదులు ఎంతటి భీభత్సాన్ని సృష్టించారో మా కళ్లారా చూశాం. వారు నార్వే లేదా ఈజిప్టు నుంచి వచ్చిన వారు కాదు. వాళ్లు ఇంకా మీ దేశంలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నారు కదా. అలాంటప్పుడు భారత్ దాని గురించి ఫిర్యాదులు చేసినప్పుడు మీరు దాన్ని ప్రతికూలంగా తీసుకోవాల్సిన అవసరం లేదు’అని అక్తర్ వ్యాఖ్యానించారు.ఇ క భారత ఆర్టిస్టులను పాక్‌లో గౌరవించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ‘నుశ్రత్ ఫతే అలీ ఖాన్, మెహదీ హసన్ లాంటి పాక్ కళాకారుల గౌరవార్థం మేం పెద్ద కార్యక్రమాలు చేపడుతున్నాం. కానీ లతా మంగేష్కర్ కోసం పాక్ ఎప్పుడైనా ఫంక్షన్ ఏర్పాటు చేసిందా?’ అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విడియోలను కొందు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ప్రస్తుతం ఆ విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2008 నవంబరు 26న పాక్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థకు చెందిన 10 మంది ముష్కరులు ముంబైలోకి చొరబడి నరమేధం సృష్టించిన విషయం విదితమే.

ఈ ఘటనలో 166 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడుల్లో 9 మంది ఉగ్రవాదులను భద్రతా సిబ్బంది హతమార్చారు. మరో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను ప్రాణాలతో పట్టుకోగా, నాలుగేళ్ల తర్వాత 2012లో అతడిని ఉరితీశారు.

# వృద్ధులకు రూ.3 వేల పెన్షన్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్

## నాగాలాండ్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీ



**కోహిమా, ఫిబ్రవరి 21:** నాగాలాండ్‌లో శాంతి, సుస్థిరత, సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. నాగాలాండ్‌లోని దిపూపార్ గ్రామం పబ్లిక్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఖర్గే ప్రసంగించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నాగాలాండ్‌ను గత 20 యేళ్లుగా ఎన్‌డిపిపి,ఎన్‌పిఎఫ్, బిజెపి దోచుకున్నాయని ఖర్గే ఆరోపించారు. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారని, క్రిష్టియన్లపై దాడులు జరుగుతున్నాయని.. మతం, కులం పేరుతో ప్రజలను విడగొడుతున్నారని ఆయన విమర్శించారు. గత తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశంలో విద్వేషాలు, భయాలతో కూడిన వాతావరణం నెలకొన్నదన్నారు. ఈశాన్య నాగాలాండ్‌లో శాంతి, సుస్థిర అభివృద్ధికి కాంగ్రెస్ అన్ని చర్యలు తీసుకుంటుందని ఖర్గే హామీ ఇచ్చారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..వృద్ధులకు నెలకు రూ.3000 చొప్పున పెన్షన్ ఇస్తామని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, గ్రామీణ ఉపాధిహామీ కార్డుదారులందరికీ 100 శాతం చెల్లింపులు జరిగేలా చూస్తామని, ఉన్నత విద్య కోసం విద్యార్థులకు జీరో వడ్డీతో రుణాలు అందిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. మొత్తం 60మంది సభ్యులుండే నాగాలాండ్ అసెంబ్లీకి ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 2న ఫలితాలు వెల్లడి కానున్నాయి.



## కర్నాటకలో ఫోటోల వివాదంలో చిక్కుకున్న ఇద్దరు మహిళా అధికారులపై బదిలీ వేటు

**బెంగళూర్, ఫిబ్రవరి 21:** సోషల్ మీడియాలో ఫోటోలు పోస్ట్ చేసి వివాదానికి కారణమైన మహిళా ఉన్నతాధికారులపై కర్నాటక ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇద్దరు మహిళా అధికారులను ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసింది. ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఫేస్‌బుక్‌లో ఫోటోలు పోస్ట్ చేసిన ఐపిఎస్ అధికారిణి రూపా మౌద్గిల్‌తోపాటు ఆమె భర్త మునీశ్ మౌద్గిల్‌ను కూడా బదిలీ చేసింది. ఇప్పటివరకూ రెవెన్యూ విభాగంలో కమిషనర్‌గా పని చేసిన ఆయణ్ని డిపిఎఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఇద్దరు మహిళా అధికారులపై చర్యలుంటాయని ఆ రాష్ట్ర హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర సోమవారం హెచ్చరించగా..మరుసటి రోజే(మంగళవారం) వారిని బదిలీ చేయడం గమనార్హం. ఐఎఎస్ అధికారిణి రోహిణీ సింధూరీ ఫోటోలను ఐపిఎస్ అధికారిణి రూపా డి. మౌద్గిల్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయడం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. రెచ్చగొట్టేలా ఉన్న ఆ ఫోటోలను గతంలో సింధూరీనే ముగ్గురు మగ ఐఎఎస్ అధికారులకు షేర్ చేశారని రూపా ఆరోపించారు. రూపా ఆరోపణలపై స్పందించిన సింధూరీ..ఆమె మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, నిరాధార ఆరోపణలు చేస్తున్నార్ను అంటూ ఎద్దేవా చేశారు. ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందితాశర్మకు ఇరువురు అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై..అఃలభారత సర్వీస్ నిబంధనలకు కట్టుబడి ఉండాలంటూ ఇద్దరు అధికారులకూ సూచించారు. వీరిద్దరి విషయంలో సంబంధిత ఉన్నతాధిక ారులతో చర్చించిన కర్నాటక ప్రభుత్వం ప్రస్తుతానికి బదిలీ వేటు వేసింది. తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తి రేకిత్తిస్తోంది.

# ప్రపంచదేశాల్లో 67.81 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.91 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, ఫిబ్రవరి 21: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోనే చిన్న దేశాలు మరింతగా సతమతం అవుతున్నాయి. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి మొత్తం 67.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.91 లక్షలమందిచనిపోయారు. మరో 40,677 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.15 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6455 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.14కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.08 లక్షలమందిచనిపోయారు. మరో 7813 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.40కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,582 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,760 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,570 మందిచనిపోయారు. రికవరీలు 12.07 కోట్లవరకూ ఉన్నాయి.మరో 4,57,760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 25,968 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,492 మందిపరిస్థితి మరింతగా విషమించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 95

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,132

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 95 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,132కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,450 మంది కోలుకోగా 1921 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,761కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,409కి చేరగా,79,88,875 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,405కి చేరింది.అందులో 67,57,566మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,443చేరింది. అందులో 40, 32,963మంది కోలుకున్నారు. 40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,782కి చేరింది.అందులో 35,56,683 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# టర్కీలో మరోసారి భారీ భూకంపం

## ముగ్గురు మృతి, 200 మందికిపైగా గాయాలు


ఇస్తాంబుల్, ఫిబ్రవరి21: రెండు వారాల కిందట సంభవించిన భారీ భూకంపం ధాటికి అతలాకుతలమైన తుర్కియేలో మరోసారి భూకంపం వచ్చింది. హతాయ్ ప్రావిన్సులో శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.4 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు యూరోపియన్ మెడిటేరియన్ సిస్మాలాజికల్ సెంటర్ తెలిపింది. తుర్కియే విపత్తు నిర్వహణ సంస్థ కూడా దీనిని ధృవీకరించింది. భూకంప కేంద్రం దక్షిణ టర్కీ నగరం అంటాక్యా సమీపంలోని 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావం సిరియా, ఈజిప్టు, లెబనాన్‌లోనూ కనిపించింది. తాజా భూకంపం కారణంగా ఇప్పటికే బలహీనపడిన భవనాలు కూలిపోయాయి. హతాయే మేయర్ లుత్ఫు సవస్ మాట్లాడుతూ ఇప్పటికే బలహీనపడిన కొన్ని భవనాలు కూలిపోయి శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు నివేదికలు అందాయన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, 200 మంది గాయపడ్డారని టర్కీ హోంశాఖ మంత్రి సులేమాన్ సోయ్‌లూ చెప్పారు. టర్కీ విపత్తు నిర్వహణ సంస్థ మాత్రం ఒకరు మాత్రమే చనిపోయారని, చాలా భవనాలు కూలిపోయినట్లు స్థానికులు చెప్పినా రెండు వారాల కిందట సంభవించిన భూకంపం తర్వాత భయంతో పట్టణవాసులు వేరే చోటకు వెళ్లిపోయారని చెప్పింది. భూమి మళ్లీ కంపించడం మొదలైనప్పుడు నా కాళ్ల కింద భూమి చీలిపోతుందని నేను అనుకున్నాను అని సెంట్రల్ అంటాక్యాకు చెందిన మునా అల్ ఒమర్ అనే ఓ మహిళ కన్నీరు పెట్టుకుంది. ఓ పార్కులో టెంట్ వేసుకుని తన ఏడేళ్ల కుమారుడితో బిక్కుబిక్కుమని గడుపుతోంది. ఇక ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం కారణంగా టర్కీ, సిరియాలో 47 వేల మందికిపైగా మృతి చెందారు. ఒక్క టర్కీలో 41,156 మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది గాయపడ్డారు. 3,85,000 భవనాలు కూలిపోయాయి. భూకంపంతో అతలాకుతలమైన టర్కీకి ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. సహాయక చర్యల కోసం బలగాలను పంపి సామగ్రిని కూడా అందచేస్తున్నాయి. భారత్ నుంచి ఎమర్జెన్సీ సిబ్బంది, వైద్యబృందాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్స్ టర్కీలోని దక్షిణ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. కాగా, భూకంపం బాధితుల్లో 3,56,000 మంది గర్భిణులు ఉన్నారని, వారికి అత్యవసర వైద్యసేవలు అందచేయాల్సిన అవసరముందని ఐక్యరాజ్యసమితి లింగ, పునరుత్పత్తి ఆరోగ్య విభాగం పేర్కొంది. టర్కీలో 226,000, సిరియాలో 130,000 మంది గర్భిణిలు ఉండగా వీరిలో 38,800 మందికి వచ్చే నెలలో ప్రసవాలు జరగనున్నాయి. చాలా మంది సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఓ వైపు శీతల వాతావరణం, మరోవైపు సరైన ఆహారం, తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు.

# నడిరోడ్డుపై మహిళపై కత్తులతో దాడి

**చండీగఢ్, ఫిబ్రవరి 21:** పంజాబ్ ఫిరోజ్‌పుర్‌లోని బజ్ చౌక్‌లో అత్యంత దారుణ ఘటన వెలుగుచూసింది. 50యేళ్ల మహిళపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. బైక్‌పై వచ్చి పట్టపగలే నడిరోడ్డుపై ఈ కిరాతక చర్యకు పాల్పడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా ఏమీ చేయలేక భయంతో పారిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళ రోడ్డుపైనే కుప్పకూలింది. స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే ఈమె ఓ హత్య కేసుకు సంబంధించి కోర్టులో వాంగ్మూలం ఇచ్చి ఇంటికి తిరిగివస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నలుగురు వ్యక్తులు వెనకాల నుంచి దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. మహిళపై దాడి జరిగినప్పుడు ఇద్దరు పోలీసులు కత్తులు చూసి భయంతో వారు వాహనంలో పారిపోయారని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

# చైనా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యాకు మద్దతిస్తే జరిగేది ప్రపంచ యుద్ధమే జెలెన్‌స్కీ

**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చైనాను హెచ్చరించారు. ఆయన ఓ ఇంటర్వ్యూ ఇస్తూ ఒకవేళ చైనా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యాకు మద్దతు ప్రకటిస్తే ఇది ప్రపంచ యుద్ధాన్ని తెచ్చేందుకు కారణమవు తుందని పేర్కొన్నారు. ఆ దేశం రష్యాకు మద్దతు ప్రకటించకుండా ఉండడం తమకు చాలా ముఖ్యమని చెప్పారు. చైనా తమ పక్షాన ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పిన ఆయన, కానీ అది సాధ్యంకాకపోవచ్చని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇక్కడేం జరుగుతోందన్న దానిపై చైనా ఆచరణాత్మక విశ్లేషణ చేసుకోవాలని కోరారు. ఎందుకంటే చైనా రష్యాతో జట్టుకడితే ప్రపంచ యుద్ధం జరిగే పరిస్థితి వస్తుందన్నారు. ఈ విషయం ఆ దేశానికీ తెలుసునని పేర్కొన్నారు. మాల్డోవా అంశాన్ని జెలెన్‌స్కీ ప్రస్తావిస్తూ తనకు అందిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఆ దేశ అధ్యక్షురాలు మైయ సందుకు అందచేసినట్లు వెల్లడించారు. అక్కడ రష్యా అనుకూల వర్గాల తిరుగుబాటుకు యత్నిస్తున్నాయని చెప్పారు. అందుకు ఆమె ధన్యవాదాల తెలిపిందన్నారు. మాల్డోవా రక్షణకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. గత వారం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మ్యూనిక్ రక్షణ సదస్సులో చైనా దౌత్యవేత్త వాంగ్‌యీను హెచ్చరించారు. చైనా నుంచి రష్యాకు పరికరాల సాయం చేసిన వారు పరిణామాలు అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బీజింగ్ నుంచి మాస్కోకు ఆయుధాలు వెళతాయని అమెరికా ఆందోళన చెందుతోంది. ఈ సమయంలో జెలెన్‌స్కీ హెచ్చరికలు రావడం విశేషం.





# బైడెన్ ఉక్రెయిన్ టూర్‌కు సీక్రెట్ ప్లానింగ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్‌లో శీతాకాలం మంచుతెరలు మెల్లగా వీగిపోతున్నాయి. రష్యా దాడి మొదలై దాదాపు ఏడాది కావస్తోంది. హిమపాతం కారణంగా మందగించిన రష్యా దాడులు మళ్లీ ఊపందుకొంటున్నాయి. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. రగులుతున్న యుద్ధక్షేత్రంలో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం అత్యంతి రిస్క్‌తో కూడుకున్న పని. వాస్తవానికి ఈ పర్యటన వెనుక అమెరికాలోని అత్యంత సీనియర్ అధికారుల కొన్ని నెలల ప్లానింగ్ ఉంది. బైడెన్ ఉక్రెయిన్ పర్యటన శ్వేత సౌథం అత్యంత రహస్యంగా ఉంచింది. ఎందుకంటే ఆయన ప్రయాణించే మార్గంలోని గగనతలంపై నియంత్రణ వారి చేతుల్లో లేదు. దీంతో రహస్య ప్లానింగ్ ప్రకరారం బైడెన్ ప్రయాణ తేదీ దగ్గర పడేకొద్ది సీనియర్ అధికారులు ఉక్రెయిన్ ట్రిప్ ప్లానింగ్ కొట్టిపారేస్తూ వచ్చారు. శ్వేత సౌథంలో కూడా ఆయన పర్యటన గురించి అతి తక్కువ మందికి తెలుసు. కీవ్ ప్రయాణానికి అధ్యక్షుడు జో బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌథం సిబ్బంది తమ ప్రణాళిక గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌథం సిబ్బంది తమ ప్రణాళికల గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ అక్కడున్న సమయంలో అనుకోని ఘటనలు ఏవీ చోటుచేసుకోకుండా ఈ చర్యలు తీసుకొన్నారు. దీనిపై మాస్కో స్పందన వెల్లడించేందుకు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సులేవాన్ నిరాకరించారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో భార్య జిల్‌తో కలిసి జోబైడెన్ వీక్ డేట్‌కు వెళ్లారు. కానీ ఆ తర్వాత 36 గంటలు ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. బైడెన్ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లేందుకు ఎప్పుడూ ఉపయోగించే ఎయిర్ ఫోర్స్ వన్ విమానానికి బదులు సాధారణంగా అమెరికా వాయుసేన ఉపయోగించే సి32లో బయల్దేరారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్‌కు చిన్న వెర్షన్. ఆయన వెంట అతి తక్కువ మంది భద్రతా సిబ్బంది, అధికారులు, చిన్న మెడికల్ టీమ్, ఒక రిపోర్టర్, ఒక ఫొటోగ్రాఫర్ ఉన్నారు. వారి వద్ద నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను భద్రతాధికారులు స్వాధీనం చేసుకొన్నారు. విమానం జర్మనీలో రామ్‌స్టెయిన్‌లో అమెరికా సైని స్థావరానికి చేరుకుంది. అక్కడి నుంచి పోలండ్‌లోని జెసోస్ నగరానికి చేరుకుని అక్కడి నుండి ఓ రైలులో 10 గంటలపాటు ప్రయాణించి ఉక్రెయిన్‌లోని కీవ్ చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు యుద్ధక్షేత్రాల్లో పర్యటించడం కొత్తేమీ కాదు. వారి సైనికులు ఉన్న చోట, వారు మద్దతు తెలపడం రివాజుగానే వస్తోంది. బైడెన్ ఇప్పుడు ఉక్రెయిన్‌కు వెళ్లడం కూడాదానిలో భాగంగానే చూడొచ్చు.

# 24న సెషన్స్‌కోర్టు ముందుకు శ్రద్ధావాకర్ హత్య కేసు నిందితుడు అఫ్తాబ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ పూనావాలాను సంబంధిత సెషన్స్‌కోర్టు ముందు విజ్ఞాపనను దాఖలు చేయాలంటూ మేజిస్ట్రేట్ ఆదేశించారు. అయితే కేసు విచారణ సందర్భంగా పూనావాలాను తనకు అందిన చార్జిషీటు కాపీ, అందులోని పేజీలన్నీ సరైనవేనా అని మేజిస్ట్రేట్ అడగగా సరైనవేనని ఆయన బదులిచ్చాడు. ఢిల్లీ పోలీసులు గత నెల 24న కోర్టుకు 6,629 పేజీల భారీ చార్జిషీటు సమర్పించగా దాన్ని ఈ నెల 73న కోర్టు పరిగణనలోకి తీసుకున్నది. ఈ నెల 24న ఈ కేసులో నిందితుడు అఫ్తాబ్ పూనావాలాను సెషన్స్‌కోర్టులో హాజరుపరచాల్సి ఉన్నది. కోర్టులో ఇంతకుముందే రెండు విజ్ఞాపనలు దాఖలు చేసినట్లు అఫ్తాబ్ పూనావాలా తరఫున కోర్టులో వాదనలు వినిపిస్తున్న అడ్వొకేట్ ఎంఎస్ ఖాన్ తెలిపారు. వీటిలో ఒకటి నిందితుడి విద్యార్హత సర్టిఫికేట్లకు సంబంధించింది కాగా, మరోకటి అతడికి చెందిన స్టేషనరీ వస్తువులు.. నోట్‌పాడ్, పెన్సిల్ తదితరాలకు చెందినదని ఎంఎస్ ఖాన్ అన్నారు. అలాగే చార్జిషీట్ సాఫ్ట్‌కాపీ కూడా కోర్టుకు సమర్పించామని ఆయన అన్నారు. అయితే తనకు కేసు సంబంధించిన ఫుటేజీ ఉన్న పెన్‌డ్రైవ్ ఇచ్చారని, ఆ ఫుటేజీ ఓ క్రమం అంటూ లేదని అడ్వొకేట్ ఖాన్ కోర్టుకు తెలిపారు. ప్రాక్టో ఆప్‌లో శ్రద్ధా వాకర్ మాట్లాడుతున్నట్లు ఉన్న 10-12 సెకండ్ నిడివి కల ఫుటేజీలు ఆ పెన్‌డ్రైవ్ ఉన్నాయని అయితే వాటిలో ఆ ఫుటేజీలు ఒకదానితో ఒకటి సంబంధం లేనట్లు ఉన్నాయని ఆయన కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా విచారణ అధికారి బదులిస్తూ.. అడ్వొకేట్ ఖాన్‌కు అందజేసిన చార్జిషీటు సాఫ్ట్‌కాపీని వేర్వేరు ఫోల్డర్లుగా విడగొట్టారని అన్నారు. ఆ సాఫ్ట్ కాపీలో ప్రాక్టో ఆప్ నుంచి సేకరించిన వివిధ ఫుటేజీలు, దర్యాప్తు సందర్భంగా సంఘటన స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న నేరాన్ని రుజువు చేసే ఛాయా చిత్రాలు, ఫొటోలు ఉన్నాయన్నారు. ఈ కేసు దర్యాప్తు సంబంధించిన ప్రతీది అడ్వొకేట్ ఖాన్‌కు అందజేశామని విచారణ అధికారి తెలిపారు. అయితే తనకు చార్జిషీటు, ఎఫ్ఐఆర్ ఫోల్డర్లు ఉన్న రెండు భాగాలున్న పెన్‌డ్రైవ్‌ను విచారణ అధికారి అందజేసినట్లు న్యాయవాడి ఎంఎస్ ఖాన్ అంగీకరించారు.

# కిమ్ చేసిన పనికి ప్రమాదంలో లక్షలాది ప్రాణాలు

సియోల్, ఫిబ్రవరి అణ్వాయుధ పరీక్షలతో ఉత్తర కొరియా తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. అయితే ప్రపంచంలోనే అత్యంత బలమైన అణుసామర్థ్యం కలిగిన దేశంగా ఎదగాలన్న దాని ఆకాంక్ష, సొంత ప్రజలనే కాదు, పొరుగున ఉన్న దక్షిణ కొరియా, చైనా, జపాన్ వాసుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోంది. ఉత్తర కొరియాలోని ‘పుంగేరి’ భూగర్భ అణుపరీక్షా కేంద్రం కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, దీంతో ప్రజలకు రేడియోధార్మికత ముప్పు పొంచి ఉందని సియోల్ ఆధారిత ఓ మానవ హక్కుల సంఘం తన తాజా అధ్యయనంలో పేర్కొంది. ప్యాంగ్యాంగ్ ఏడో అణు పరీక్షకు సిద్ధమవుతోందని వార్తలు వస్తోన్న వేళ ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా, దక్షిణ కొరియా ప్రభుత్వ వివరాల ప్రకారం, ఉత్తర కొరియా 2006-17 మధ్య కాలంలో ఉత్తర హమ్‌గ్యోంగ్ ప్రావిన్స్‌లోని పుంగేరి సైట్‌లో రహస్యంగా ఆరు అణ్వాయుధ పరీక్షలు నిర్వహించింది.

# దేశంలోనే అభివృద్ధిలో రాష్ట్రం నెం.1

## రూ.40 వేల కోట్ల పెట్టుబడులు - సంక్షేమం, ఉపాధి లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్ పాలన

## - డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్

**చిత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దేశంలోనే అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్‌లు పేర్కొన్నారు. జిల్లా వైకాపా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడలతో కలిసి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ తదితరులు

వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్‌లు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తరువాత ఎన్నికల మెనిఫెస్టోలు ఇచ్చిన హామీలు అమలు చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను పట్టించుకోలేదని, ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్ వారికి పెద్దపీట వేసి వారికి రాజ్యాధికారం అప్పగిస్తున్నారు. బీసీలకు ఎమ్మెల్సీ జాబితాలో అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సిఎం వైఎస్ జగన్‌తో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగంలో గొప్ప విప్లవం వచ్చిందన్నారు. మాజీ సిఎం చంద్రబాబునాయుడు మామను వెన్నుపోటు పొడిచిన విధంగా ప్రజలకు మేనిఫెస్టోతో వెన్నుపోటు పొడిచారన్నారు. వాయిస్ లేని నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేయడం హాస్యాస్పదంగా వుందన్నారు. పెట్టుబడుదల సాధనలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. డిపిఐఐటి నివేదిక ప్రకారం 2022 జులై చివరి నాటికి దేశ వ్యాప్తంగా 1.71 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులఉ వస్తే ఒక్క మన రాష్ట్రంకే 40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. గతంలో చంద్రబాబునాయుడు కమీషన్ల కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంను నాశనం చేశారన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి, సొంత జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. నారా లోకేష్ కుప్పం యువగళం పాదయాత్రలో ఒక్క కుప్పంలోనే 40 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారని కుప్పంలో 10 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువులు చూపిస్తే చాలని ఎద్దేవా చేశారు. కుప్పంలో అత్యధికంగా వున్న వన్నెకుల క్షత్రియులకు చంద్రబాబు చేసింది ఏమి లేదని సిఎం వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవుల్లో వారికి ప్రాధాన్యత కల్పించారన్నారు. కరోనా సమయంలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సొంత నియోజకవర్గం కుప్పం ప్రజలను చూడడానికి రాని చంద్రబాబు, నారా లోకేష్‌లు ఇప్పుడు ఓట్ల కోసం జిమ్మిక్కులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తన మామకు వెన్నుపోటు పొడిచినట్లే చంద్రబాబునాయుడు తనను ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వకుండా రెండుసార్లు వెన్నుపోటు పొడిచారన్నారు. ఇప్పుడు తెలుగుదేశం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు సైతం బాబు వెన్నుపోటుకు గురవుతున్నారన్నారు. తన కులం వాళ్లకు పదవులు ఇవ్వడానికి చంద్రబాబు బీసీలకు అన్యాయం చేశారన్నారు. చిత్తూరులో విజయ సహకార పాల డెయిరీ తన స్వార్థం కోసం చంద్రబాబునాయుడు మూసివేస్తే సిఎం వైఎస్ జగన్ పాడి రైతుల కోసం డెయిరీకి మహార్థశ తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. అలాగే చిత్తూరు సహకార ఫ్యాక్టరీని చంద్రబాబు అమ్మకానికి పెడితే ప్రస్తుత సిఎం ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి అడుగులు వేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మేయర్ అముద, కుడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య,ఆరోగ్య రంగాల్లో మరో మైలురాయి



## -విజయనగరం ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభానికి

## - జాతీయ వైద్యమండలి అనుమతి మంజూరు

## - మంత్రి విడదల రజని వెల్లడి

**గుంటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య, ఆరోగ్య రంగాల్లో ఎపి మరోమైలురాయి చేరు కున్నట్టు వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన సమావేశంలోమంత్రి మాట్లాడుతూ, విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభించేందుకు జాతీయ వైద్య మండలి (నేషనల్ మెడికల్ కౌన్సిల్) అనుమతి లభించినట్టు తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఎన్ఎంసి బృందం, విజయనగరం ప్రభుత్వం మెడికల్ కళాశాలకు సంబంధించి తనిఖీలు నిర్వహించిందని, అదే సమయంలో అక్కడి నిర్మాణాలు బోధనా,బోధనేత సిబ్బంది, వసతులు,ల్యాబ్‌లు, లైబ్రరీ, హాస్టల్స్, ఆసుపత్రి, బోధనా సిబ్బంది అంశాలను పరిశీలించిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సమకూర్చిన వసతులు, సిబ్బంది నియామకాలతో సహా అన్ని అంశాలపై సంతృప్తి చెందని, ఈ ఏడాది నుంచే తరగతులు నిర్వహించుకోవటానికి అనుమతి మంజూరు చేసిందని పేర్కొనాన్రు. ఈమేకు మంగళవారం ఎన్ఎంసి నుంచి ఉత్తర్వులు ప్రభుత్వానికి అందినట్టు మంత్రి రజనీ వివరించారు. విజయనగరం మెడికల్ కళాశాలకు మొత్తం 150 సీట్లు మంజూరు చేస్తూ అనుమతులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యకళాశాలల నిర్మాణాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మంత్రి రజనీ చెప్పారు. రాష్ట్రంలోమొత్తం రూ.8,500 కోట్లతో మొత్తం 17 మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని సిఎం జగన్ చేపట్టారని, ఉత్తరాంధ్రకు చెందిన విజయనగరం కళాశాలకు తొలి అనుమతి రావటం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. త్వరలో మరో నాలుగు కళాశాలలకు. ఈ ఏడాది విద్యాసంవత్సరం నుంచే రాష్ట్రంలో మరో నాలుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలను కూడ ప్రారంభించాలనే నిశ్చయంతో ఎపి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోందన్నారు. మచిలీపట్నం, ఏలూరు, విజయనగరం, నంద్యాల, రాజమండ్రిలో వైద్యకళాశాలలు ప్రారంభించేలా ఇప్పటికే అన్నివసతులు సమకూర్చుతున్నామని అన్నారు. ఈమేరకు అధికార యంత్రాంగం పనిచేస్తోందని అన్నారు. ఆయా కళాశాలలకు అనుమతులు మంజూరయ్యేలా సిబ్బంది నియామకాలను ఇప్పటికే పూర్తిచేసినట్టు వెల్లడించారు.. నూతన కళాశాలలకు సంబంధించి లైబ్రరీల నిర్మాణం, అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, వైద్యపరికరాల కొనుగోలు వంటి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి రజనీ వివరించారు. 2019లో రాష్ట్రంలో మొత్తం 911 పీజీ సీట్లు ఉండేవని, ఇపుడు ఈసీట్ల సంఖ్య ఏకంగా 1,249కి పెంచుకోగలిగామని అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి సంస్కరణల కారణంగానే ఇలాంటి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.

అంతేకాకుండా ఈ ఏడాదికూడ మరో 637సీట్లు పెంపుదలకు ప్రయత్నాలు సాగుతున్నాయని ఈ ప్రయత్నంలో ఇప్పటికే 90 సీట్లను అదనంగా సాధించగలిగామని మంత్రి రజనీ వివరించారు.

# ప్రగతిపథంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం

## - ఉత్తరాంధ్ర విద్యా కుసుమం - కోస్తా జిల్లాలకు తలమానికం - విదేశీ విద్యార్థులకు నెలవు..

**విశాఖపట్నం (ప్రభాతవార్త)** ఉత్తరాంధ్రాకే కాక మొత్తం కోస్తా జిల్లాలకు తలమానికంగా నిలిచిన విద్యా కుసుమం ఆంధ్ర విశ్వవిద్యాలయం. గత కొంతకాలంగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ప్రత్యేక ఎంఓయూలు చేసుకుంటూ విదేశీ విద్యార్థులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రారంభం నుంచి దినదిన ప్రవర్ధమానమవుతూ... ఇంతింతై.. వటుడింతై అన్న చందంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే కాక కోస్తా జిల్లాల అంతటా విద్యాబీజాలను నాటిన ఘనత ఆంధ్ర విశ్వవిద్యాలయానిది. ఏడాది కాలంగా విశేష ప్రగతిని సాధించింది. పెద్దఎత్తున ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, పలు దిగ్గజ టెక్ కంపెనీలకు కేంద్రంగా మారుతోంది. విదేశీ విద్యార్థుల సంఖ్య వెయ్యి మార్కు దాటిందంటే విశ్వవిద్యాలయం విద్యాప్రగతి ఎంతలా విస్తరించిందో గ్రహించవచ్చు. ఇది కేవలం వైస్‌ఛాన్సలర్ పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ముందస్తు చూపనే చెప్పవచ్చు. ఒక విద్యా విజన్‌తో ప్రసాదరెడ్డి విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో ముందడుగు వేయిస్తున్నారు. ప్రపంచ ఐటి దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. అంతేకాదు ఆయనచేత పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభింపజేశారు. ఏయూ పరిధిలో టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా జరుగుతున్న భవిష్యత్ కార్యక్రమాలను పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థుల కలల సాకారం చేసే వినూత్న భావనలను పరిశీలించి వారితో మమేకమయ్యారు. అంతేకాకుండా 2020లో ఎన్ఇపిలో భాగంగా విశ్వవిద్యాలయం పరిధిలోని 230 అనుబంధ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మరోవైపు పలు విదేశీ విశ్వవిద్యాలయాలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వాటిలో ఐర్లాండ్, జపాన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలలోని ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఏయూ పూర్వ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే దిశగా తీసున్న చర్యలు మంచి ఫలితాలనే ఇస్తున్నాయి. పలు ప్రతిష్టాత్మక పారిశ్రామిక సంస్థలు ద్వారా ఏయూలో చైర్‌ప్రొఫెసర్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తద్వారా విద్యార్థినీ, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందింపజేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. కుమార్ రాజా, సింబయో సిస్ టెక్ సంస్థ, ఎంఎపి వెన్యూస్ సంస్థ, లీ ఫార్మా సంస్థ, పల్స్ సంస్థ తదితర సంస్థలతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. భారతదేశం నుంచి ప్రతీ ఏడాది లక్షలాదిమంది విద్యార్థినీ, విద్యార్థులు విద్య కోసం ప్రపంచంలోని పలు దేశాలకు వెళుతున్నారు. ఇందుకు భిన్నంగా ప్రపంచంలోని పలు దేశాల నుంచి లక్షలాది మంది విద్యార్థులు భారతదేశంలోని విశ్వవిద్యాలయాలకు వచ్చేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. ఈ విశ్వవిద్యాలయంలో ప్రపంచంలోని 50కి పైగా దేశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంఖ్య ప్రతీ ఏడాది విశేష రీతిలో పెరుగుతోంది. ఈ సంఖ్య ఇప్పటికే వెయ్యి మార్కు దాటింది. ఆ విద్యార్థినీ, విద్యార్థులందరూ ఉన్నత విద్యనే అభ్యసిస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, జాంబియా, టాంజానియా, సిరియా, సూడాన్, అంగోలా, సోమాలియా, బంగ్లాదేశ్, నేపాల్, కెన్యా, దక్షిణాఫ్రికా, వియత్నాం, ఇజిప్ట్, పాలస్తీనా తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యతో పాటు ఎంబిఎ, వాణిజ్య శాస్త్రం, న్యాయశాస్త్రం, భౌతిక విద్య, ఆంథ్రోఫాలజీ, అర్థశాస్త్రం మొదలైన విభాగాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్‌రెడ్డి తన మార్కు పాలనతో అంతర్జాతీయ అనుసంధాన వేదికగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దారు. నూతన




పరిశోధనలు, ఆవిష్కరణలు ధ్యేయంగా విశ్వవిద్యాలయంలోని పలు సంస్థలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఇందుకు అనుకూలంగా నూతనంగా పలు సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అవంతీ ఫీర్స్ సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 11 కోట్ల వ్యయంతో రెండు సంస్థలకు ఉపయుక్తంగా మత్స్య అనుబంధ రంగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, పరిశోధన నిమిత్తం చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రముఖ ఫార్మా, పారిశ్రామిక సంస్థ రాంకీ ఎలిమెంట్ విశాఖ ఫార్మా సంస్థతో ఏయూ సంయుక్తంగా ఒక జాయింట్ వెంచర్ కంపెనీని స్థాపించింది. సిరిపురం కూడలిని ఆనుకుని ఫార్మా పరీక్షా, ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సహకారంతో ఏయూ హ్యూమన్ జెనెటిక్స్ విభాగంలో వైద్య జెనెటిక్స్ పరిశోధన ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. ఏయూ పూర్వ విద్యార్థి రవికిరణ్ స్థాపించిన టీకాబ్స్-ఇ సంస్థ ఇటీవల ఏయూలో జీవశాస్త్రం విభాగం వేదికగా జీవశాస్త్ర పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. పూర్వ విద్యార్థి అమల్‌రాజా 3 కోట్ల ఖర్చుతో కోడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే 72 సంస్థలు తమ సేవలను ఏయూలో స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాడు-నేడు కార్యక్రమం సహకారంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం వసతి గృహాలను అభివృద్ధి చేసింది. నాగార్జున వసతి గృహాన్ని 75 లక్షల రూపాయలతో అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. శాతవాహన వసతిగృహానికి కోటి 80 లక్షల రూపాయలతో అభివృద్ధి చేశారు. ఫార్మసీ విద్యార్థుల కోసం కోటి 90 లక్షల రూపాయలతో ప్రత్యేకంగా వసతిగృహాన్ని నిర్మించారు. 12 లక్షల రూపాయలతో ఎంపిపి కాలనీలో విదేశీ విద్యార్థుల వసతిగృహాన్ని అభివృద్ధి చేశారు. 4 కోట్ల 50 లక్షల రూపాయలతో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం నూతన వసతిగృహాన్ని నిర్మించారు. అంతేకాదు.. విద్యార్థినీ, విద్యార్థులకు శారీరక ఉల్లాసం కోసం కూడా దృష్టిపెట్టారు. ఇందుకోసం 72 ఎకరాల భూమిని క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దారు. డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణరాజు ఆర్థిక సహకారంతో ఈ క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరిగింది.

# ఎస్కేయూలో మృత్యుంజయ హోమం

## ప్రభుత్వ సంస్థల్లో హోమాలు నిర్వహణపై వెల్లువెత్తుతున్న నిరసనలు

## వైస్‌ఛాన్సలర్ ఆరోగ్యం కోసమే యాగాలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు

**అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో మృత్యుంజయ హోమం నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కంప్యూటర్ యుగంలో హోమాలు ఏమిటనే వాదనలు ఉన్నాయి. అయితే ఉద్యోగుల సంక్షేమం కోసమే యాగం నిర్వహిస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొ.రామకృష్ణారెడ్డి పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం యూనివర్సిటీలో యాగాలు, హోమాలు చేయకూడదు. గతంలో కొన్ని యూనివర్సిటీల్లో నిర్వహిచడంతో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఆధునిక యుగంలో కూడా మూఢనమ్మకాలు పాటిస్తారా అని విద్యార్థులు పేర్కొంటున్నారు. మేము చదవకుండా పాస్ కావాలంటే హోమంచేస్తే సరిపోతుందా అని విద్యార్థులు పేర్కొంటున్నారు. అయితే హోమాలు గుడిలో నిర్వహిస్తారు. లేదా వారి వారికి సంబంధించిన ఇళ్లల్లో నిర్వహిస్తే సరిపోతుంది కదా అనే వాదనలు యూనివర్సిటీలో ఉన్నాయి. ఉద్యోగుల పేరిట గుడిలో హోమంనిర్వహించాలని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. మొత్తంగా ఈ అంశంపై యూనివర్సిటీలో పెద్ద చర్చ సాగుతోంది. ఈ అంశంపై యూనివర్సిటీ అధికారులు ఒక జీవో జారీ చేసి, డబ్బుల వసూళ్ల కోసం ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను, ఒక జూనియర్ అసిస్టెంట్‌ను నియమించడంపై పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. అయితే యూనివర్సిటీ అధికారులు స్వచ్ఛందంగా ఇవ్వచ్చు. డబ్బులు ఇవ్వకపోయినా పాల్గొనవచ్చు అన్నా కూడా ఈ నిరసనలు ఆగడం లేదు. మొత్తంగా ఈఅంశంపై గవర్నర్ దృష్టికి తేవాలని పలు విద్యార్థి సంఘాలు ఇప్పటికే అమరావతి బయల్దేరి వెళ్లారు. హోమాన్ని అడ్డుకుంటాం : ఎస్కేయూలో మృతు ంజయ హోమాన్ని అడ్డుకుంటామని ఇప్పటికే ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ, ఎన్ఎస్‌యుఐ, విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థల్లో యాగాలు చేయడమేంటని నిలదీస్తున్నారు. అవసరమనుకుంటే గుళ్లో చేయాలని పేర్కొంటున్నారు. లేకపోతే విసి ఇంటిలో చేయాలని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో విసికు గండం ఉందని పేర్కొనడంతో ఆయన క్షేమం కోసమే ఈ యాగాలు చేస్తున్నారని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. మొత్తంగా యూనివర్సిటీలో యాగం నిర్వహిస్తే కచ్చితంగా అడ్డుకుంటామని పేర్కొంటున్నారు. మరోవైపు ఏబివిపి విద్యార్థి సంఘ నాయకులు యాగం నిర్వహించాలని మద్దతు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘ నాయకులు కొట్టుకునే ప్రమాదం కూడా లేకపోలేదు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా యూనివర్సిటీ అధికారులు హోమంకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాగైనా అడ్డుకుంటామని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ఉద్యోగుల సంక్షేమం కోసం యాగం తప్పకుండా నిర్వహిస్తామని విసి పేర్కొంటున్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర

# శాసన మండలిలో సీమ సమస్యలపై గళం వినిపిస్తా

## - బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు

## - అట్టహాసంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్

**అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమ సమస్యలను శాసనమండలిలో గళం వినిపించేందుకై తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని, బిజెపి రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు కోరారు. భారతీయ జనతాపార్టీ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా రాఘవేంద్ర నగరూరు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి బిజెపి నేతలతో కలిసి నామినేషన్‌ను అందించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, మాజీ శాసనసభ్యులు పార్థసారధి, రాష్ట్రప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్‌లు దాఖలు కార్యక్రమానికి బిజెపి నేతలతో కలిసి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైదన్నారు. శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే రాయలసీమ సమస్యలపై శాసన మండలిలో గళం వినిపించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో శ్రీలంకకు మించి ఆర్థిక లోటు ఉందని, అలాంటి పాలన పోవాలంటే బిజెపి పాలన రావాలని వారు ఆకాంక్షించారు. రాయలసీమ ప్రజలు ఆలోచించి, రాయలసీమ అభివృద్ధికై బిజెపికి ఓటు వేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌలి, రాష్ట్ర కార్యదర్శి చింరీజవిరెడ్డి, రాయలసీమ జిల్లాల బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఎల్లారెడ్డి, రామస్వామి, వజ్రభాస్కర్‌రెడ్డి, గుడ్డా శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్‌రెడ్డి, వసుందర, లలిత్‌కుమార , యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, సూర్యప్రకాష్, లక్ష్మినారాయణ, విశ్వేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల గంజాయి పట్టివేత - ముగ్గురు అరెస్టు

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** విశాఖపట్నం నుండి బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్న 10 లక్షల రూపాయల విలువైన గంజాయి ప్యాకెట్లను బంగారుపాళ్యం పోలీసులు పట్టుకొన్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి వెల్లడించిన వివరాల మేరకు... విశాఖ జిల్లా నర్సిపట్నం నుండి అక్రమంగా గంజాయి ప్యాకెట్లను తరలిస్తున్న ఒక



పోలీసులకు పట్టుబడ్డ గంజాయి ప్యాకెట్లు, నిందితులు.

కారును మహాసముద్రం టోల్‌గేట్ వద్ద సిఐ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డిలు పట్టుకొన్నారు. ఆ సమయంలో కారులో ప్రయాణిస్తున్న ఐదు మంది వ్యక్తుల్లో ఇద్దరు పోలీసులను తప్పించుకొని పారిపోగా మిగిలిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. తమిళనాడు రాష్ట్రం హోసూరుకు చెందిన శంబు నర్సిపట్నం నందు 96 కేజీల గంజాయి ప్యాకెట్లను కొనుగోలు చేసి అక్రమంగా బెంగళూరుకు తరలిస్తున్నాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు టోల్‌గేట్ వద్ద కారును ఆపి అందులో వున్న 96 కేజీల గంజాయి(10 లక్షల రూపాయల విలువ) స్వాధీనం చేసుకొన్నట్లు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసులకు పట్టుబడ్డ నిందితులు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన అబ్దుల్ జలీల్(35), కేరళ రాష్ట్రం కాలికట్‌కు చెందిన మురళీధరన్(37), కేరళ రాష్ట్రం కోజికోడ్‌కు చెందిన అభిలాష్(33)లను అరెస్టు చేశారు. గంజాయి కొనుగోలు చేసిన శంబుతో పాటు తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన డ్రైవర్ రమేష్ పరారీలో వున్నట్లు డిఎస్పీ తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ పది లక్షల రూపాయలతో పాటు ఐదు లక్షల రూపాయల విలువైన కారును పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

# చట్టసభలో సమస్యలపై ప్రశ్నించే పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించండి

## - ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పిలుపు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** చట్టసభలో సమస్యలపై ప్రశ్నించే తూర్పు రాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించాలని ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పిలుపునిచ్చారు.మంగలవారం సాయంత్రం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పిడిఎఫ్ తరపున ఐదు మంది ఎమ్మెల్సీలు పోటీలో ఉన్నారని,ఇందులో పట్టభద్రులు ఉపాధ్యాయ నియోజవర్గాలలో పోటీ చేస్తున్న ఎమ్మెల్సీలను గెలిపించాల్సి ందిగా కోరారు.శాసనమండలిలో ప్రజా



సమస్యలతో పాటు,ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,మహిళల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటికి 25 సార్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుపొందుతూ వస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా,పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రం ప్రజల పక్షాన పోరాడుతారని తెలిపారు.పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపు కోసం 250 సంఘాలు బలపరుస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ,కాంట్రాక్ట్ కార్మికులకు,ఇతర వర్గాలకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు.ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేయలేదని,కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేదని,ఉద్యోగులకు సకాలంలో డిఏలు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు.మెగా డిఎస్సీ నిర్వహించకపోవడంతో రాష్ట్రంలో 4 లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు.ఈ సమస్యలపై పోరాడి సాధించుకోవాలంటే..ఖచ్చితంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను ప్రభావితం చేస్తున్న ఆర్జేడి ప్రతాపరెడ్డిపై చర్యలు తీసుకుని ఆయన్ని వెనక్కు పంపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.జయచంద్ర,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్ పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండండి ఆర్టీసీ అధికారులు

**సచివాలయం. ఫిబ్రవరి 21. ప్రభాతవార్త.** ఏ.పి.ఎస్.ఆర్.టి.సిలో త్వరలో ఉద్యోగాలు భర్తీ కానున్నాయని వాట్సాప్‌లో హల్ చల్ చేస్తున్న ఫేక్ న్యూస్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. త ్వరలో ఉద్యోగాలు భర్తీ కానున్నాయని ముందుగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, దానికి కొంత మొత్తం చెల్లించాలని తెలుపుతూ వాట్సాప్‌లో చాలా మందికి ఫేక్ సందేశాలు అందుతున్నాయన్నారు. గతంలో ఇలాగే కొందరు ఫేక్ మెయిల్స్ ద్వారా చాలా మందిని మోసం చేసే చర్యలకు పాల్పడ్డారని, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా చాలా సులభంగా ఇటువంటి ఫేక్ న్యూస్‌లను వాట్సాప్ ద్వారా సందేశాలు పుంపుతున్నారని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అభ్యర్థులు ముందుగానే ఫీజు చెల్లించాలని దానితో పాటు అధార్ కార్డులు, బ్యాంకు ఓ.టి.పి తదితర వివరాలన్నీ అందులో తెలపాలని సూచిస్తూ మోసాలకు పాల్పడుతున్నారనా న్నరు. మీ వివరాలన్నీ సేకరించిన తరువాత సైబర్ మోసాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ప్రజలం దరూ అప్రమత్తమై జాగ్రత్తగా ఉండాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. ఆర్టీసీ ఉద్యోగాల భర్తీ ఉంటే ఆర్టీసీ అధికారులే మీడియా ద్వారా గాని, పత్రికల ద్వారా గాని అందరికీ తెలియజేసి అధికారికంగా ప్రకటిస్తారన్నారు.

# దాడులు మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేవు పోలీస్ అధికారుల సంఘం

**విజయవాడ,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** శాంత్రి భద్రతలు కాపాడుతున్న సిఐ కనకారావు, ఎస్సై, మహిళా పోలీసు సిబ్బందిపై తెలుగుదేశం నాయకుడు పట్టాబి ఆధ్వర్యంలో అల్లరి మూకలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ, ఈ దాడులు మా ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేవని తెలియచేసింది.

ఇటీవల కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ ఎజెండాలను ప్రక్కన పెట్టి తీవ్ర వత్తిడికి లోనై పరోక్షంగా తమ అసహనాన్ని పోలీసువారిపై చూపుతూ, వారి నాయకులు ఇచ్చే సూచనల మేరకు పోలీస్‌వారిని లక్ష్యంగా తీసుకొని భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ప్రజల ధన, మాన, ప్రాణాలు రక్షించే మాపై పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేయడం, భౌతిక దాడులు చేయడం ద్వారా రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా మారుతున్నారన్నారు. ఇకపై ఇటువంటి చర్యలు జరిగితే చట్టబద్ధంగా తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంఘం హెచ్చరించింది.

# అభివృద్ధిలో ఏపి అగ్రగామి: ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

## -2025 నాటికి గుంటూరు సన్నమిర్చి ఎగుమతులు రూ.4,661 కోట్లకు పెంచాలని ప్రభుత్వ కార్యాచరణ



**గుంటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని , ఒక పక్క సంక్షేమాన్ని అందిస్తూ, మరోవైపు అభివృద్ధి బాటలో నిలిపేలా పటిష్ట ప్రణాళికను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని వైకాపా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గుంటూరు ప్రాంతీయ సమన్వయ కర్త కార్యాలయంలో తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.. సిఎం జగన్ పాలనలో రాష్ట్రం పారిశ్రామికంగా ఆర్థికంగా దేశంలోనే అత్యధిక పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు దూసుకెళ్తోందన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఏపీ 2021-22లో రాష్ట్రం 11.43శాతం జిఎస్‌డిపితో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఉందని దేశ జిడిపి 8.7 శాతంగా, ఏపి రాష్ట్ర జిఎస్‌డిపి కేంద్రం జీడిపి కంటే 2.73శాతం ఎక్కువని తెలిపారు.. కోవిడ్-19 సమయంలో భారత దేశవృద్ధి రేటు -6.60శాతం నమోదైన సందర్భంలో కూడా ఏపి 0.08 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. రాష్ట్రం తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కన్నా 38.5శాతం ఎక్కువని, దేశంలోనే మన రాష్ట్రం తలసరి ఆదాయంలో 6వస్థానంలోఉందని అన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో 2018-19లో 5.36శాతం వృద్ధి రేటు ఉంటే, ప్రస్తుత సిఎం జగన్ పాలనలో 2021-22నాటికి 11.43శాతం వృద్ధి రేటు నమోదు చేసిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం నమోదు అవుతున్న వృద్ధిరేటు దీనికి సూచిక అన్నారు. రాష్ట్రం పురోగతిలో ఉందో తిరోగమనంలో ఉందో ఈ వృద్ధిరేటు ఆధారంగా తెలియదా లేదా అంటూ తెదేపా అధినేత చంద్రబాబునుద్దేశించి ప్రశ్నించారు.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, పెట్టుబడులను రాబట్టటంలో ఏపి 5వ స్థానంలో ఉందని, పారిశ్రామిక సంస్థలు ఏర్పాటుచేయటంలో 3వస్థానంలో ఉందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, ఏపి ఈ రెండింటిలోనూ మొదటిస్థానంలో ఉందని అలాగే జూన్ 2022లో టైర్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే మొదటి అయిదు కంపెనీల్లో ఒకటైన ఎటీసి అలయన్స్ టైర్స్ రూ.1,240 కోట్లతో విశాఖలో ప్లాంట్ కోసం పెట్టుబడి పెట్టిందన్నారు. హైదరాబాద్‌ను క్రెడిట్ కోసం నేనే నిర్మించానని చెప్పుకుని, ఎల్లవేళలా పబ్బం గడుపుకునే చంద్రబాబుకు 40 ఏళ్ల అనుభవానికి సాధ్యం కాని అభివృద్ధిని యువనాయకుడైన జగన్మోహన్‌రెడ్డి 3 ఏళ్లలో చేసి చూపారని, పారిశ్రామిక రంగంలో ఏపి పరుగులు తీస్తుందని రెండింటికీ తేడీ గమనించాలని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా 4సంవత్సరాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోఏపి దేశంలోనే మొదటిస్థానంలో ఉందని అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించటంలో భారతదేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం లభించటం మనకు గర్వకారణం అన్నారు. ఈ తరం యువతకు అవకాశాలు సృష్టించి రాబోయే తరం వారికి మార్గం సుగమం చేస్తున్నామని అన్నారు. రైతులు మోసపోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్న ఏకైక రాష్ట్రం ఏపినే అన్నారు. 70 కంటే ఎక్కువ అర్బన్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటయ్యాయని అన్నారు. ఇప్పటికే ఉన్న 32 క్లినిక్కులు మరింత అభివృద్ధి చెందాయని తెలిపారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 49.91 కిమీ మేర విస్తరించిన పేరేచర్ల-కొండమోడు రహదారి రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గతవారంలో గుంటూరుజిల్లా పరిషత్ రూ.1,154.47 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించిందన్నారు.

# ప్రతి ఏడాది అంతర్జాతీయ తెలుగు భాషోత్సవాలు

## ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డి - రెండు రోజుల తెలుగు భాషోత్సవాలు ప్రారంభం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా రెండు రోజుల తెలుగు భాషోత్సవాలు మంగళవారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం, సమైక్య భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో తెలుగు ప్రాశస్త్యాన్ని



చాటిచెప్పారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ఇంత పెద్దఎత్తున నిర్వహించడానికి దారి తీసిన నేపథ్యాన్ని వివరించారు. మాతృ భాషా దినోత్సవాలు ప్రతి సంవత్సరం అందరూ ఎంతో కొంత నిర్వహించినా విశ్వవిద్యాలయ స్థాయిలో ఇంత భారీగా నిర్వహించడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు ప్రారంభించిన టిఎల్ఎన్ సభా మందిరానికి ఎంతో విశిష్టమైన చరిత్ర ఉన్నదని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశం ఈ హాలులోనే జరిగిందని, అటువంటి ఘనమైన చరిత్ర కలిగిన ప్రదేశంలో అంతర్జాతీయ తెలుగు ఉత్సవాలు మరింత ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్నారు. తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ ఉత్సవాలను ఇక ప్రతి ఏటా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు.

విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతి జర్రా అప్పారావు అతిథులను పరిచయం చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం తొమ్మిదిన్నర దశాబ్దాలుగా తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. విశ్వవిద్యాలయంతో పాటు సంయుక్తంగా ఈ వేడుకలను నిర్వహించిన సమైక్య భారతి గౌరవాధ్యక్షుడు, ఇస్రో సైంటిస్ట్ అయిన మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్ తరహాలో తెలుగు భాషోత్సవాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము ప్రతిపాదన తెలిపిన వెంటనే వైస్ చాన్సలర్ ఖర్చుకు వెనుకాడకుండా ఈ ఉత్సవాలు నిర్వహించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ప్రతి విశ్వవిద్యాలయంలోను ఏటా ఈ మాతృ భాషాదినోత్సవాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు ముఖ్యులను ఆహ్వానించి వారి చేత ప్రసంగాలు చేయిస్తున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ పండితులు ఆచార్య శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ నేను, మేము అనే పదాలు ప్రతి భాషలోను ఉన్నాయని, కానీ అందరి మంచిని కోరే మనం అనే పదం మన తెలుగులోనే ఉన్నదని చెప్పారు. అమ్మ అనే మాట కూడా తెలుగులోనే ఉన్న గొప్ప పదమని, ఇలా మన తెలుగు అన్ని భాషల కంటే ఎంతో ప్రత్యేక మైనదని వివరించారు. ఎన్ని భాషల పదాలనైనా తెలుగు చాలా తేలికగా తనలో ఇముడ్చుకుంటుందన్నారు. ఫ్రెంచి జాతీయుడైన ప్యారిస్ కు చెందిన ప్రొఫెసర్ డేనియల్ నేజర్స్ ప్రత్యేక అతిథిగా హాజరై తాను తెలుగు ఎంతో కష్టపడి నేర్చుకొని పరిశోధన కూడా చేసినట్టు తెలిపారు. ఆచార్య కె.శ్రీనివాస్, ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య, ఎ.నరసింహారావు ప్రభృతులు కార్యక్రమంలో ప్రసంగించారు. తర్వాత సాయంత్రం వరకు మరో మూడు సభా మందిరాలలో తెలుగు ప్రాశస్త్యాన్ని తెలిపే ప్రసంగాలతో సమావేశాలు నిర్వహించారు. ఈ ప్రసంగ సమావేశాలు బుధవారం కూడా కొనసాగుతాయి. కార్యక్రమం ప్రారంభానికి ముందు డా.మూర్తి రేమెళ్ల బృందం పద్యపఠనంతో నగర సంకీర్తన నిర్వహించారు. డా. వెలుదండ నిత్యానందరావు, డా. దేవులపల్లి పద్మజ, డా.కె.శ్రీనివాస్, డా. విజయాదిత్య ప్రభృతులు ప్రసంగాలు చేశారు.

# ఎమ్మెల్సీఅభ్యర్థిగా కుంభ రవిబాబు నియామకం అభినందనీయం




**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** అత్యంత వెనుకబడ్డ గిరిజన ప్రాంతం నుండి ఉన్నత విద్యావంతుడిగా, శాసనసభ్యునిగా పనిచేసి ప్రస్తుతం తొలి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తున్న డాక్టర్ కుంభా రవిబాబును గవర్నర్ కోటా కింద శాసనమండలి ప్రజాప్రతినిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహనరెడ్డి ఎంపిక చేయడం రాష్ట్రంలోని లక్షలాది మంది గిరిజనులకు గర్వకారణమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, జిల్లా విశ్రాంత ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మొగిలి వెంకటేశ్వర్లు పేరొ ్కన్నారు. స్థానిక అమరావతిరోడ్డు శ్రీనగర్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీగా డాక్టర్ కుంభా రవిబాబు ఎంపికైన సందర ్భంగా అభినందన సభ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార ్యదరి మేండి రాంబాబు అధ్యక్షతన జరిగిన గిరిజనుల సమావేశంలో రాష్ట్ర నాయకులు తుళ్ళూరు మండలం వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలపర్తి రామారావు మాట్లాడుతూ గిరిజన నాయకుడిగా డాక్టర్ రవిబాబు దశాబ్దాలుగా తమ సమస్యలపై పోరాడుతూ గిరిజనులందర్ని ఏకతాటిపై నడుపుతున్నారని చెప్పారు. అజాత శత్రువైన డాక్టర్ రాంబాబుకు త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం లభిస ్తుందని భావిస్తున ్నట్లు చెప్పారు. డాక్టర్ రవిబాబు మంత్రిగా ఉంటే గిరిజన తండాలతోపాటు మైదాన ప్రాంతంలో ఉండే లక్షలాదిమంది గిరిజనుల సమస్యలు అనేకం పరిష్కరించబడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా రామకృష్ణ, వజ్రగిరి కొండలు, కొజా ్జ వెంకటేశ్వర్లు, కట్ట పద్మ, ఫిరంగిపురం సర్పంచ్ మేడా బాబు, జిల్లా, నగర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాచైతన్యంతోనే మాతృభాష పరిరక్షణ




**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** ఇతర భాషలో ఎన్ని నేర్చుకున్నా అమ్మభాష పట్ల ఆపేక్ష, మమకారంతో వాడుక భాషగా మారడం ద్వారా ప్రజలు ఇష్టపూర్తిగా కొనసాగించడం ద్వారానే మాతృభాష పరిరక్షణ జరుగుతుందని అన్నమయ్య గ్రంధాలయ వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక బృందావన్ గార్డె ్న్స్‌లోని అన్నమయ్య పార్కులో ఉన్న తెలుగుతల్లి విగ్రహానికి అనేకమంది కవులు, రచయితలు, రచయిత్రులు, తెలుగు భాషాభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తెలుగు భాష అమలు, పరిరక్షణ పట్ల పాలకుల వైఖరి మారాలని తెలుగుతల్లి విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎమ్ఎస్ సుభాని, డాక్టర్ వి. నాగరాజ్యలక్ష్మీ, డాక్టర్ ఎం. లలితకుమారి, రామశేషు, బి. ఉమామహేశ్వరరెడ్డి, నాన, వి. వశిష్ట, తాటికోళ్ళ పద్మావతి, డి. అనిల్‌కుమార్, వి. సు బ్రహ్మణ్యప్రసాద్, ఎం. గాయత్రి, కొనతం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్లారినెట్ విద్వాంసుడు షేక్ మస్తాన్ సాహెబ్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ నటించిన పెళ్ళిచేసి చూడు చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల సందర్భంగా ప్రముఖ క్లారినెట్ విద్వాంసులు షేక్ మస్తాన్ సాహెబ్‌కు ఎన్టీఆర్ పురస్కారాన్ని అందజేశారు. థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో పెమ్మసాని పోతురాజు, కంచర్ల ఏడుకొండలు, మాదల కోటేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, జొన్నకూటి నీలాంబ్రం, మొవ్వా పిచ్చయ్యలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలిని రద్దు చేస్తానన్న జగన్‌కు ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కు లేదు

## : చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :**

నాడు శాసనమండలి రద్దుచేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం జగన్మోహనరెడ్డి ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తన మాట నెగ్గలేదనే అహంకారంతో నాడు ఏకపక్షంగా జగన్ మండల రద్దుకు తీర్మానం చేయలేదా అని ప్రశ్నించారు. మండలి లాంటి వ్యవస్థలను అగౌర పరిచిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి.. ఓట్లు అడుగుతారని చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికలపై పార్టీ ఇన్‌చార్జులు, ముఖ్యనేతలో చంద్రబాబు ఆన్‌లైన్‌లో సమావేశం అయ్యారు. నేతలంతా ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. పాలనలో అన్ని విధాలా విఫలమైన సీఎం ఇప్పుడు తీవ్ర అసహనంతో ఉన్నాడని, అందులో భాగంగానే రాష్ట్రంలో టిడిపి నేతల పర్యటనలు, సభలపై ఆంక్షలు పెడుతున్నారన్నారు. తాజా గన్నవరం దాడులు జగన్ ఆలోచనలకు, మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల్లో మార్పువచ్చి... ప్రభుత్వ వ్యతిరేక గళం వినిపిస్తుండడంతో దాడులు, హింసా ఘటనలతో భయపెట్టాలనే ప్రయత్నాలు మొదలుపెట్టారన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదిలా సీఎం ప్రవర్ ్తిస్తుంటే కొందరు పోలీసులు బాధ్యత మరచి జగన్‌కు ఊడిగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. గన్నవరంలో పోలీసుల సమక్షంలో సహకారంతో దాడులు జరగడం, పైగా బాధితులపైనే హత్యాయత్నం వంటి కేసులు పెట్టడం జగన్ సైకో పాలనకు నిదర్శనమని చంద్రబాబు నాయుడు అన్నారు.

# మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేయాలి

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

**మంగళగిరి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదింపచేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాండ్రు కమల ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అధ్యక్షతన మంగళవారం పార్లమెంట్‌లో మహిళా బిల్లు గురించి ప్రెస్‌మీట్ ఏర్పాటుచేయడం జరిగింది. ముందుగా అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడుతూ పార్లమెంట్‌లో 1996లోనే మహిళా బిల్లు ప్రవేశపెట్టి దాన్ని ఆమోదించకుండా మహిళలను వంచిస్తున్నారని గత ఎన్నికల మెనిఫెస్టోలో బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ఇద్దరు చేర్చినా చిత్తశుద్ధితో దానికోసం పనిచేయట్లేదని అన్నారు. కాండ్రు కమల మాట్లాడుతూ రాజ్యాంగం 108వ సవరణ బిల్లు ప్రకారం చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లు దాదాపు 30ఏండ్లు అవుతున్నా ఇంతవరకు అమలు పరచకపోవడం పార్టీలకు మహిళలపై ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. నిజంగా రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు ఓబిసి మహిళా రిజర్వేషన్ బిల్లుకూడా పెడితేనే ఆ బిల్లుకు సార్థకత వస్తుందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోవెలకారు శివరామ్ బాలాజి, జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఉడతా శ్రీను, నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధులు కిరణ్, నియోజకవర్గ యువత అధ్యక్షులు ఆలా శివాజీ, నియోజకవర్గ మహిళా గౌరవాధ్యక్షురాలు మరీదు పుష్పాంజలి, టౌన్ అధ్యక్షులు మండ్రు సత్యనారాయణ, టౌన్ సెక్రటరీ యనమల నరసింహారావు, దుగ్గిరాల మండల మహిళా అధ్యక్షురాలు మాదు నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో గవర్నర్ దంపతులతో ఆలయ చైర్మన్, వైదిక కమిటీ

# శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

## - సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు రాగా ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వారి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ప్రసాదము, శేషవస్త్రములు అందచేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కేసరి నాగమణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, ఏఈవో ఎన్.రమేష్, వైదిక సిబ్బంది పాల్గొన్నారు. అలాగే 23న ఆలయ మహారాజమండపం 6వ అంతస్తులో హుండీ లెక్కింపు నిర్వహింపబడుతుందని, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. అదే క్రమంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, మాజీ మంత్రి పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కలసి ఆలయ అభివృద్ధిపనులు తెలియచేశారు. ఆలయాభివృద్ధికి ఇలాగే కృషి చేయాలని ఆలయ పాలకమండలి చైర్మన్‌ను అభినందిస్తూ సూచనలు చేశారు.

# పులిని చంపినట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవంలేదు

## - మార్కాపురం అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.విఘ్నేష్

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పులిని చంపినట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవంలేదని, అవి కేవలం వదంతులేనని మార్కాపురం అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.విఘ్నేష్ అపావ్ తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండంలోని అక్కచెరువు గిరిజన గూడెంకు సమీపంలోని అడవుల్లో విద్యుత్ తీగలు తగిలించి పులిని చంపి దాని మాంసం వండుకుని తిన్నారని గత మూడు రోజులుగా ఈ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం జరుగుంతుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అటవీ శాఖ ఛీప్ కన్జర్వేటర్ శ్రీనివాసరెడ్డి, మార్కాపురం డీప్యూటీ డైరెక్టర్ జి.విఘ్నేష్ అపావ్ తమ సిబ్బందితో అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అపావ్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన ఈతల కొండ, ఎర్రదరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నదని వచ్చిన సమాచారం మేరకు ఆయా ప్రాంతాల్లో పులి అడుగుల జాడలను గుర్తించడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయనన తెలిపారు. అటవీశాఖ సిబ్బందికి ప్రక్కదోవ పట్టించేందుకు పులిని చంపారని దాని మాంసం వండుకుని తిన్నారని తప్పుడు సమాచారం ఇచ్చారని, అయిన్పటికి తమ సిబ్బంది అక్కచెరువు గిరిజన వాసులను విచారించడంతో పాటు అటవీ ప్రాంతంలో గాలించినప్పటికి పులి చనిపోయినట్లు ఎటువంటి ఆనవాళ్ళ దొరకలేదని ఆయన తెలిపారు. దీనిని బట్టి అక్కపాలెం బీట్ పరిధిలో పులి క్షేమంగా అటవీ ప్రాంతంలో సంచరిస్తుందని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తపడాలని ఆయన సూచించారు. అక్కచెరువు బీట్ పరిధిలో వన్యప్రాణులను రక్షించేందుకు ప్రొటెక్షన్ బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తామని ఆయా ప్రాంతాల్లో నీటీ వసతి కలి ్పంచే విదంగా చర్యలు తీసుకుంటామని, నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అటవీ జంతువులను హాని కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వారి ఆచూకి తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. వారి వెంట యర్రగొండపాలెం, రేంజ్ ఎ.వి.నీలకంఠేశ్వరరెడ్డి, బీఆర్‌వో బి.జి.వి.శ్రీనివసులు, సిబ్బంది ఉన్నారు.



# ఓటమి భయంతోనే ప్రతిపక్షాలపై భౌతిక దాడులు

## - మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజం

**తెనాలి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాబోయే ఎన్నికల్లో ఓటమి తథ్యమనే ప్రతిపక్షంపై భౌతిక దాడులకు తెగబడే కార్యచరణను విచ్చల విడిగా కొనసాగిస్తున్నారని, ఇందుకు నిదర్శనం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన అమానుష సంఘటనలేనని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్మోహనరెడ్డి ఏం చేద్దామనుకుంటున్నారు? సిఎంఒ ఆఫీసు నుండి సజ్జల డైరెక్షన్‌లోనే గన్నవరం దాడులు జరిగాయని ఆరోపించారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని గురించి మాట్లాడటం కూడా వృదా అని, విలువలు లేని వాళ్ళతో వాదించలేమన్నారు. వంశీ చరిత్ర ఏమిటో తెలియంది కాదని, కొడాలి నానికి, వంశీకి నాడు హరికృష్ణ ద్వారా చంద్రబాబు కల్పించిన రాజకీయ బిక్ష అన్న విషయం మరచి విచ్చల విడిగా చెలరేగిపోతున్నారని జగన్ మెప్పుకోసం ఇటువంటి దాడులకు పాల్పడితే భవిష్యత్ ఉండదన్నారు. గన్నవరం దాడులకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. టిడిపి శ్రేణులపై ఎప్పుడు దాడులు జరిగినా, వైసిపి వాళ్ళు 10మంది కార్యకర్తలు ఉంటే 100మంది పోలీసులు వారికి కాపలాగా ఉంటున్నారని, పోలీసు శాఖ అనుసరిస్తున్న ఏకపక్ష విధానాన్ని దుయ్యబట్టారు. సామాజిక మాధ్యమాల్లో దాడి జరిగిన అంశాలు తేటతెల్లమవుతుంటే, తెలుగుదేశం వారి మీద కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. నాడు ఉద్యోగులు రెండు చేతులతో ఓట్లు వేశామని తమకు జరుగుతున్న నష్టాలపై చేసే ఆందోళనలో మీడియాకు చెప్పడం గమనిస్తే రాబోయే ఎన్నికల్లో ఉద్యోగులంతా ఎగిరెగిరి తన్నడానికి సిద్దంగా ఉన్నట్లు తేటతెల్లమవుతుందన్నారు. జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని సమయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆనందబాబు పాలకుల తీరును దుయ్యబట్టారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న జగ్గయ్యపేట ప్రజల చిరకాల వాంఛ

## - టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణవాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది. దశాబ్దాల కాలంగా పట్టణంలోని చిల్లకల్లు మార్గంలో వైఎస్ఆర్ విగ్రహ కూడలి సమీపంలో స్థలం ఉన్నప్పటికీ టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ సమస్య పెండింగ్‌లోవుండిపోయింది. అయితే ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను కృషితో రూ.2 కోట ్ల నిధులు మంజూరుకాగా పబ్లిక్ కాంట్రిబ్యూషన్ నిమిత్తం అవసరమైన రూ.37 లక్షలను రాంకో సిమెంట్స్ యాజమాన్యం చెల్లించేందుకు అంగీకరించి మంగళవారం ఈమేరకు చెక్కును ఉదయభానుకు అందజేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 2009లో దీని నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు కాగా తాను శంకుస్థాపన చేయటం జరిగిందని, అనివార్య కారణాల వలన నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ఆర్థిక స్తోమత సరిగాలేని వారికి ఈకళ్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలుసుకుని నిధులు కోరాగా ఆయన స్పందించి రూ.2.50 కోట్ల నిధులు మంజూరుచేయటంతోపాటు చుట్టూ ప్రహరీ గోడకు రూ.40 లక్షలు కూడా మంజూరు చేశారని కృతజ్ఞతలు తెలిపారు. టెండర్లు పిలిచి 9 నెలల వ్యవధిలో దీన్ని పూర్తిచేయిస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి యువనాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు ముత్యాల వెంకటచలం, ముత్తినేని విజయశేఖర్, మానేపల్లి నాగబ్రహ్మం, రాంకో సిమెంట్స్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ (వర్క్స్) మూర్తి, డిజిఎం హెచ్‌ఆర్ రామకృష్ణసాయి, డిజిఎం అకౌంట్స్ వెంకటేశ్వరరావు, డిజిఎం సిఎస్ఆర్ సీతారామరాజు, టిటిడి ఇఇ నాగభూషణం, సహాయ ఇంజనీర్ జగన్మోహనరావు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌జిఎస్ కళాశాలలో జరిగిన వార్షికోత్స వేడుకలో ఉదయభాను-విమలాభాను దంపతులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి అన్ని రంగాల్లో రాణించి బంగారు భవిష్యత్తును పొందాలని వారు ఆకాంక్షించారు. తదనంతరం ఉదయభాను స్వగృహంలో ఎన్‌టిఆర్ జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలను సచివాలయ సిబ్బంది ప్రజలకు క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు.

# చెన్నైలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సం


**చెన్నై, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** చెన్నై, మద్రాసు యూనివర్శిటీ తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్రాసు యూనివర్శిటీ తెలుగు విభాగం అధిపతి ఆచార్య విస్తాలి శంకరరావు, తెలుగు ప్రముఖులు గుడిమెట్ల చెన్నయ్య, డాక్టర్ టీఆర్ఎస్ శర్మ, కందనూరు మధు, తమ్మినేని బాబు, వంజరపు శివయ్య, ఆచార్య ఎల్‌బి శంకరరావు తదితరులు తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి ప్రసంగించారు. ఆచార్య విస్తాలి శంకరరావు మాట్లాడుతూ తేనెలొలుకు భాష తెలుగుభాష అని, ఎన్ని భాషల్లోని పదాలనైనా తెలుగు భాష తనలో ఇముడ్చుకుంటుందని తెలిపారు. ఆచార్య ఎల్‌బి శంకరరావు మాట్లాడుతూ తెలుగు భాష అజంత భాష అని, మాతృమూర్తిని గౌరవించినట్లే మాతృభాషను గౌరవించాలని తెలిపారు.




# టీమిండియా 'జెర్సీ'కి ఆడిడాస్ ఒప్పందం!

**ముంబయి:** టీమిండియా జెర్సీ మరోసారి మారుతున్నట్లు సమాచారం. ప్రఖ్యాత యూరోప్ బ్రాండ్ అడిడాస్ రూపొందిస్తున్న జెర్సీల్లో భారతఆటగాళ్లు తర్వలోనే కనిపిస్తారు. బిసిసిఐ అడిడాస్‌తో ఒప్పం దం కూడాచేసుకుందని వినవస్తోంది. 2016:2020 మధ్యకాలంలో నైకీ టీమిండియా కిట్‌స్పాన్సర్‌గా వ్యవహరించింది. నాలుగేళ్లకాలానికిగాను ఎంపిఎల్‌స్పోర్ట్స్ 370 కోట్లరూపాయల భారీ ఒప్పందంతో టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. గతేడాది డిసెంబరులో తన హక్కులను మరోసం స్థకు బదలాయించేందుకు అనుమతించాలని ఎంపిఎల్ బిసిసిఐని కోరింది. మార్చివరకూ ఉన్న ఒప్పందం వల్ల కేవల్ కిరణ్‌క్లాతింగ్ లిమిటెడ్ సీన్‌లోకి వచ్చింది. శ్రీలంకతో సిరీస్‌నుంచి కెకెసిఎల్ తమ పాపులర్‌బ్రాండ్ క్లిర్‌జీన్స్‌లోగోను ప్రదర్శించింది. కెకెసిఎల్ ఒప్పందం పూర్తయిన తర్వాత ప్రముఖ బ్రాండ్ అడిడాస్‌తో చేతులుకలిపేందుకు బిసిసిఐ సిద్ధం అయింది. ఈ క్రమంలో జూన్ ఒకటి నుంచి ఒప్పందం అమలుకువచ్చేవిధంగా కసరత్తులు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో జూన్ ఏడు నుంచి జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రోహిత్‌సేన ఆడిడాస్‌జెర్సీల్లోల కనిపించ నున్నట్లు తెలుస్తోంది .ఇప్పటికే ఐపిఎల్‌జట్టు ముంబయి ఇండియన్స్‌సహా ఇంగ్లండ్‌క్రికెట్‌టీమ్‌కు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, స్పిన్నర్ కుల్దీప్‌యా దవ్, స్టార్ బ్యాటర్ రిషబ్‌పంత్‌లతో అడిడాస్‌కు గతంలో ఒప్పందం ఉన్న అంశం తెలిసిందే. నాటిం గ్‌హాంషైర్, సౌత్ ఈస్ట్ స్టార్స్, సర్రే జట్లకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్ ఇకపై టీమిండియాకు కూడా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించనున్నట్లు బిసిసిఐ వర్గాలే పేర్కొంటున్నాయి.

# పృథ్వీపై స్వప్న గిల్ రివర్స్‌కేసు!



**ముంబయి:** క్రికెటర్‌పృథ్వీషా కేసు మరో కొత్తమలుపు తిరిగింది. గత వారం ముంబయిలోపృథ్వీషా తన స్నేహితుడితోకలిసి ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లి వస్తుంటే వారిపై ఎనిమిది మంది దాడిచేసి కారు అద్దం ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులకు క్రికెటర్‌తోపాటు ఆతడి స్నేవహితుడు ఫిర్యాదుచేస్తే ఇద్దరిని అరెస్టుచేసారు. వారిలో ఒకరెన ఇన్‌ఫ్యూలయెన్సర్ స్వప్నగిల్ బెయిల్‌పై వచ్చింది. ఆమె విడుదలైన వెంటనే రివర్స్‌లో పృథ్వీషాపై కేసు పెట్టింది. క్రికెటర్ తాగి తనను వేధించాడంటూ ఫిర్యాదులో స్వప్న పేర్కొంది. పృథ్వీషా ఆతడి స్నేహితుడు ఆశిష్ యాదవ్ గత వారం ముంబయిలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లారు. అక్కడ పార్టీలో ఉండగా క్రికెటర్‌ని గుర్తించిన షోబిత్ ఠాఊకర్ అనే యువకుడు సెల్ఫీకోసం యత్నించాడు. అక్కడే ఠాకూర్, ఫ్రెండ్స్‌మధ్య వాగ్వాదం వచ్చింది. హోటల్ మేనేజర్‌కి పృథ్వీషా ఫిర్యాదుచేయడంతో హోటల్‌సిబ్బంది బలవంతంగా వెలుపలికి పంపించేసారు. అయితే స్వప్న వెర్షన్ మాత్రం విభిన్నంగా ఉంది. పృథ్వీషా తాగేసి మత్తులో ఠాకూర్‌తో గొడవ పడుతుండటంతో తాను అడ్డుపడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పృథ్వీషా ఫిర్యాదుతో స్వప్నగిల్‌ను అరెస్టుచేసిన తర్వాత షోబిత్ ఠాకూర్‌ని కూడా అరెస్టుచేసారు. బెయిల్‌పై వచ్చిన స్వప్న పృథ్వీషా తాగివచ్చి తనని వేధించాడంటూ ఫిర్యాదుచేసింది.

# గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగుల కోహ్లీ

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరో రికార్డును అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో గత ఆదివారం ముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 44, 20 పరుగులుచేసిన కోహ్లీ గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ట్రోఫీలో ఇప్పటివరకూ 22 టెస్టులాడిన కోహ్లీ 46.26 సగటుతో 1758 పరుగులుచేసాడు. వీటిలో ఏడు సెంచరీలు, ఐదు అర్ధశతకాలున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 3262 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. సచిన్ 34 టెస్టుల్లో 56.24 సగటుతో ఆపరుగులుచేస్తే వీటిలో తొమ్మిదిసెంచరీలు, 16 అర్ధశతకాలున్నాయి. అలాగే వివిఎస్ లక్ష్మణ్ 29 టెస్టుల్లో 2434 పరుగులు చేసాడు. రాహుల్‌ద్రవిడ్ 32 టెస్టుల్లో 2143 పరుగులు,ఛతేశ్వర్‌పుజారా 22 టెస్టుల్లో 1931 పరుగులుచేసి టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నారు. ఈ రికార్డులో ఆదివారం వరకూ 1738 పరుగులతో సెహ్వాగ్ ఐదోస్థానంలో ఉంటే కోహ్లీ 1758 పరుగులతోసెహ్వాగ్‌ని వెనక్కినెట్టి ఐదోస్థానానికివచ్చాడు. ఇప్పటివరకూ 106 టెస్టులు ఆడిన కోహ్లీ 8195 పరుగులుచేసాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసినారో బ్యాటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్‌లో 25 వేలపరుగుల మార్క్‌ని కూడా అందుకున్నాడు. భారత్ ఆసీస్‌మధ్య మార్చి 1నుంచి మూడో టెస్టు మ్యాచ్‌జగరనుంది. ఈ మ్యా చ్‌కి ఇండోర్ ఆతిథ్యం ఇవ్వబోతుండగా 2019నుంచి విరాట్‌కోహ్లీ టెస్టుల్లో సెంచరీకోసం నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. నాలుగు టెస్టుల ఈ సిరీస్‌లో ఇప్పటికే భారత్ 2:0తో ఆధిక్యంలోకొనసాగుతోంది.

# కోహ్లీని హగ్‌చేసుకుని లిప్‌కిస్..?

**న్యూఢిల్లీ:** రన్‌మెషిన్‌గాపేరున్న విరాట్‌కోహ్లీ అంటే ఫ్యాన్స్‌తోపాటు యువతుల్లో కూడా మంచి క్రేజ్ ఉంది. క్రికెట్‌పట్ల వీరాభిమానులంతా కోహ్లీ అంటే ఎగబడి చస్తారు. అలాగే ఢిల్లీలో ఒక మహిళ చూపించిన ప్రేమ ఇపుడు వైరల్ అవుతోంది. విరాట్‌మైనపు బొమ్మను వాటేసుకుని లిప్‌కిస్‌చేసింది. ఢిల్లీలోని మేడమ్ టుసాడ్స్ మ్యూజియంలో ఇటీవల ఈ సంఘటన జరిగింది. కోహ్లీ మైనపు విగ్రహాన్ని ఆయువతి ముద్దుపె ట్టుకుంటుండగా ఆమధురక్షణాలను ఆమెస్నేమితురాలు సెల్‌ఫోన్‌లో బందించింది. 2018జూన్‌లో ఢిల్లీమేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో కోహ్లీమైనపు బొమ్మను ఏర్పాటుచేసారు. 200కిపైగా కొలతలు ఫోటోలసాయంతో నిర్వాహకులు ఈవిగ్రహం ఏర్పాటుచేసారు. జీవం ఉట్టిపడుతున్నట్లుగా ఉన్న ఈ మైనపు విగ్రహం ఈ మ్యూజియంలో అట్రాక్షన్‌గా నిలిచింది. దీనిపై నెటిజన్లు చిత్రంగా స్పందించారు. కోహ్లీ మైనపు



బొమ్మ ఇలాగే పాడయిపోతోంది అంటూ పోస్టులు పెట్టారు. ఇదిచూసేందుకేనా మేం బతికున్నది అంటూ మరికొందరు పోస్టులుపెట్టారు. విరాట్‌సతీమణి అనుష్క ఎలా రియాక్ట్ అవుతుందో అంటూ మరికొందరుప్రశ్నలు గుప్పించారు. కోహ్లీ పెదాలపై ముద్దుపెట్టేముందు ఆ యువతి తన చేతులను విగ్రహం మెడచుట్టూ వేసి ప్రేమగా హగ్ చేసుకుంది. కోహ్లీకి మంచి లుక్, ఫిజిక్‌వల్లకూడా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉంది.



# ఆసీస్ డేంజరస్ డ్యూవో వచ్చేస్తున్నారు!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్‌చేతిలో రెండు టెస్టుల్లో ఘోర పరాభవం పొందిన ఆసీస్ ఇపుడు ఇండోర్‌వేదికగా జరిగే మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. మూడో టెస్టుకు ముందువరకూ ఆసీస్‌కు గాయాల బెడద వెంటాడుతోంది. గాయం కారణంగా స్టార్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, జోష్ హ్యాజిల్‌వుడ్‌లు దూరం కాగా కెప్టెన్ పాట్‌కమ్మిన్స్ వ్యక్తిగత కారణాలతో స్వదేశం వెళ్లిపోయాడు. ఈక్రమంలోమూడోటెస్టులో ఆసీస్ పలు మార్పులతో బరిలోకి దిగుతోంది. చివరి రెండు టెస్టులకు ఆసీస్‌సారథిగా స్టీవ్‌స్మిత్ కొనసాగుతాడు. గాయాలకారణంగా తొలిరెండు టెస్టుల్లో లేని స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ విధ్వంసకర ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌మూడో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నారు. వీరిద్దరూ పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్‌లో కేమరూన్ గ్రీన్‌చేతివేలికి గాయం అయింది. గాయం నుంచి పూర్తిగా కోలుకోకముందే గ్రీన్‌జట్టుతోకలిసి భారత్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో ఆతడు బెంగళూరులో ఏర్పాటుచేసిన స్పెషల్‌ట్రైనింగ్ క్యాంప్‌లో బ్యాటింగ్‌మాత్రమే ప్రాక్టీస్‌చేసాడు. ఇపుడు గ్రీన్‌నెట్స్‌లో బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ఆతడని పూర్తిస్థాయి ఆల్‌రౌండర్‌గా జట్టులోకి తీసుకునేందుకు ఆసీస్‌జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గత ఏడాది భారత్ గడ్డపై టి20 సిరీస్‌లో గ్రీన్ అద్భుతంగా రాణించాడు. ఆతడిని ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఏకంగా 17 కోట్లు పెట్టి ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య మూడో టెస్టు ఇండోర్‌వేదికగా మార్చి 1నుంచి ప్రారంభం కానుంది.

# సిఎస్కేకి దీపక్‌చాహర్ రీ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో సిఎస్కే ఫ్యాన్స్‌కు మంచి న్యూస్ ఇచ్చింది జట్టు మేనేజ్‌మెంట్. ఆజట్టు స్టార్ పేసర్ దీపక్‌చాహర్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. గాయాల కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరం అయిన దీపక్‌చాహర్ గత ఏడాదిమొత్తం కేవలం 15 మ్యాచ్‌లే ఆడాడు. ఇందులో ఒక్క ఐపిఎల్ మ్యాచ్‌కూడా లేదు. ఐపిఎల్ 2022లో దీపక్‌చాహర్‌లేని లోటు స్పష్టంగా చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్‌లో స్పష్టంగా కనపడింది. ఐపిఎల్‌లో పవర్‌ప్లే స్పెషలిస్టు బౌలర్‌గాపేరుపొందిన దీపక్‌చాహర్ ఇప్పటివరకూ 63మ ఆ్యచ్‌లాడి 59 వికెట్లు తీసాడు. ఆతని అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/13కాగా పవర్‌ప్లేలో కచ్చితంగా వికెట్ తీస్తాడనే పేరు దీపక్‌చాహర్‌కి ఉంది. అలాగే డెత్ ఓవర్లలోనూ పొదుపుగా ఈ పేసర్ బౌలింగ్‌చేస్తాడు. కానీ దీపక్‌చాహర్ కెరీర్ గత ఏడాదిన్నర కాలంగా గాడితప్పింది. వరుసగాయాలు ఆతడి భారత్ జట్టుతోపాటు ఐపిఎల్‌కి దూరంగా ఉంచాయి. రెండుమూడునెలలుగా ఫిట్‌నెస్‌పై ఎక్కువ వర్కవుట్‌చేసాడు. ఇపుడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించానని చెప్పాడు. ఐపిఎల్ 2023కోసం సిద్ధం అవుతున్నట్లు చాహర్ వెల్లడించాడు. సిఎస్కే టీమ్ ఐపిఎల్ 2023 మొదటి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో మార్చి 31న తలపడుతోంది. ఈ మ్యాచ్‌కి అహ్మదాబాద్‌లోని మోతేరా స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. దీపక్‌చాహర్ రీ ఎంట్రీ ఇస్తున్నా చెన్నై పొడవాటి బౌలర్ కైల్‌జమీషన్ న్యూజిలాండ్ చెన్నై జట్టుకి గాయంతో దూరం అయ్యాడు.

# వేల కోట్ల అప్పులు అదానీ ముందస్తు చెల్లింపులు

**ముంబై, ఫిబ్రవరి 21:** ఎవరు ఏమనుకుంటున్నా తాను మాత్రం తన పని చేసుకుపోతున్నారు గౌతమ్ అదానీ. హిండెన్ బెర్గ్ నివేదిక తర్వాత ఇన్వెస్టర్లలో నెలకొన్న ఆందోళనలకు తగ్గించాలని నిర్ణయించిన ఆయన దానికి అనుగుణంగా కొన్ని నిర్ణయాలను కూడా ఇటీవల ప్రకటించారు. ఆ ప్రయత్నాలు కొంత మేర సఫలీకృతం అవుతున్నట్లు కనిపిస్తోంది. గౌతమ్ అదానీకి చెందిన అదానీపోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,500 కోట్ల రుణాన్ని చెల్లించింది. మార్చిలో మరో రూ.100 కోట్లను చెల్లిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చింది. కంపెనీ ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్‌కు ఉన్న రూ.1,500 కోట్ల బకాయిని చెల్లించింది. ఈ పార్ట్ ప్రీపేమెంట్ ప్రస్తుతం ఉన్న నగదు నిల్వలు, వ్యాపార కార్యకలాపాల నుంచి వచ్చిన నిధుల నుంచి చెల్లించినట్లు కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. ఇది మార్కెట్ విశ్వాసాలను పెంచుతుందని తెలుస్తోంది. దేశంలో అతిపెద్ద పోర్ట్ ఆపరేటర్‌గా కొనసాగుతున్న అదానీ గ్రూప్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.5వేల కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించాలని యోచిస్తోంది. డిసెంబరు 31 నాటికి ఎపిసెజ్ నగదు రూ.6,257 కోట్లు ఉండగా, కంపెనీ నికర రుణం మాత్రం రూ.39,277 కోట్లుగా ఉంది. అలాగే గ్రూప్ మొత్తాన్ని పరిశీలిస్తు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రూ.1.96 లక్షల కోట్ల నికర రుణాన్ని కలిగి ఉంది. మార్కెట్లో



అదానీ గ్రూప్ కంపెనీల ఫ్రీ ఫాల్ వల్ల దాదాపు 75 శాతం వరకు క్షీణించాయి. దీంతో అంతర్జాతీయ సంస్థలైన క్రెడిట్ సూయిస్సే, సిటీ గ్రూప్, స్టాండర్డ్ చార్టర్డ్ అదానీ బాండ్లను కొలేటరల్‌గా అంగీకరించడం నిలిపివేయడంతో గ్రూప్ పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొంది. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ నాలుగు గ్రూప్ కంపెనీల ఔట్‌లుక్‌ను ఇటీవల తగ్గించింది. ఇటీవల అదానీ కంపెనీల విషయంలో ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే వార్త అందింది. అదే మంగళవారం నుంచి ఎసిసి సిమెంట్స్, అంబుజా సిమెంట్స్ సంస్థలు హిమాచల్ రాష్ట్రంలోని తమ ప్లాంట్లలో ఉత్పత్తిని తిరిగి ప్రారంభించాయి. రవాణా ఛార్జీల వ్యవహారంలో ట్రక్కర్ యూనియన్‌ల విభేదాల కారణంగా దాదాపు 67 రోజులుగా ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తిని అదానీ గ్రూప్ తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే సమస్యను పరిష్కరించిన కంపెనీ మంగళవారం నుంచి కార్యకలాపాలను పునఃప్రారంభిం చింది. దీంతో ఈ రెండు కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగాయి.

# 5జి ఫోన్ ధరలు తగ్గించాలంటున్న ట్రాయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశంలో డిజిటలీకరణకు 5జి స్మార్ట్‌ఫోన్ల అధిక ధరలు అవరోధం కాకూడదనే ఉద్దేశంతో టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. 5జి ఫోన్ల ధరలు తగ్గించేందుకు త్వరలో కొన్ని సూచనలు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ట్రాయ్ చైర్మన్ పిడి వాఘేలా ఓ ప్రకటన చేశారు. అందుబాటు ధరల్లో 5జి స్మార్ట్ ఫోన్లు, డిజిటలీకరణలో అందరికీ భాగస్వామ్యం తదితర అంశాలపై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. '2జి, 3జి ధరలు ఇప్పటికే బాగా తగ్గాయి. 4జి ఫోన్ల ధరలూ అందుబాటులోకి వచ్చాయి. అయితే 5జి ఫోన్ల ధరలు మాత్రం అధికంగా ఉన్నాయి. ఈ ఫోన్ల లభ్యత కూడా తక్కువగా ఉండడం మనముందున్న మరో సమస్య. వీటి పరిష్కారం కోసం త్వరలో ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 5జి స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే జరుగుతున్నాయి. అయితే వీటి ధరలు అందరికీ అందుబాటులో లేకపోవడం ఓ ప్రధాన సమస్యగా ట్రాయ్ భావిస్తోంది. ప్రస్తుతం 5జి ఫోన్ల సగటు ధర 30వే రూపాయలు, 20 వేల రూపాయలలోపు ధరలకే ఇవి అందుబాటులో వస్తే దేశంలో డిజిటలీకరణ విస్తరించేందుకు, అక్షరాస్యత పెరిగేందుకు దోహద పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో పవర్ స్టాక్స్ భారీ ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 21:** కేంద్ర విద్యుత్ శాఖ చేసిన ఒక ప్రకటన చేసింది. విద్యుత్ చట్టంలోని అత్యవసర నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకున్న అన్ని బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్‌లను రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని ఆదేశించింది. అసలు ఈ ప్రకటన ఎలాంటిప్రభావం చూపుతుందో చుద్దాం. వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ తారాస్థాయికి చేరుకుంటుందని మనందరికీ తెలిసిందే. దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ సంస్థలు, ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాల్ని ఉంటుంది. ఏప్రిల్ 2023లో దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 229 గిగావాట్లకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీన్ని తీర్చేందుకు థర్మల్ స్టేషన్ల నుంచి సుమారు 193 జిడబ్ల్యు ఉత్పత్తి అవసరమవుతుందని మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అంతర్జాతీయంగా బొగ్గు ధరలు పెరిగిన విషయం విదితమే. దీని కారణంగా ప్రస్తుత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరను అధిగమించడానికి తగిన కేటాయింపులను కలిగి లేనందున, ఆర్డర్‌లో విద్యుత్ మంత్రిత్వ శాఖ ఐసిబిలకు పాస్-త్రూ అంశాన్ని కూడా పేర్కొంది. పిపిఎ హోల్డర్‌లకు విద్యుత్ సరఫరా చేసే రేట్లను విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా నిర్ణయిస్తుంది. ప్రస్తుత బొగ్గు ధర, షిప్పింగ్ ఖర్చులు, నిర్వహణ అండ్ నిర్వహణ ఖర్చులు, అలాగే సరసమైన మార్జిన్‌తో సహా దిగుమతి చేసుకున్న బొగ్గు ప్లాంట్లను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించాలని ఆర్డర్ పేర్కొంది. దేశంలోని ప్రైవేట్ పవర్ తయారీ సంస్థలైన టాటా పవర్, అదానీ పవర్ కంపెనీలతో సహా కనీసం 15 ఐసిబిలు రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని ఈ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ప్రభుత్వ నిర్ణయం వెలువడడంతో టాటా పర్, ఎన్‌టిపిసి, జిందాల్ స్టీల్ అండ్ పవర్, అదానీ పవర్ కంపెనీల షేర్లు మార్కెట్లో 1-5 శాతం



మధ్య పుంజుకున్నాయి. అధిక చమురు డిమాండ్ పెరగడం దేశంలోని రిఫైనరీ రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లాభపడనుందని నోమురా సంస్థ అంచనా వేసింది. ఇదే సమయంలో ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఎల్ వంటి కంపెనీల షేర్లు ప్రభావితం కానున్నాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణం ఇంకా గరిష్ట స్థాయిలోనే కొనసాగు తున్న నేపథ్యంలో వడ్డీరేట్లపెంపు ఇంకా ఉండొచ్చనే సంకేతాలు సూచీ ల సెంటిమెంటును దెబ్బతీశాయి. ఉదయం సెన్సెక్స్ 60,770.43 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 18.82 పాయింట్లు క్షీణించి 60,672.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,905.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 17.90 పాయింట్లు నష్టపోయి 17,826.70 పాయింట్ల వద్ద నిలిచింది.




ఎన్‌టి పిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, విప్రో, అల్ట్రా టెక్ సిమెంట్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని సమాఖ్యాలి నుంచి సంతాల్‌పూర్ వరకు జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టుకు వేసిన బిడ్లలో ఐఆర్‌బి ఇన్‌ఫ్రా బిడ్ ప్రాధాన్య క్రమంలో ముందు వరుసలో ఉంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.2,132 కోట్లు. దీంతో ఈ షేరు మంగళవారం 4.52శాతం పెరిగి రూ.296.95 పాయింట్ల వద్ద నిలిచింది.

## వాణిజ్యం

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 21:** బంగారం వెండి ధరలు క్రమంగా పడిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. గత ఎనిమిది రోజులుగా తగ్గుతున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిస్తున్నాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో, దేశీయంగానూ బంగారం ధరల తగ్గుదల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు ప్రస్తుతం 1843.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, స్పాట్ సిల్వర్ రేటు 21.81 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయంగా గోల్డ్ ధరలు తగ్గుదల ప్రభావం దేశీయంగానూ కనిపిస్తుంది. ఇక దేశంలో సోమవారంతో పోలిస్తే మంగళవారం రూ.100 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మంగళవారం 52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,730గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,150గాఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,880గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,730గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.56,730గా ఉంది. ఒక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రంలో బంగారం ధరల విషయానికి వస్తే,



చెన్నై, మధురై, కోయంబత్తూర్‌లలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములు రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 57,500లుగా ఉంది.

# ఓలా, ఉబేర్‌కు ఢిల్లీ ప్రభుత్వం ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్లు ఓలా, ఉబేర్, ర్యాపిడోకు ఢిల్లీ ప్రభుత్వం షాకిచ్చింది. బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ కేటగిరీకి చెందిన వాహనాలను టాక్సీల కోసం వినియోగిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇది మోటారువాహనాల చట్టం, 1988ను ఉల్లంఘించడమే అవుతుందని ఢిల్లీ రవాణా శాఖ తన ఆదేశాల్లో పేర్కొంది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా బైక్ టాక్సీలు నడిపితే రూ.5వేలు జరిమానా విధిస్తామని ఢిల్లీ ప్రభుత్వం హెచ్చరించింది. పునరావృతం అయితే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించింది. డ్రైవింగ్ లైసెన్సు కూడా మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తామని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీ ట్రాఫిక్ సిబ్బంది ఇప్పటికే తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. బైక్ టాక్సీల్లో ఎమర్జెన్సీ బటన్‌కు సంబంధించి ఎలాంటి ఏర్పాటూ ఉండదు. దీనివల్ల మహిళా ప్రయాణికుల భద్రత పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం కేవలం ఫోర్ వీలర్లు, ఆటో రిక్షాలు, ఈ-రిక్షాలు మాత్రమే టాక్సీ సర్వీసుల కింద నడపడానికి అనుమతి ఉందని, బైకులకు అనుమతి లేదని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14